ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-8-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 198 పేజీలు: 12 వెల: 6.50

సముద్రంలో నిప్పుల తుఫాను

బెంగాల్ అసెంబ్లీ మాజీ డి. స్పీకర్ అనుమానాస్పద మృతి

9

# భోగాపురం నుంచి విమానాల రాకపోకలు షురూ!

**తొలి రోజే హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై ఫ్లైట్స్**

**ప్రయాణికులకు అందుబాటులోకి 31 విమానాల సర్వీసులు**

**విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి షెడ్యూల్ విమానాల నిలిపివేత**



**విజయవాడ, ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా భోగాపురంలో కొత్తగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమయ్యాయి. దీనితో పాటు, విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లోని (ఐఎన్ఎస్ డేగా) సివిల్ ఎన్‌క్లేవ్‌లో వాణిజ్య కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆదివారం అర్ధరాత్రి 12:01 గంటల నుంచి అంటే సోమవారం తొలి గంటల నుంచి భోగాపురం విమానాశ్రయం పూర్తిస్థాయిలో పనిచేస్తుందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని విమానయాన సంస్థలు తమ సేవలను విశాఖపట్నం నుంచి భోగాపురానికి మార్చాయి. తొలిరోజే హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, తిరుపతి వంటి నగరాలకు 31 సర్వీసులు నడపడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పాత విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు ఉన్న విటిజెడ్ ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్ పోర్ట్ కోడ్‌ను కూడా భోగాపురం విమానాశ్రయానికి బదిలీ చేశారు. అయితే, జాతీయ అత్యవసర పరిస్థితులు, భారత వైమానిక దళం, ఇతర రక్షణ దళాలు, పోలీసు, ప్రభుత్వ ప్రత్యేక విఐపి విమానాల రాకపోకలకు మాత్రం విశాఖ ఎయిర్‌పోర్ట్‌ను వినియోగించనున్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టు 1న ఈ విమానాశ్రయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సుమారు రూ.4,727 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం 31 నెలల్లోనే పూర్తయి, దేశంలో అత్యంత వేగంగా నిర్మించిన విమానాశ్రయాల్లో ఒకటిగా నిలిచింది. షెడ్యూల్ కంటే దాదాపు ఐదు నెలల ముందే దీని నిర్మాణం పూర్తి కావడం విశేషం. ఈ ఎయిర్‌పోర్ట్‌కు ఇప్పటికే డిజిసిఎ ఏరోడ్రోమ్ లైసెన్స్‌తో పాటు అవసరమైన అన్ని భద్రత, అగ్నిమాపక, పర్యావరణ అనుమతులు లభించాయి. మొదటి దశలో యేటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించేలా దీన్ని రూపొందించారు. భవిష్యత్తులో దీని సామర్థ్యాన్ని యేటా 4 కోట్ల మంది ప్రయాణికులకు పెంచేలా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్రలోని పూర్వపు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఆర్థిక వృద్ధి, పర్యాటకం, పారిశ్రామిక పెట్టుబడులు, ఎగుమతులు, లాజిస్టిక్స్, ఏరోస్పేస్, రక్షణ రంగాలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ఈ సమీకృత >>2

# 2025నాటి ఓటర్ల జాబితాతోనే స్థానిక పోరు

**ముందుగా పురపాలక సంఘాల ఎన్నికలు**

**ఆ తర్వాతే గ్రామపంచాయతీల నిర్వహణ**

**రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం యోచన**

**విజయవాడ, ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు ఆరంభమైంది. 'సర్' తుది జాబితాతో నిమిత్తం లేకుండా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. అక్టోబర్‌లో ఈ ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. అయితే, ఇటీవల నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తుది ఓటర్ల జాబితాలతో కాకుండా 2025 నాటి ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్) ఓటర్ల జాబితాల ఆధారంగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. అక్టోబర్ 3న సర్ తుది ఓటర్ల జాబితాలు ప్రచురించనున్నారు. వాటిని ప్రామాణికంగా తీసుకుని స్థానిక సంస్థల్లో ఓటర్ల జాబితాలు ప్రచురిస్తే ఎన్నికల నిర్వహణ జాప్యమవుతోందని భావిస్తున్నారు. ఈ కారణంతో 2025 నాటి జాబితాలతోనే ఎలక్షన్స్‌కి వెళ్లాలని రాష్ట్ర ఎన్నికలసంఘం నిర్ణయించింది. ఈ మేరకు ముందుగా పురపాలక, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో ఫొటో గుర్తింపు ఓటరల్ జాబితాల ప్రచురణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముందుగా పుర, నగరపాలక, నగర పంచాయతీల్లో, ఆ తర్వాత గ్రామ పంచాయతీల్లో ఎలక్షన్స్ జరగనున్నాయి. ఈ ఎన్నికల కోసం ఆశావాహులంతా సన్నద్ధమవుతున్నారు. >>2

# బిసిల సంరక్షణకు ప్రత్యేక చట్టం

**ముసాయిదా సిద్ధమైంది**

**సర్దార్ గౌత లచ్చన్న స్ఫూర్తితో పరిపాలన**

**బిసిల అభ్యుదయానికి కృషి చేస్తున్నాం: సిఎం నారా చంద్రబాబు నాయుడు**

**గౌతు లచ్చన్నకు ముఖ్యమంత్రి నివాళి**



ఆదివారం అమరావతిలో గౌతు లచ్చన్న చిత్రపటానికి నివాళి ఆర్పిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** బిసిల సంరక్షణను చేపట్టే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని, దీనికోసం త్వరలోనే చట్టం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. బిసి సంరక్షణ చట్టం కోసం ముసాయిదా సిద్ధమైందని వెల్లడించారు. స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా తన కార్యాలయంలోని ఆయన చిత్రపటానికి నివాళి అర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ బిసిల అభ్యున్నతికి సర్దార్ గౌతు లచ్చన్న విశేషకృషి చేసారన్నారు. ఆయన స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం బిసిల అభ్యుదయానికి కృషి చేస్తుందన్నారు. "బిసిలకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తోంది. వారి సంక్షేమం కోసం పని చేయడంతోపాటు రక్షణ కల్పించేందుకు చట్టం చేస్తున్నాం. దీనికోసం ముసాయిదా ఇప్పటికే సిద్ధమైంది. ఇక బిసిల సంక్షేమంలో భాగంగా వివిధ వర్గాలను అన్ని రకాలుగా అభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. చేపలవేట నిషేధ సమయంలో 1.34 లక్షల మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున రెండేళ్లలో రూ.505 కోట్లు ఇచ్చాం. వడ్డెరలకు మైనింగ్ లీజులు, గీత కార్మికులకు ఎక్సైజ్ షాపులు కేటాయించాం. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు బిసిలకు 3 కిలో వాట్లకు అదనంగా రూ.20 వేలు సబ్సిడీ ఇస్తున్నాం. రాష్ట్రంలో అందరికీ రూ.2.5 లక్షల >>2



**ఏనుగుల సంచారంపై ప్రజలను**

# అప్రమత్తం చేయండి

**అటవీశాఖ అధికారులకు ఉప ముఖ్యమంత్రి ఆదేశం**

**ఏనుగుల కదలికలపై డ్రోన్లతో నిఘా**

**అటవీ సమీప గ్రామాల్లో రాత్రివేళ గస్తీ పెంచండి**

**రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో ప్రజలకు సమాచారం అందించండి**

**హనుమాన్ బృందాలను మొహరించాలని పవన్ సూచన**

**విజయవాడ, ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లా చంద్రగిరి సమీప ప్రాంతాల్లోని ఎర్రవారిపాలెం వద్ద ఏనుగుల గుంపు సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని, ధైర్యం చెప్పాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అటవీశాఖ అధికారులను ఆదేశించారు. ఏనుగుల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ, డ్రోన్ల సహాయంతో వాటి సంచార మార్గాలను గుర్తించి సమీప గ్రామాల ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. శేషాచలం అటవీ ప్రాంతంలోని ఏనుగులు రెండు గుంపులుగా సంచరిస్తూ రాత్రివేళ అటవీ సరిహద్దుల్లోని పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయన్న సమాచారంపై పవన్ కల్యాణ్ అటవీశాఖ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆస్తి, ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు అటవీ, రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, అటవీ సమీప గ్రామాల్లో రాత్రివేళ ప్రత్యేక గస్తీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రజలు రాత్రివేళ పొలాలకు వెళ్లకుండా అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏనుగుల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో మైకులు, మొబైల్ సందేశాలు, స్థానికసమాచార వ్యవస్థల ద్వారా హెచ్చరి >>2

# కొనసాగుతున్న జూడాల సమ్మె

**నేటినుంచి అత్యవసర సేవలు బంద్**

**జూడాల సమ్మెకు సిపిఐ మద్దతు**

**సమస్యలు పరిష్కరించాలని సిఎంకు ఈశ్వర్య లేఖ**

**గుంటూరు(మెడికల్), ఆగస్టు 16 ప్రభాతవార్త:** జూనియర్ వైద్యుల జీతభత్యాల సవరణను అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యుల సంఘం చేపట్టిన దశలవారీ ఆందోళన మూడో దశకు చేరుకుంది. ప్రభుత్వం నుంచి ఆగస్టు 15 సాయంత్రం 5 గంటలలోగా సంతృప్తికరమైన లిఖితపూర్వక హామీలేదా నిర్ణయం వెలువడుతుందని ఆశించినప్పటికీ, నిర్దేశిత గడువులోగా స్పష్టమైన హామీ రాకపోవడంతో ఆగస్టు 17 నుంచి మూడో దశ ఆందోళన ప్రారంభిస్తున్నట్లు సంఘం ప్రకటించింది. ఇప్పటివరకు చేపట్టిన దశల్లో అత్యవసరవైద్యసేవలు, అత్యవసర చికిత్స విభాగ సేవలను కొనసాగిస్తూ, అత్యవ సరం కాని వైద్య సేవలను మాత్రమే దశలవారీగా నిలిపివేసినట్లు సంఘం తెలిపింది. ప్రభుత్వానికి సమస్య పరిష్కరించేందుకు తగినసమయం ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈవిధానాన్ని అనుసరించినట్లు పేర్కొంది.

**అత్యవసర సేవలు సైతం నిలిపివేత:**

ఆగస్టు 17 నుంచి అత్యవసరం కాని వైద్య సేవల నిలిపివేత కొనసాగడంతో పాటు, ఆందోళనలో పాల్గొంటున్న జూనియర్ వైద్యులు అత్యవసర వైద్య సేవలను కూడా ఉపసంహరించుకోనున్నట్లు సంఘం ప్రకటించింది. అంత >>2



**నాణ్యత లేమితో అంతర్జాతీయ మార్కెట్‌లో చెడ్డపేరు**

**పురుగు మందుల అవశేషాలు, అఫ్లోటాక్సిన్‌పై అభ్యంతరాలు**

**నాడు చైనా... నేడు శ్రీలంక నుంచి కంటైనర్లు వెనక్కి**

**వరుసగా విదేశీ మార్కెట్లలో తిరస్కరణతో ఎగుమతిదారుల్లో ఆందోళన**

# గుంటూరు మిర్చి 'ఘాటు' ఏదీ?

**గుంటూరు(మెడికల్), ఆగస్టు 16 ప్రభాతవార్త:** గుంటూరు మిర్చికి అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న పేరు ప్రతిష్ఠకు నాణ్యతా ప్రమాణాలే ఇప్పుడు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయా? ఒకవైపు చైనా నుంచి పురుగుమందుల అవశేషాలపై అభ్యంతరాలు వ్యక్తమై మిర్చి సరుకులు తిరస్కరణకు గురైన ఘటన మరువకముందే.. తాజాగా శ్రీలంకకు వెళ్లిన గుంటూరు మిర్చి సరుకుల విషయంలోనూ నాణ్యతపై అభ్యంతరాలు వ్యక్తమైనట్లు వెలువడుతున్న సమాచారం మిర్చి ఎగుమతి వర్గాల్లో కలకలం రేపుతోంది.గుంటూరు నుంచి చైనాకు ఇటీవల పంపిన మిర్చి సరుకుల్లో అనుమతించిన పరిమితికి మించి పురుగుమందుల అవశేషాలు ఉన్నట్లు అక్కడి అధికారులు గుర్తించి మూడు సరుకులను తిరస్కరించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ఎగుమతిదారులు, మిర్చి రంగం ప్రతినిధులు ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసి నాణ్యతా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

ఇదిలా ఉండగానే శ్రీలంకకు గుంటూరు నుంచి వెళ్లిన మిర్చి సరుకుల్లో అధిక తేమ, అఫ్లోటాక్సిన్ సమస్యలను అక్కడి అధికారులు గుర్తించినట్లు సమాచారం. తేమ ఎక్కువగా ఉండటం వల్ల నిల్వ సమయంలో బూజు ఏర్పడి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉండటంతో కొన్ని సరుకులపై అభ్యంతరాలు వ్యక్తమైనట్లు తెలుస్తోంది. అయితే శ్రీలంకలో ఎన్ని సరుకులు తిరస్కరణకు గురయ్యాయి, వాటిలో నాణ్యతాపరీక్షల్లో నమోదైన ఖచ్చితమైన పరిమాణాలు ఏమిటన్నది అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

**శ్రీలంకలోనూ కఠిన ప్రమాణాలు:**

శ్రీలంకలో మొత్తం మిరపకాయలకు సంబంధించిన నాణ్యతా ప్రమాణాలు కఠినంగానే ఉన్నాయి. మిరపకాయల్లో తేమ 11 శాతానికి మించకూడదని, అఫ్లోటాక్సిన్ బి1కిలోకు 5 మైక్రోగ్రాములు, మొత్తం అఫ్లోటాక్సిన్ల్లు కిలోకు 10 మైక్రోగ్రాములకు మించకూడదని అక్కడి ప్రమాణాలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో ఎగుమతికి ముందు మిర్చి నాణ్యతను పూర్తిస్థాయిలో పరీక్షించడంఅత్యంత కీలకంగా మారింది. ముఖ్యంగా కోతఅనంతరం ఎండబెట్టడం, గోదాముల్లో నిల్వ చేయడం, ప్యాకింగ్, రవాణా సమయంలో తేమ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. >>2

# టీచర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు


**విజయవాడలో మెగా డిఎస్సీ-2025 విజేతల ఆత్మగౌరవ ర్యాలీ**




డిఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులు ఆదివారం విజయవాడలో నిర్వహించిన భారీ ఆత్మగౌరవ ర్యాలీ దృశ్యం

**విజయవాడ, ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** మెగా డిఎస్సీ 2025లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులు ఆదివారం విజయవాడలో భారీ ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. తమ నియామకాలపై వైసిపి నేతలు విష ప్రచారం చేస్తున్నారంటూ వారు ఆరోపించారు. తమ ఎంపిక విధానంపై రాద్ధాంతం చేస్తున్న వారి దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ మెగా డిఎస్సీ 2025లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులు ఈ ఆత్మగౌరవ ర్యాలీని నిర్వహించారు. తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చేస్తున్న ఆరోపణలు వెంటనే ఆపకపోతే వైసిపిని ప్రకాశం బ్యారేజీలో కలిపేస్తామంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి సుమారు 7వేల మందికి పైగా నూతన >>2

# నేటి నుండి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు




**విజయవాడ,ఆగస్టు 16, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈనెల 17వ తేది సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు సమాచార శాఖ ఒక బులిటన్ విడుదల చేసింది. ఉదయం .10గం.లకు రాష్ట్ర శాసన మండలి సమావేశాలు ప్రారంభం అవుతాయి. అసెంబ్లీ సమావేశాల ప్రత్యక్ష ప్రసారం(లైవ్ టెలికాలికాస్ట్)ను అసెంబ్లీ మీడియా పాయింట్ తోపాటు సచివాలయ నాల్గవ భవనంలోని ప్రచార విభాగం (పబ్లిసిటీ సెల్)ద్వారా చేయబడుతుంది. తొలి రోజు ప్రశ్నోత్తరాల అనంతరం అసెంబ్లీ సమావేశాల నిర్వహణ తదితరంశాలపై మీటింగ్ జరుగుతుంది. ఈ సమావేశంలో ఎన్నిరోజులు అసెంబ్లీ నిర్వహించాలనే అంశంపై నిర్ణయం తీసుకుంటారు. బిసి సంరక్షణ కోసం ప్రత్యేక పాలసీతో సహా పలు కీలకంశాలపై అసెంబ్లీలో చర్చించనున్నారు. ఇక ఇప్పటికే కూటమి పక్షాలు తమ 175 మంది సభ్యులు తప్పనిసరిగా సమావేశాలకు హాజరు కావాలని ఆదేశించాయి. వైసిపి తమ ప్రతిపక్ష హోదా ఇవ్వనందుకు నిరసనగా శాసనసభకు హాజరు కావట్లేదని ప్రకటించింది.

# పెళ్లికి వెళ్లి తిరిగివస్తూ..

- కాల్వలోకి దూసుకెళ్లిన కారు
- ఆరుగురు విద్యార్థులు గల్లంతు
- ప్రాణాలతో ఒకరు క్షేమం
- నలుగురి మృతదేహాలు లభ్యం
- మరొకరి కోసం ముమ్మర గాలింపు
- పశ్చిమగోదావరి జిల్లాలో విషాద ఘటన

2లో

17-8pg2exHMNWJQE_17-8pg2exHMNWJQE.qxd 17/Aug/26 12:12 AM Page 1





ఆదివారం న్యూఢిల్లీలో అటల్ బిహారీ వాజ్‌పేయి సమాధివద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# మాజీ ప్రధాని వాజ్‌పేయికి రాష్ట్రపతి, ప్రధాని నివాళి

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** మాజీ ప్రధాని, దివంగత నేత అటల్ బిహారీ వాజ్‌పేయి 8వ వర్ధంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి వాజ్‌పేయి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ మేరకు ఆదివారం ఎక్స్ వేదికగా పోస్టులు చేశారు. దేశ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన అసాధారణ రాజనీతిజ్ఞుడు అటల్‌జీ అని ప్రధాని మోడీ కొనియాడారు. వాజ్‌పేయికి అపారమైన దూరదృష్టి ఉందని ప్రశంసించారు. ఆయన మాటలు, కృషి తరతరాలకు స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. మాజీ ప్రధాని నాయకత్వం దేశాన్ని మరింత బలోపేతం చేసిందన్నారు. సుపరిపాలన, ప్రజా సంక్షేమంపై అటల్‌జీ చూపిన దృష్టి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తుందని ప్రధాని మోడీ చెప్పుకొచ్చారు. మరోవైపు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి ఘనంగా నివాళులర్పించారు. న్యూఢిల్లీలోని సదైవ అటల్ సమాధి వద్దకు ఆమె చేరుకున్నారు. ఈ సందర్భంగా పుష్పాంజలి ఘటించారు. అనంతరం దేశానికి వాజ్‌పేయి అందించిన సేవలను రాష్ట్రపతి స్మరించుకున్నారు.

# ఓటర్ల జాబితాతోనే స్థానిక పోరు

>> రాజకీయ పార్టీలు కూడా అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పడ్డాయి. ఇక స్థానాల రిజర్వేషన్లపై కూడా ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. బిసి రిజర్వేషన్లకు సంబంధించి డెడికేటెడ్ కమిషన్ ఇప్పటికే నివేదిక ఇచ్చింది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిందంటేనే ఎన్నికలు సమీపించాయని అర్థం అంటూ అధికారులు చెబుతున్నారు. దాంతో ఓటర్ల జాబితా ప్రచురణపై ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. వీలైనంత త్వరగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశాలు కూడా జారీ చేసింది. మున్సిపాలిటీల్లో వచ్చే నెల 3లోగా, ఇప్పటి వరకు ఓటర్ల జాబితా సిద్ధం చేయని సుమారు 50 పంచాయతీల్లో ఈ నెల 17వ తేదీలోగా ఓటర్ల జాబితా ప్రచురణ పూర్తి చేయాలని పురపాలక, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలను ఎన్నికల సంఘం ఆదేశించింది. పంచాయతీల్లో పోలింగ్ కేంద్రాల ఎంపిక, వాటికి సంబంధించిన పబ్లికేషన్ ప్రక్రియ కూడా ఈ నెల 21 నుంచి 31లోగా పూర్తి చేయాలని సూచించింది. ఎన్నికల సిబ్బందికి శిక్షణతో పాటు ఏర్పాట్లు కూడా 30 35 రోజుల్లో పూర్తి చేయాలని ఎన్నికల సంఘం చూస్తోంది.

# ప్రజలను అప్రమత్తం చేయండి

>> కలు జారీ చేయాలన్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ అవసరమైన చోట హనుమాన్ బృందాలను మోహరించి ప్రజల భద్రతను నిర్ధారించాలి. క్షేత్ర స్థాయి సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ అటవీశాఖ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఉప ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఏనుగులు పంట పొలాలపై దాడి చేసి పంటలను ధ్వంసం చేస్తున్న నేపథ్యంలో, పంట నష్టంపై అధికారులు నివేదికలు రూపొందించిన వెంటనే అటవీశాఖ ద్వారా తక్షణ పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్ తెలిపారు.

# రాకపోకలు షురూ!

>> ప్రాజెక్టు మొత్తం 2,703.26 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో 2,203.32 ఎకరాలు విమానాశ్రయానికి, 500 ఎకరాలు ఏవియేషన్ హబ్‌కు, 136.63 ఎకరాలు ఏవియేషన్ యూనివర్సిటీ/ఎడ్యుసిటీకి కేటాయించారు. ఎయిర్‌పోర్ట్‌లోని 3,800 మీటర్ల పొడవైన కోడ్‌ఇ రన్‌వే బోయింగ్ 777, బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్, ఎయిర్‌బస్ ఏ330, ఏ340 వంటి భారీ విమానాలను సైతం హ్యాండిల్ చేయగలదు. దేశీయ, అంతర్జాతీయ కార్యకలాపాలకు మద్దతుగా అత్యాధునిక ఎయిర్‌ఫీల్డ్ లైటింగ్, నావిగేషన్ వ్యవస్థలను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక నూతన అధ్యాయం ప్రారంభం కానున్నది. పాత రన్‌వే కేవలం ఆరు వేల అడుగులు మాత్రమే ఉండటంతో పెద్ద విమానాల ల్యాండింగ్‌కు ఇబ్బందులు ఎదురయ్యేవి. దీన్ని అధిగమించడానికి 10,007 అడుగుల రన్‌వేను నిర్మించి 2007 జూన్ 15న ప్రారంభించారు. దీంతో బోయింగ్ 737, ఎయిర్‌బస్ ఎ320 వంటి భారీ వాణిజ్య విమానాల రాకపోకలకు మార్గం సుగమమైంది. రూ.95 కోట్లతో సరికొత్త ఇంటిగ్రేటెడ్ ప్యాసింజర్ టెర్మినల్ భవనాన్ని 2009 ఫిబ్రవరి 20న ప్రారంభించారు. ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ (ఐఎల్ఎస్) రాత్రివేళల్లో విమానాలు దిగే సాంకేతికత (నైట్ ల్యాండింగ్) 2012లో అందుబాటులోకి వచ్చింది. అదే సంవత్సరం ఎయిర్ ఇండియా సింగపూర్‌కు మొట్టమొదటి అంతర్జాతీయ సర్వీసు ప్రారంభించడంతో విశాఖ గ్లోబల్ ఏవియేషన్ మ్యాప్‌లో నిలిచింది. ఈ క్రమంలో విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి షెడ్యూల్ విమానాలను నిలిపేస్తున్నట్లు పౌరవిమానయానశాఖ ఇప్పటికే ప్రకటించింది. 30 సంవత్సరాల పాటు వైజాగ్ విమానాశ్రయం నుంచి (ఐఎన్ఎస్ డేగ) సివిల్ ఎన్‌క్లేవ్ నుంచి షెడ్యూల్డ్ కమర్షియల్ విమానాల రాకపోకలను నిలిపేస్తున్నట్లు పేర్కొంది. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ఈ నిబంధనకు మినహాయింపు ఉంటుందని తెలిపింది. భారతీయ వాయుసేన, సాయుధ దళాలు, పోలీసు విమానాలు, ప్రభుత్వ అతిథులు రాకపోకలు సాగించే విమానాలు, లీజ్, విఐపి ఎయిర్‌క్రాఫ్ట్‌లు ఇక్కడి నుంచి నడుస్తాయని పౌరవిమానయానశాఖ పేర్కొంది. నాన్‌షెడ్యూల్డ్ వాణిజ్య కార్యకలాపాలూ కొనసాగుతాయని తెలిపింది. ఇప్పటి వరకు విశాఖ విమానాశ్రయానికి ఉన్న అంతర్జాతీయ ట్రావెల్‌కోడ్ విటిజెడ్ సోమవారం (ఆగస్టు 17) అర్ధరాత్రి 00:01 గంటల నుంచి అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి బదిలీ అవుతుందని కేంద్రం వెల్లడించింది.

# గుంటూరు మిర్చి 'ఘాటు' ఏదీ?

>> **నాణ్యతలో చిన్న లోపం.. మార్కెట్‌లో భారీ దెబ్బ:**


గుంటూరు మిర్చికి దేశీయంగానే కాకుండా విదేశీ మార్కెట్లలోనూ ప్రత్యేక గుర్తింపు ఉంది. గుంటూరు ప్రాంతం మిర్చి ఉత్పత్తి, వ్యాపారానికి ప్రధాన కేంద్రంగా కొనసాగుతోంది. గుంటూరు సన్నం మిర్చికి భౌగోళిక గుర్తింపు కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ దేశ మిర్చి ఉత్పత్తిలో కీలక వాటా కలిగి ఉండగా, గుంటూరు మార్కెట్ అంతర్జాతీయ ధరలపై కూడా ప్రభావం చూపుతోంది. గుంటూరు మిర్చికి దేశీయంగానే కాకుండా విదేశీ మార్కెట్లలోనూ ప్రత్యేక గుర్తింపు ఉంది. గుంటూరు ప్రాంతం మిర్చి ఉత్పత్తి, వ్యాపారానికి ప్రధాన కేంద్రంగా కొనసాగుతోంది. గుంటూరు సన్నం మిర్చికి భౌగోళిక గుర్తింపు కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ దేశ మిర్చి ఉత్పత్తిలో కీలక వాటా కలిగి ఉండగా, గుంటూరు మార్కెట్ అంతర్జాతీయ ధరలపై కూడా ప్రభావం చూపుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఒకటి రెండు సరుకుల్లో నాణ్యతా లోపాలు గుర్తించినా.. దాని ప్రభావం మొత్తం ప్రాంతం నుంచి జరిగే ఎగుమతులపై పడే అవకాశం ఉంది. విదేశీ కొనుగోలుదారుల్లో గుంటూరు మిర్చిపై నమ్మకం దెబ్బతింటే భవిష్యత్తులో అదనపు పరీక్షలు, ఆలస్యాలు, వ్యయాలు పెరగడంతో పాటు ధరలపైనా ప్రభావం పడే ప్రమాదం ఉందని ఎగుమతి వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**రైతు నుంచి ఎగుమతి వరకు నాణ్యతా గొలుసు:**

మిర్చి నాణ్యత కేవలం ఎగుమతిదారుడి బాధ్యతతో పూర్తయ్యే అంశం కాదు. పొలంలో పురుగుమందుల వినియోగం నుంచి కోత, ఎండబెట్టడం, నిల్వ, రవాణా, గోదాములు, ఎగుమతికి ముందు నమూనా పరీక్షల వరకు ప్రతి దశలోనూ నాణ్యతను కాపాడాల్సి ఉంటుంది. ఇటీవల చైనా నుంచి వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో ప్రమాదకర పురుగుమందుల వినియోగాన్ని నియంత్రించడంతో పాటు రైతులకు అవగాహన కల్పించాలని మిర్చి ఎగుమతిదారుల సంఘాలు ప్రభుత్వాన్ని కోరిన విషయం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఇప్పటికైనా మేల్కొనాల్సిందే:**

గుంటూరు మిర్చి పేరు అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత బలపడాలంటే నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ లేకుండా వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎగుమతికి సిద్ధం చేసిన ప్రతి సరుకును ముందుగానే నాణ్యతా పరీక్షలకు లోబరచడం, తేమను శాస్త్రీయ పద్ధతుల్లో నియంత్రించడం, పురుగుమందుల అవశేషాలపై క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించడం, రైతులకు సురక్షి త సాగుపై అవగాహన కల్పించడం అత్యవసరంగా మారింది.



ఆదివారం గుంటూరులో ఆందోళన చేస్తున్న ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యుల సంఘం


# కొనసాగుతున్న జూడాల సమ్మె

>> గ్గత వైద్యులు, జూనియర్ వైద్యులు, ఉన్నత వైద్య విభాగాల శిక్షణ వైద్యులు, జిల్లా వైద్య శిక్షణలోఉన్న వైద్యులు, సీనియర్ వైద్యులు తదితరులు ఆందోళనలో భాగస్వాములు కానున్నట్లు తెలిపింది. జీతభత్యాల సవరణపై గత అనేక నెలలుగా అధికారులకు పలుమార్లు లిఖితపూర్వకంగా విజ్ఞప్తులు, ప్రతినిధిత్వాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన, లిఖితపూర్వకమైన, కాలపరిమితితో కూడిన నిర్ణయం వెలువడలేదని ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యుల సంఘం పేర్కొంది. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని జీతభత్యాల సవరణపై స్పష్టమైన, లిఖితపూర్వక, కాలపరిమితితో కూడిన హామీ లేదా నిర్ణయం ఇవ్వాలని కోరింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి ముందుకు వస్తే, రోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాత్మక చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని సంఘం స్పష్టం చేసింది. ఆందోళన కారణంగా ప్రజలకు, రోగులకు కలగబోయే అసౌకర్యంపై తమకు అవగాహన ఉందని, అయితే సమస్య మరింత తీవ్రం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని పేర్కొంది. జీతభత్యాల సవరణపై ప్రభుత్వం తక్షణమే సంతృప్తికరమైన లిఖితపూర్వక నిర్ణయం తీసుకుని, వైద్య సేవలు సాధారణ స్థితికి తిరిగి వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యుల సంఘం విజ్ఞప్తి చేసింది.

ఈ నేపథ్యంలో సిపిఐ వారికి మద్దతు ప్రకటించింది. వారి సమస్యలు పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సిఎం చంద్రబాబుకు లేఖ రాసారు. ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు లేఖ నకలు జతపరిచారు. జూడాల సమ్మెను వారి డిమాండ్లకు అంగీకరించి, ఉపసంహరణ చేయించాలని ఈశ్వరయ్య తన లేఖలో కోరారు. మన పొరుగు తెలుగు రాష్ట్రమైన తెలంగాణతో పోలిస్తే ఏపిలో జూనియర్ డాక్టర్లకు ఇస్తున్న స్టైపెండ్ చాలా తక్కువగా ఉంది. స్టైపెండ్ పెంపుదలతోపాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, రక్షణ చర్యలు, మెరుగైన పని వాతావరణం కల్పించాలని జూడాలు కోరుతున్నారు. అతి భారీ పని గంటలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఇతోధికంగా వైద్య సేవలందిస్తున్న జూనియర్ డాక్టర్ల శ్రమను, ఒత్తిడిని గుర్తించి తగిన విధంగా వారికి స్టైపెండ్ పెంచాలి. జూడాలు గత 5 రోజులుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందిచకపోవడంతో సోమవారం నుండి అత్యవసర సేవలను బహిష్కరిస్తామంటూ ప్రకటించారు. జూనియర్ డాక్టర్లు చేసిన ప్రకటనతో రోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఫలితంగా ప్రభుత్వ వైద్యరంగం ఒడిదుడుకులు ఎదుర్కొనే ప్రమాదం దాపురించిందని ఈశ్వరయ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, జూనియర్ డాక్టర్లతో చర్చలు జరిపి, వారి సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు చేపట్టవలసిందిగా కోరారు.

# ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు

>> ఉపాధ్యాయులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. విజయవాడ నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ భారీ ప్రదర్శన, అంబేద్కర్ స్మృతివనం వరకు కొనసాగింది. "వైసిపి విష ప్రచారం నశించాలి", "టీచర్ల ఆత్మగౌరవాన్ని కించపరచొద్దు" అంటూ నినాదాలతో హోరెత్తించారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివి ప్రతిభతో ఉద్యోగాలు సాధిస్తే, తమను వైఎస్సార్సీపీ నేతలు అవమానపరుస్తున్నారని ఉపాధ్యాయులు మండిపడ్డారు. డిఎస్సీ నియామకాలపై ఆ పార్టీ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న విష ప్రచారం వల్ల ఎన్నో యేళ్ల నిరీక్షణ తర్వాత జాబ్ సాధించామన్న కనీస సంతోషం కూడా తమకు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడితే ఇకపై సహించేది లేదని వారు తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా పలు వురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ యేళ్ల తరబడి కష్టపడి చదివి, మెరిట్ ఆధారంగానే ఉద్యోగాలు సాధించామని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ప్రభుత్వ ఉద్యోగం సాధించామన్న కనీస సంతోషాన్ని వైసిపి నేతలు తమ విష ప్రచారంతో దూరం చేస్తున్నారని వాపోయారు. తమ ప్రతిభను శంకించి, నియామకాలపై బురద జల్లడం వల్ల తాము, తమ కుటుంబ సభ్యులు మానసికంగా కుంగిపోతున్నామని తెలిపారు. ఇప్పటికే కర్నూలు, తిరుపతితో పాటు పలు జిల్లాల్లో ఇలాంటి నిరసన ర్యాలీలు నిర్వహించామని, అయినా వైసిపి నేతల తీరు మారకపోవడం దారుణమన్నారు. తమపై విమర్శలు చేస్తున్న వారికి సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి తమ నిరసనను నిర్వహించారు. తమపై విష ప్రచారం తక్షణమే ఆపాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.



# సినీ నిర్మాత బండ్ల గణేశ్ కుమార్తె వివాహానికి హాజరైన సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్ కుమార్తె జనని వివాహం పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సూర్య తేజతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. సిఎం చంద్రబాబు, భువనేశ్వరిల చేతుల మీదుగా వరుడు సూర్య తేజ మంగళసూత్రం అందుకుని వధువు జననికి తాళి కట్టారు. తన కుమార్తె వివాహానికి హాజరైన చంద్రబాబును చూసి బండ్ల గణేష్ భావోద్వేగానికి గురయ్యారు. ఎపి నుంచి పలువురు రాజకీయ, వాణిజ్య ప్రముఖులు ఈ వివాహానికి హాజరయ్యారు.

# పెళ్లికి వెళ్లి తిరిగివస్తూ..

- కాల్వలోకి దూసుకెళ్లిన కారు
- ఆరుగురు విద్యార్థులు గల్లంతు
- ప్రాణాలతో ఒకరు క్షేమం
- నలుగురి మృతదేహాలు లభ్యం
- మరొకరి కోసం ముమ్మర గాలింపు
- పశ్చిమగోదావరి జిల్లాలో విషాద ఘటన

**ఏలూరు, ఆగస్టు 16 పశ్చిమ గోదావరి ప్రభాతవార్త బ్యూరో:** ఇరగవరం మండలం ఐతంపూడి లాకుల సమీపంలో ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అదుపుతప్పిన కారు పెరవలి-నరసాపురం కాలువలోకి దూసుకెళ్లడంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు గల్లంతు కాగా వీరిలో ఒకరు క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు. వీరంతా శనివారం రాత్రి పెరవలిలో జరిగిన వివాహ వేడుకకు హాజరయ్యారు. తిరిగి అర్ధరాత్రి దాటిన తర్వాత వెళుతుండగా ఓగిడి నుంచి ఐతంపూడి వెళ్లే దారిలో కారు అదుపు తప్పి కాల్వలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం మోరికి చెందిన పోతుల లక్షి ్మ భానువికాస్ అభిరామ్ (18), నాగిరెడ్డి దుశ్వంత్ సాయి (18), చెరుకూరి రాజారాం చరణ్ (16), అమలాపురం మండలం చాకూరుకి చెందిన నాగాబత్తుల సాయిసూర్యతేజ (19), పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామానికి చెందిన వీరమల్లు సాయి వెంకటకిరణ్ (18) ఐదుగురు గల్లంతు కాగా ఆచంట మండలం వల్లూరు గ్రామానికి చెందిన మట్టా సంతోష్ ప్రాణాలతో బయట పడ్డాడు. ఆదివారం సాయంత్రానికి గాలింపు చర్యల్లో భాగంగా ఐతంపూడి లాకుల వద్ద భానువికాస్, మరికొంతదూరంలో సాయివెంకటకిరణ్, నెగ్గిపూడి లాకుల వద్ద దుశ్వంత్ సాయి, తేజసాయిసూర్య మృతదేహాలు లభ్యమయ్యాయి. ఓగిడికి చెందిన మండే గణేష్ తనకు వరుసకు సోదరుడయ్యే జోగా వెంకటదుర్గాప్రసాద్ వివాహానికి తన స్నేహితులను పిలిచాడు. పెరవలి లోని పెళ్లి అనంతరం ఇరగవరం మండలం ఓగిడి గ్రామంలోని పెళ్లికొడుకు నివాసానికి వెళ్లినవారు, అర్ధరాత్రి దాటిన తర్వాత కారులో తిరుగు ప్రయాణ మయ్యారు. ఓగిడి నుంచి ఐతంపూడి వైపు వస్తుండగా లాకుల సమీపంలోని మలుపువద్ద కారు అదుపుతప్పి పెరవలి-నరసాపురం కాలువలోకి దూసుకెళ్లింది. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. మట్టా సంతోష్‌ను సురక్షి తంగా బయటకు తీసుకొచ్చారు.

**నలుగురి మృతదేహాలు లభ్యం:**

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టాయి. గజ ఈతగాళ్ల సహాయంతో కాలువలో ముమ్మరంగా గాలింపు నిర్వహించారు. ఆదివారం సాయంత్రానికి పోతుల లక్షీ భాను వికాస్ అభిరామ్, నాగిరెడ్డి దుశ్వంత్ సాయి, వీరమల్లు సాయి వెంకటకిరణ్, నాగాబత్తుల సాయి సూర్యతేజ మృతదేహాలను వెలికితీశారు. తోటి విద్యార్థులు మృతి చెందడంతో నరసాపురంలోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలతో పాటు విద్యార్థుల స్వగ్రామాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో సంఘటనా ప్రాంతం విషాదభరితంగా మారింది. వివాహ వేడుకకు వెళ్లి సంతోషంగా తిరిగి వస్తున్న యువకుల ప్రయాణం విషాదంగా మారడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు:**

ప్రమాద సమాచారం తెలుసుకున్న తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన విద్యార్థుల కోసం గాలింపు చర్యలను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ బాధిత కుటుంబాలను పరామర్శించారు. తాడేపల్లిగూడెం డిఎస్పీ యు.రవిచంద్ర, తణుకు రూరల్ సిఐ డి.వెంకటేశ్వర రావు, తణుకు టౌన్ సిఐ జెవి రమణ తదితర అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి సహాయక చర్యలను పర్యవేక్షి ంచారు. మృతదేహాలను తణుకులోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి

## వారం - వర్జ్యం

17-08-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, శుక్లపక్షం, మఖకార్తె
తి.పంచమి సా.5.05 న.చిత్త తె.4.59
వ.మ.12.14-మ.1.55
దు1. మ.12.36-మ.1.27
దు2. మ.3.08-మ.3.59
రాహు ఉ.7.30-ఉ.9.00
శుభ ఉ.7.00-ఉ.8.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ఏ పనిని చేపట్టినా చికాకు కలిగి స్తాయి. వాహన సౌఖ్యంకలదు.

**వృషభం :** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊపిరి పీల్చు కుంటారు. నూతన ఒప్పందాలు కుదురు తాయి.

**మిథునం :** సాంకేతిక పరిశోధన విషయాలపై ఆసక్తి చూపుతారు. వ్యాపారాలలో స్వల్ప మార్పులు చోటు చేసుకుంటారు.

**కర్కాటకం :** చర్చాగోష్ఠులలో పాల్గొంటారు. పనులు మందకొడిగా సాగుతాయి. నూతన ఒప్పందాలు చేసుకుంటారు.

**సింహం :** దూరప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కన్య :** వివాదాలకు దూరంగా ఉండండి. ఉద్యోగులకు స్థాన చలనం ఉంటుంది. సోదరుల కలయిక. వాహన సౌఖ్యం.

**తుల :** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆస్తి వివాదాలు, కోర్ట్ కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. వస్త్ర లాభం.

**వృశ్చికం :** స్త్రీలతో వివాదాలు ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించండి. ఊహించని విధముగా ఉద్యోగావకాశాలు పొందుతారు.

**ధనుస్సు :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. స్వల్ప ధనలాభం. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మకరం :** ఋణబాధల నుండి విముక్తి పొందుతారు. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. సోదరుల కలయిక.

**కుంభం :** మీలోని సృజనాత్మకత వెలుగు చూస్తుంది. వ్యాపారాభివృద్ధి పట్ల దృష్టి సారిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మీనం :** పూర్తిగా ఆశలు వదులుకొన్న కార్యక్రమాలను సానుకూలము చేసుకోవటానికి కృషి చేస్తారు. వాహన సౌఖ్యం కలదు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బిసిల సంరక్షణకు ప్రత్యేక చట్టం

>> చొప్పున యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకువస్తున్నాం. అభివృద్ధితో పాటు సంక్షేమం, సుపరిపాలనను అందించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. పేదలు భోజనానికి ఇబ్బందులు పడకుండా రూ.5 అన్నా క్యాంటీన్లలో భోజనం అందిస్తున్నాం. కొందరు వ్యక్తులు దీనికీ అడ్డం పడి అన్నా క్యాంటీన్లను ఎత్తేశారు. విద్య అందరికీ అందాలన్న లక్ష్యంతో తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ.. వారి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నాం. సంక్షేమంతో పాటు అభివృద్ధిపైనా శ్రద్ధ పెడుతున్నాం. గత పాలనలో రోడ్లన్నీ గుంతలే. మన రాష్ట్రాన్ని చూసి ఎగతాళి చేశారు. ఇప్పుడు రోడ్లకు మరమ్మత్తులు చేశాం. పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించాం... రూ.12 లక్షల కోట్ల మేర పెట్టుబడులు ఇప్పటికే గ్రౌండ్ అయ్యాయి. యువతకు ఉద్యోగాలు వచ్చేలా చేస్తున్నాం. అభివృద్ధి-ఉపాధి కల్పించేలా పారిశ్రామికాభివృద్ధి చేస్తున్నాం. రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు కూడా రాష్ట్రంలో నిర్మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం. గత పాలకుల నిర్వాకం వల్ల ఆర్థిక ఇబ్బందులున్నా.. గడచిన రెండేళ్లలో పేదలను ఆదుకునేందుకు రూ.1.50 లక్షల కోట్లు సంక్షేమం చేశాం. అభివృద్ధి కోసం 2 యేళ్లల్లో రూ.1.34 లక్షల కోట్లు ఖర్చుచేశాం. రోడ్లు సహా ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాం" అని సిఎం వివరించారు.

# గౌతు లచ్చన్న స్ఫూర్తితో కూటమి పాలన



ఆదివారం సర్దార్ గౌతు లచ్చన్న రాష్ట్ర స్థాయి జయంతోత్సవంలో ఆయన విగ్రహానికి నివాళి అర్పిస్తున్న రాష్ట్రమంత్రులు, ప్రజాప్రతినిధులు

**విజయవాడ, ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** సర్దార్ గౌతు లచ్చన్న స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, బిసిలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అన్నింటా ముందంజలో నిలబెట్టేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రులు సవిత, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, అచ్చెన్నాయుడు తెలిపారు. గౌతు లచ్చన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలన్న ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామన్నారు. బిసిలను గత ప్రభుత్వం లో వేధిస్తే, సిఎం చంద్రబాబు అక్కున చేర్చుకున్నారన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవాన్ని బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు సవిత, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, అచ్చెన్నాయుడు తొలుత గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మంత్రులు ప్రసంగించారు. గౌతు లచ్చన్న 117వ జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందని మంత్రి సవిత తెలిపారు. 1909 ఆగస్టు 16న గౌతు లచ్చన్న శ్రీకాకుళం జిల్లా బారువా గ్రామంలో సామాన్య గౌడు కుటుంబంలో జన్మించారన్నారు. తన 21వ యేటనే గాంధీజీ పిలుపు మేరకు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. ఆ ఉద్యమంలో గౌతు లచ్చన్న వెన్నుచూపని పోరాటం చేశారని, జైలు శిక్షలు సైతం అనుభవించిన యోధుడని కొనియాడారు.

అణగారిన వర్గాలు, బీసీలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం తుది శ్వాస విడిచిపెట్టే వరకూ పోరాటం చేశారన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా బిసిలు, రైతులు, శ్రామికుల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. గౌతు లచ్చన్న ఆశయాల సాధనే లక్ష్యంగా సిఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. అన్న ఎన్టీఆర్ బిసిల అభ్యున్నతి కోసం పార్టీని స్థాపించారన్నారు. బిసిలకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యమిస్తూ పాలన సాగిస్తున్నాయన్నారు. విద్యతోనే బిసిలు అభివృద్ధి చెందుతారని నమ్మిన వ్యక్తి సిఎం చంద్రబాబు అని అన్నారు. అందుకే, రాష్ట్ర వ్యాప్తంగా బిసి గురుకులాలను సిఎం చంద్రబాబు ఏర్పాటు చేస్తున్నారన్నారు. గౌతు లచ్చన్న జయంతిని జరగకుండా గత పార్టీ నేత తన హయాంలో అడ్డంకులు సృష్టించారన్నారు.

17-8Pg3exHMNWJQEVRS_17-8Pg3exHMNWJQEVRS.qxd 16/Aug/26 11:24 PM Page 1



## ‘రైతులు, కార్మికుల హక్కుల కోసం గౌతు లచ్చన్న తుది శ్వాస వరకూ పోరాడారు’



**విజయవాడ, ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం గౌతు లచ్చన్న తుది శ్వాస విడిచే వరకూ పోరాడారని మంత్రి ఎస్.సవిత తెలిపారు ఆయన స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయా లన్న సంకల్పంతోనే గౌతు లచ్చన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంత్రి సవిత పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, 1909 ఆగస్టు 16న గౌతు లచ్చన్న శ్రీకాకుళం జిల్లా బారువా గ్రామంలో సామాన్య గౌడు కుటుంబంలో జన్మించారన్నారు. గాంధీ పిలుపు మేరకు స్వాతంత్ర్య ఉద్యమం పాల్గొన్న గౌతు లచ్చన్న, ఆనాటి ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించారన్నారు. క్విట్ ఇండియా, స్వదేశీ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారన్నారు. జైలు జీవితం సైతం అనుభవించారన్నారు. స్వాతంత్ర్య అనంతరం బడుగు, బలహీన వర్గాలు, రైతులు, కార్మికుల హక్కుల సాధనకు పెద్ద ఎత్తున ఉద్యమించారన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా బిసిలు, ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి విశేష కృషి చేశారన్నారు. ఆనాడే రైతుల సమస్యల పరిష్కారానికి పాదయాత్ర నిర్వహించిన ఘనత గౌతు లచ్చన్నదన్నారు. దేశానికి, వెనుబడిన వర్గాల అభ్యున్నతికి గౌతు లచ్చన్న చేసిన సేవలు భావితరాలకు తెలియజేయాలన్న సంకల్పంతో ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ గతేడాది కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. గౌతు లచ్చన్న ఆశయాల సాధనే లక్ష్యంగా సిఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. అన్న ఎన్టీఆర్ బిసిల అభ్యున్నతి కోసం టిడిపిని స్థాపించారన్నారు. బిసిలకు టిడిపి ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యమిస్తూ పాలన సాగిస్తున్నాయన్నారు. విద్యతోనే బిసిలు అభివృద్ధి చెందుతారని నమ్మిన వ్యక్తి సిఎం చంద్రబాబు అని అన్నారు. అందుకే, రాష్ట్ర వ్యాప్తంగా బిసి గురుకులాలను సిఎం చంద్రబాబు ఏర్పాటు చేస్తున్నారన్నారు. గౌతు లచ్చన్న పోరాట స్ఫూర్తి, ప్రజాసేవ, దేశభక్తి నేటి తరం యువతకు ఎంతో ఆదర్శమని మంత్ర సవిత కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజ్‌పేయికి సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ నివాళి

**విజయవాడ, ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత దివంగత మాజీ ప్రధాని ఆటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా సోషల్ మీడియా ‘ఎక్స్’ వేదికగా వేర్వేరు పోస్టుల్లో సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ నివాళి అర్పించారు. దేశ ఆర్థిక, సాంకేతిక, రక్షణ రంగాల్లో ఆయనది కీలక పాత్ర అని ప్రశంసించారు. వాజ్‌పేయి దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ ఆ మహనీయుని స్మృతికి నివాళి అర్పిస్తున్నట్లు సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ తమతమ పోస్టుల్లో తెలిపారు. వాజ్‌పేయి సేవలను కొనియాడారు. భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళి అర్పిస్తున్నామన్నారు. దేశం ఆర్థికంగా, సాంకేతికంగా, రక్షణ పరంగా అభివృద్ధి చెందడంలో వాజ్‌పేయి కీలకపాత్ర పోషించారని శ్లాఘించారు. దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. భారతరత్న వాజ్‌పేయి వర్థంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకుందామని పేర్కొన్నారు. భారత రాజకీయాల్లో సౌమ్యుడిగా, గొప్ప వక్తగా పేరుగాంచిన వాజ్‌పేయి, దేశ ప్రగతికి వేసిన బాటలను ఈ తరం గుర్తుంచుకోవాలని తమ సందేశం ద్వారా పిలుపునిచ్చారు.

## టెట్ పాసైన వారికి గుడ్‌న్యూస్

### 6,534 విద్యా వలంటీర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్

**విజయవాడ, ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనను మరింత మెరుగుపరిచేందుకు పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల (విద్యా వాలంటీర్లు) భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నియామకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను కొంతవరకు అధిగమించి విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు చర్యలు చేపట్టనున్నారు. పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం మొత్తం 6,534 విద్యా వాలంటీర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో 3,597 సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు, 2,937 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి. ఎంపికైన అభ్యర్థులకు పోస్టును బట్టి నెలవారీ గౌరవ వేతనం చెల్లించనున్నారు. ఎస్‌జిటి పోస్టులకు నెలకు రూ.10,000, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు నెలకు రూ.12,500 చొప్పున స్టైపెండ్ చెల్లిస్తారు. ఈ నియామకాలు రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు కాకుండా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా సేవలు అందించే విధంగా ఉంటాయి. తగిన విద్యార్హతలు, ఇతర అర్హతలు ఉన్న అభ్యర్థులు ఆగస్టు 21వ తేదీలోగా తమ దరఖాస్తులను సంబంధిత మండల విద్యాశాఖాధికారి కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. అభ్యర్థుల ఎంపిక మెరిట్ ఆధారంగా చేపట్టనున్నట్లు నోటిఫికేషన్‌లో విద్యాశాఖ స్పష్టం చేసింది.

**సెప్టెంబర్ 1 నుంచే విధుల్లోకి.. నో ఎగ్జామ్:** మెరిట్ ఆధారంగా ఎంపికైన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు ప్రస్తుత విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో సేవలు అందించాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 1 నుంచి ఏప్రిల్ 30 వరకు వారు విధులు నిర్వహించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నియామకాలను చేపడుతున్నట్లు పాఠశాల విద్యాశాఖ తెలిపింది. పోస్టుల వారీగా విద్యార్హతలు, ఎంపిక విధానం, దరఖాస్తు ఫార్మాట్ తదితర పూర్తి వివరాలను అభ్యర్థులు సంబంధిత అధికారుల నుంచి తెలుసుకోవాలి.

## చిట్టిలతో రూ.70లక్షలు చీటింగ్

- గుడివాడలో వెలుగుచూసిన ఘటన
- పోలీసుల అదుపులో నిందితులు

**విజయవాడ, ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** గుడివాడ ఎన్టీఆర్ కాలనీలో చిట్టీల ఇద్దరు భార్యభర్తలు చిట్టీల పేరుతో సుమారు రూ.70 లక్షల మేర చీటింగ్ చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది.నిందితులు గత 20 ఏళ్లుగా చిట్టీలు నిర్వహిస్తున్నారు. దాంతో స్థానికంగా వారిపై నమ్మకం ఏర్పడింది.ఈ పేదలు కష్టపడి దాచుకున్న డబ్బులను ఎగ్గొట్టి ఇల్లు ఖాళీ చేసి పారిపోయేందుకు ప్రయత్నించారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో వారిని బాధితులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. రోడ్డు పక్కన చిన్న వ్యాపారాలు చేసేవారు., ఇళ్లలో పనిచేసే వారు, ఇతర రోజువారీ కూలీలు, పేద కుటుంబాలే ఈ చిట్టీలకు ప్రధానంగా డబ్బులు చెల్లించినట్లు బాధితులు చెబుతున్నారు. ఎన్నో ఏళ్లుగా నమ్మకంగా చిట్టీలు నిర్వహిస్తూ తమ నుంచి డబ్బులు వసూలు చేశారని, ఇప్పుడు చిట్టీ డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. చిట్టీ డబ్బులు అడిగిన సమయంలో నిర్వాహకుల కుటుంబ సభ్యులు తమతో గొడవకు దిగేవారని బాధితులు తెలిపారు. తమకు జరిగిన మోసంపై సుమారు 15 రోజుల క్రితమే గుడివాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.అక్కడ పోలీసులు నిందితుల నుంచి తమకు డబ్బు చెల్లింపు చేస్తామని చెప్పారని,తమ ఎదుట వారితో మాట్లాడరని బాధితులు వివరించారు.స్టేషన్‌లో డబ్బు ఇస్తామని చెప్పిన నిందితులు ఊరు నుంచి పారిపోయేందు సిద్ధమైనట్లు ఆరోపించారు.సమస్య పరిష్కారం కాకపోవడంతో తాజాగా నిర్వాహకులు ఇల్లు ఖాళీ చేసి వెళ్లేందుకు ప్రయత్నించిన సమయంలో వారిని అడ్డుకున్నామని బాధితులు తెలిపారు. తమ వద్ద నుంచి సేకరించిన చిట్టీ డబ్బులతో శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల్లో ఆస్తులు కొనుగోలు చేసినట్లు సమాచారం ఉందని బాధితులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. చిట్టీల పేరుతో పేదల నుంచి భారీ మొత్తంలో డబ్బులు సేకరించి మోసం చేశారనే ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు చేపట్టాల్సి ఉంది. తమ డబ్బులు తిరిగి ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు.



# వెలిగొండ ప్రాజెక్టు ట్రయల్ రన్‌కు తొలగుతున్న అడ్డంకి

- చివరి దశకు చేరిన టిబిఎం తొలగింపు
- 22న ప్రాజెక్టు ట్రయల్ రన్‌కు సన్నద్ధం

**మార్కాపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నీటి విడుదల ట్రయల్ రన్‌కు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు సాగిస్తుంది. 1996 మార్చి 5వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన అటవీ అనుమతులు తీసుకొచ్చి తొలిత కోర్ డ్రిల్లింగ్ పనులు చేపట్టారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మినహా ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు వెలిగొండ నిర్మాణం పట్ల పెద్దగా పట్టించుకోలేదు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు వెలుగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించారు. అనేక పర్యాయాలు అటు అధికారులతో ఇటు గుత్తేదారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రాజెక్టు పనులు వేగవంతంపై మార్గనిర్దేశం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ ఏడాదిలోపే వెలుగొండ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో అసంపూర్తిగా ఉన్న పనులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించింది.

భారీ నీరు పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెలుగొండ ప్రాజెక్టు పలు పర్యాయాలు సందర్శించి పనులు వేగవంతం పై సమీక్షించారు. 90శాతం పనులు పూర్తికావడంతో ఆగస్టులోపే మీరు ఇవ్వాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాల సాగిస్తుంది. శ్రీశైలం డ్యాంకు వరద నీరు పెద్ద ఎత్తున చేరడంతో ఈ ఏడాదిలోని వెలుగొండ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పంపిణీ చేస్తూ ఆ గ్రామాల నుంచి తరలించే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టింది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిస్థాయిలో చెల్లిస్తేనే తాము ఊరు వదిలి వెళ్తామంటూ నిర్వాసితులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్న వారికి నచ్చజెప్పి బయటికి పంపేందుకు ప్రభుత్వం ముమ్మరం ప్రయత్నాల సాగిస్తుంది. నిర్వాసితుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్న ఎట్టి పరిస్థితుల్లో నెలాఖలోపు నీటిని విడుదల చేసి తీరాలన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం ముందుకు సాగుతుంది. అసంపూర్తిగా ఉన్న లైనింగ్, వాల్ పనులను అధికారులు శరవేగంతో పూర్తి చేస్తున్నారు. ఈ క్రమంలోనే రెండో సొరంగం తవ్వేందుకు వినియోగించిన టీబీఎం (టన్నెల్ బోరింగ్ యంత్రం) తొలగింపు పనులు చివరి దశకు చేరుకున్నాయి. టివిఎం విడిభాగాలను పూర్తిస్థాయిలో తొలగించి సొరంగం నుంచి బయటకు తీసుకొచ్చే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 18.89 కిలోమీటర్ల మేర రెండో సొరంగం తవ్వేందుకు ఈ యంత్రంతో 2009లో పనులు ప్రారంభించారు. 11.84 కిలోమీటర్ల మేర తవ్వకం పనులు 2019 వరకు కొనసాగాయి. ఆ తర్వాత యంత్రంలో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో దీంతో పనులు నిలిపివేశారు. ఆ తర్వాత 2వ సొరంగ నిర్మాణ పనులను మాన్యువల్ ద్వారా పూర్తిచేశారు. సొరంగం లో అక్కడక్కడ పెద్ద రంధ్రాలు వేసి మాన్యువల్ ద్వారా సొరంగ నిర్మాణం పనులు పూర్తిచేశారు. ఒకవైపు నిర్వాసితులకు పరిహారం పంపిణీ చేస్తూనే మరోవైపు ప్రాజెక్టు నీటి విడుదలకు ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తుంది. సహజసిద్ధంగా బ్లాస్టింగ్ చేసి కాంక్రీట్ పూతతో మిగతా పనులు చేపట్టారు. ఇవి దాదాపు పూర్తి కాగా, ఈ నెల 22న ట్రయల్ రన్ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సొరంగంలో చిక్కుకుపోయిన టిబిఎం యంత్రం బయటకు తీయడం సవాల్ గా మారింది. 180 మీటర్ల పొడవు,1500 టన్నులకుపైగా బరువు ఉన్న ఈ యంత్రాన్ని బయటకు తీసుకురావాలంటే ముక్కలుగా చేసి తరలించడం తప్ప మరో మార్గం లేదు. ఈ పనిని మే 29న ప్రత్యేక నిపుణులకు అప్పగించారు. వారు యంత్రం వెనుక వైపు నుంచి ఒక్కో భాగాన్ని వెల్డింగ్‌తో తొలగించడం ప్రారంభించారు. అనంతరం ఆ భాగాలను టిప్పర్‌లో బయటకు తీసుకొస్తున్నారు. 90శాతం పనులు పూర్తయ్యాయి. చివరగా టిబిఎంలో ఉండే కట్టర్ హెడ్‌ను తొలగించాల్సి ఉంది. ఇందుకోసం డైమండ్ కటింగ్‌లో నైపుణ్యం ఉన్న కార్మికులను తీసుకొచ్చారు. వారంలోగా పనులన్నీ పూర్తిచేసి నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా అధికారులు ముమ్మర చర్యలు చేపట్టారు. అన్ని పనులు పూర్తి చేసి ఈనెల 22వ తేదీ ప్రాజెక్టు ట్రయల్ రన్‌కు సిద్ధం చేస్తున్నారు. ట్రయల్ రన్ ట్రయల్ రన్ విజయవంతం కావడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా నెలాఖరులోపు పూలు సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయనున్నారు.

## దివ్యాస్త్ర ఎంకె-3 ప్రయోగం సక్సెస్



**లక్నో, ఆగస్టు 16:** ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన రక్షణ రంగ స్టార్టప్ సంస్థ కావా యూఏవీ ప్రైవేట్ సంస్థ రూపొందించిన తదుపరి తరం జెట్ ఇంజిన్ ఆధారిత లాయిటరింగ్ మ్యూనిషన్ దివ్యాస్త్ర ఎంకె3 తొలి విమాన పరీక్ష విజయవంతమైంది. ఆగస్టు 11న ఈ పరీక్ష నిర్వహించినట్లు సంస్థ ఆదివారం ప్రకటించింది. భారత్‌లోనే పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తొలి జెట్ ఇంజిన్ ఆధారిత లాయిటరింగ్ మ్యూనిషన్‌గా డివ్యాస్త్ర ఎంకె3ను కావా యూఏవీ పేర్కొంది. డీజీ ప్రొపల్షన్ అభివృద్ధి చేసిన స్వదేశీ జెట్ ఇంజిన్‌తో ఈ వ్యవస్థను రూపొందించినట్లు తెలిపింది. ప్రాజెక్టు ప్రారంభమైన ఏడాదిలోపే తొలి విమాన పరీక్షను పూర్తి చేసినట్లు వెల్లడించింది. విదేశీ జెట్ ఇంజిన్ లేదా కీలక విదేశీ సబ్‌సిస్టమ్ ఏదీ ఉపయోగించలేదని, పూర్తిగా భారత్‌లోనే తయారు చేసి, భారత్‌లోనే ప్రయోగించినట్లు సంస్థ పేర్కొంది. ఇది ‘ఆత్మనిర్భర్ భారత్’ స్ఫూర్తికి నిదర్శనమని తెలిపింది. తొలి విమాన పరీక్ష విజయవంతం కావడం దేశీయ రక్షణ ఉత్పత్తి రంగంలో కీలక మైలురాయిగా కావా యూఏవీ సహ వ్యవస్థాపకులు అభివర్ణించారు. భారత్ తన సొంత భూభాగంలోనే జెట్ ఇంజిన్‌తో నడిచే ఖచ్చిత దాడి సామర్థ్యం కలిగిన వ్యవస్థను రూపొందించి, ఇంజినీరింగ్ చేసి, విమాన పరీక్ష నిర్వహించగల సామర్థ్యాన్ని ప్రదర్శించిందని వారు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, డీఆర్‌డీవో కూడా మానవరహిత వైమానిక వాహనం (యూఏవీ) నుంచి ప్రయోగించే యుఎల్‌పిజిఎం వి3 ప్రెసిషన్ గైడెడ్ మిసైల్ తుది డెలివరబుల్ కాన్ఫిగరేషన్ అభివృద్ధి పరీక్షలను పూర్తి చేసింది. కర్నూలు సమీపంలోని డీఆర్‌డీవో పరీక్షా కేంద్రంలో గగనతలం నుంచి భూతలానికి, గగనతలం నుంచి గగనతలానికి ప్రయోగించే రెండు విధానాల్లో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఆయుధ వ్యవస్థను నియంత్రించేందుకు సమీకృత గ్రౌండ్ కంట్రోల్ సిస్టమ్‌ను వినియోగించారు. ఆయుధ వ్యవస్థ సిద్ధం చేయడం, ప్రయోగించే ప్రక్రియలను ఆటోమేటిక్‌గా నిర్వహించే అధునాతన సాంకేతికతను జీసీఎస్‌లో పొందుపరిచినట్లు డీఆర్‌డీవో తెలిపింది. యుఎల్‌పిజిఎం వ్యవస్థ అభివృద్ధి, ఉత్పత్తి కోసం డీఆర్‌డీవో హైదరాబాద్‌కు చెందిన భారత్ డైనమిక్స్ లిమిటెడ్, అదానీ డిఫెన్స్ సిస్టమ్స్ అండ్ టెక్నాలజీస్ లిమిటెడ్ సంస్థలతో భాగస్వామ్యం చేసింది. ప్రస్తుత పరీక్షల కోసం బెంగళూరుకు చెందిన న్యూస్పేస్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీస్ అభివృద్ధి చేసిన యూఏవీల్లో ఈ వ్యవస్థను అనుసంధానించారు.

## చిత్తూరు జిల్లా జాతి ఆవులతో ప్రధాని మోడీకి ప్రత్యేక అనుబంధం





**చిత్తూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త:** దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ నిత్యం బిజీగా వుండే నరేంద్రమోడీకి చిత్తూరు జిల్లాకు చెందిన ఆవు జాతులతో ప్రత్యేక అనుబంధం ఏర్పరచుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు ప్రధాని మోడీ స్వయంగా ఇన్‌స్టాగ్రామ్‌లో నెమళ్ళు, ఆవులకు ఆహారం తినిపిస్తున్న దృశ్యాలను పోస్ట్ చేసిన వీడియో ప్రస్తుతం సామాజిక మధ్యమంలో వైరల్ అవుతుంది. దేశ రాజధాని న్యూఢిల్లీలోని లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధాని అధికారిక నివాసం నుండి చిత్తూరు జిల్లాకు చెందిన ఆవులు, నెమళ్ళకు ఆయన ఆహారం వేస్తూ వున్న ఒక పోస్టును ప్రధాని ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేసి తన ఉదయం దినచర్యకు సంబంధించి కొన్ని ఆసక్తికర దృశ్యాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ క్రమంలో ప్రధాని తన అధికారిక నివాసంలో నెమళ్ళు, సూక్ష్మజాతి ఆవులతో గడిపిన క్షణాలను చూపిస్తూ ఒక వీడియో ప్రస్తుతం నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఎర్రకోటలో జరుగుతున్న వేడుకలకు త్వరగా బయలుదేరుతున్నానని ఆ పక్షులు, పశువులు గ్రహించినట్లు వున్నాయని, అందుకే అవి తనను కలవడానికి ముందుగానే వచ్చాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇంకా తన ఉదయం నడక, వ్యాయామంలో భాగంగా నెమళ్ళకు గింజలు తినిపించడం, తన నివాసంలోని సూక్ష్మజాతి ఆవులను ప్రేమగా నిమరడం వంటివి తెలిపారు. ‘ప్రతిరోజు నా స్నేహితులకు ఉదయం ఆహారం అందించడం నా దినచర్య. వీటిలో చిత్తూరు జిల్లాకు చెందిన సూక్ష్మ ఆవులు వుండటం విశేషం. ఈ జాతిని ప్రపంచంలోనే అత్యంత చిన్నవైన, మూపురం కలిగిన పశువుల జాతుల్లో ఒకటిగా గుర్తిస్తారు. ఇది కేవలం 70 నుండి 90 సెంటీమీటర్ల ఎత్తు మాత్రమే వుంటాయి.

## వందేమాతరం ఆపారంటూ సోనియాపై అమిత్‌షా ధ్వజం

### జాతీయ పతాకాన్నే ఎగురవేయని ఆర్ఎస్ఎస్‌పై మీరేం చెపుతారని కాంగ్రెస్ కౌంటర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జాతీయ గీతం వందేమాతరాన్ని కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ మధ్యలోనే ఆపించారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధ్వజ మెత్తారు. జాతీయ గీతాన్ని అవమానించినందుకు కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో అమిత్‌షా మాట్లాడుతూ వందేమాతరం గీతం కొనసాగుతుండగానే దాన్ని ఆపా లని కాంగ్రెస్ అధ్యక్షుడిని సోనియా గాంధీ కోరారని, ఈ ఘటనను అందరూ టీవీలో చూశారని అన్నారు.‘వందేమాతరం గీతాన్ని పూర్తిగా ఆలపించకుండా మధ్యలోనే ఎలా ఆపగలరు కాంగ్రెస్ నేతలు సిగ్గుపడాలి. జాతీయ గీతంతో ముడి పడిన త్యాగాలను ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ మర్చిపోయిందని షా విమర్శించారు.

దేశ స్వాతంత్రం కోసం వేలాది మంది ఉరికంబాలను ఎక్కారని, తూటాలు, లాఠీ దెబ్బలను ఎదుర్కొన్నారని, ఎన్నో సంవత్సరాలు జైళ్లలో గడిపారని ఆయన అన్నారు. కనీసం సిగ్గు మిగిలి ఉంటే బ్యాంకిమ్ చంద్ర చటర్జీకి, దేశ ప్రజలకు చేతులు జోడించి క్షమాపణ చెప్పాలి. సోనియా జీ ప్రజలు మిమ్మల్ని గమనిస్తున్నారు. ఈ దేశ ప్రజలు దీనిని ఎప్పటికీ క్షమించరని అమిత్ షా వ్యాఖ్యానించారు.

**జాతీయ పతాకాన్నే ఎగురవేయని ఆర్ఎస్ఎస్‌పై మీరేం చెపుతారని కాంగ్రెస్ కౌంటర్:**

అమిత్ షా ఆరోపణలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కుర్చీ ఏర్పాటు చేయాలని సోనియా గాంధీ సైగ చేశారని, వందేమాతరం గీతాన్ని ఆపాలని ఆమె సూచించలేదని కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఉదిత్ రాజ్ స్పష్టం చేశారు. ఇది పూర్తిగా అబద్ధాల పుట్ట. సోనియా గాంధీ అలా చేయలేదు. మా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరోగ్యంగా లేరు. ఎక్కువసేపు నిలబడలేరు. అందుకే కార్యక్రమ నిర్వహణకు సంబంధించి సోనియా గాంధీ సైగ చేశారు. వందేమాతరం గీతాన్ని ఆపాలని ఆమె సూచించలేదని ఉదిత్ రాజ్ అన్నారు. బీజేపీకి సైద్ధాంతిక మార్గదర్శక సంస్థగా ఉన్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌పై కూడా ఆయన విమర్శలు గుప్పించారు.

జాతీయ పతాకం విషయంలో ఆర్ఎస్ఎస్ గత వైఖరిని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్ 52 సంవత్సరాల పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేయలేదు. దీనిపై అమిత్ షా ఎప్పుడు క్షమాపణ చెబుతారని ప్రశ్నించారు వారు జాతీయ పతాకాన్ని అంగీకరించలేదు. కాషాయ జెండానే ఉండాలని పట్టుబట్టారు. దీనికి ఎప్పుడు క్షమాపణ చెబుతారని ఉదిత్ రాజ్ ప్రశ్నించారు. ప్రజల దృష్టిని కీలక సమస్యల నుంచి మళ్లించేందుకే బీజేపీ వందేమాతరం అంశాన్ని అనవసర వివాదంగా మారుస్తోందని ఆయన ఆరోపించారు.

**వాజ్‌పేయిని ప్రశంసించిన షా**

చిత్తోర్‌గఢ్ సభలో అమిత్ షా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలను కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ఒత్తిడి ఉన్నప్పటికీ పోఖ్రాన్ అణు పరీక్షలను నిర్వహించేందుకు వాజ్‌పేయి తీసుకున్న ధైర్యమైన నిర్ణయాన్ని ప్రశంసించారు. దేశంలో గ్రామీణ రహదారి అనుసంధానాన్ని మెరుగు పరిచేందుకు జాతీయ రహదారుల ద్వారా ఆయన చేసిన కృషిని గుర్తుచేశారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన ఘనత కూడా వాజ్‌పేయికే దక్కుతుందని షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆ దార్శనికతను మరింత ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో దేశ సరిహద్దులు మరింత సురక్షితంగా మారాయని, మావోయిస్టులను నిర్మూలించడంలో గణనీయమైన పురోగతి సాధించామని అమిత్ షా అన్నారు.

## మీ అభ్యంతరం నన్ను ఎంతో కలచివేసింది

### సోనియాగాంధీకి బంకించంద్ర ఛటర్జీ వారసుడి లేఖ



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో వందే మాతరం గీతాన్ని అవమానించారని ఆరో పిస్తూ పశ్చిమ బెంగాల్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే, ప్రముఖ కవి, రచయిత బంకిమ్‌చంద్ర చటోపాధ్యాయ వారసుడు సుమిత్రో ఛటర్జీ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీకి లేఖ రాశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, దేశ ప్రజలకు, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని నైహాటి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అయిన ఛటర్జీ బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ రచించిన వందే మాతరం పూర్తి గీతాన్ని ఆలపిస్తున్న సమయంలో చోటుచేసుకున్న ఘటనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశం 80వ స్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ, యావత్ దేశం మాతృభూమిని ఆరాధిస్తున్న సమయంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పరిణామం కేవలం విచారకరమైనదే కాకుండా, చారిత్రక తప్పిదాన్ని సిగ్గుచేటుగా పునరావృతం చేసినట్లుగా ఉందని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు వందే మాతరం పూర్తి గీతాన్ని ఆలపిస్తున్న సమయంలో సోనియా గాంధీ ముఖంలో కనిపించిన అసౌకర్యం, అసంతృప్తి, అలాగే గీతాన్ని పదేపదే ఆపేందుకు చేసిన ప్రయత్నాలు తనను తీవ్రంగా బాధించాయని ఛటర్జీ తెలిపారు. భారతీయ పౌరుడిగా, దేశభక్తుడిగా, అన్నింటికంటే ముఖ్యంగా ఋషి బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ కుటుంబానికి ప్రత్యక్ష వారసుడిగా నేను ఈ లేఖను తీవ్ర వేదన, శూన్యత, ఆవేదనతో రాస్తున్నాను” అని ఆయన పేర్కొన్నారు. వందే మాతరానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యాన్ని ప్రస్తావిస్తూ ఛటర్జీ అరవిందుడి వ్యాఖ్యలను ఉటంకించారు. మంత్రం అందించబడింది. ఒక్క రోజులోనే మొత్తం దేశం దేశభక్తి అనే మతంలోకి దీక్ష పొందిందని అరవిందుడు పేర్కొన్నారని తెలిపారు. వందే మాతరం కేవలం ఒక మంత్రం మాత్రమే కాదని, దేశభక్తి అనే భావనకు ప్రతీకగా నిలిచినదని ఆయన వివరించారు.ఈ మంత్రం ఖుదీరాం బోస్ సహా అనేకమంది నిర్భయ విప్లవకారులకు స్ఫూర్తినిచ్చిందని, ఉరికంబాన్ని ఎదుర్కొని ప్రాణత్యాగం చేసేందుకు వారిని ప్రేరేపించిందని ఛటర్జీ అన్నారు.


**NOTICE**

MAHADHAN

In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited brings to you the following Imported & Indigenous 100% Water Soluble Mixture of Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Sr.No. | Particulars / Grade | NPK 14-10-28 |
| --- | --- | --- |
| 1 | Moisture percent by weight, maximum | 0.5 |
| 2 | Total Nitrogen percent by weight, minimum | 14 |
| 3 | Total Phosphorous and water soluble phosphorous (as $P_2O_5$) percent by weight, minimum | 10 |
| 4 | Water Soluble Potassium (as $K_2O$) percent by weight, minimum | 28 |
| 5 | Total Chloride per cent by weight, maximum | 1.5 |
| 6 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 |
| 7 | Sodium (as NaCl) per cent by weight, maximum | 0.5 |
| 8 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 |
| 9 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 |
| 10 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 |

Salient Features:
1. 100% Water Soluble
2. Improves Quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

Packing : Available in 500 gm, 1 Kg, 5 Kg, 10 Kg and 25 Kg Packing.
Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.

Manufactured / Imported & Marketed by -
MAHADHAN AGRITECH LIMITED
Registered Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.
www.mahadhan.co.in


## వాయవ్య బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

# వాయుగుండంగా మారే అవకాశం

- రాష్ట్రంలో రాగల 48గంటల్లో వర్షాలు పడే అవకాశం

**విజయవాడ, ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** వాయవ్య బంగాళాఖాతం,దానిని ఆనుకుని ఉన్న పశ్చిమబెంగాల్, ఉత్తర ఒడిశా తీరప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడింది. ఇది మరింత బలపడి కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది రాబోయే 24 గంటల్లో వాయవ్య దిశగా పయనిస్తూ వాయుగుండంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో వాయవ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంతో పాటు ఉత్తరాంధ్ర తీరప్రాంతాల్లో మంగళవారం వరకు గంటకు 40 నుండి 60 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సముద్రం అలజడిగా ఉండి, అలలు ఎగసిపడే అవకాశం ఉందని మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. ఇప్పటికే వేటకు వెళ్లిన వారు తక్షణమే తీరానికి తిరిగి రావాలని సూచించింది. రానున్న రెండు రోజులు వాతావరణం కింద విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది. సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, పోలవరం, విశాఖ, ఏలూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు.. కురిసే అవకాశం ఉంది. మన్యం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, మార్కాపురం, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలకు అవకాశం ఉందని వెల్లడించింది. మంగళవారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

17-8pg4_17-8pg4.qxd 16/Aug/26 10:27 PM Page 1



వార్త

కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు. కాని నటించే మిత్రుడు శత్రువు కన్నా ప్రమాదకరం.

న- జాన్ గే

## మత్తు వదిలిస్తారా?

గతి తప్పినా, మతి తప్పినా ఏ వాహన చోదకుడైనా వెళ్లేది నేరుగా యమలోకానికే అన్న విషయంలో ఎవరికీ ఏ భిన్నాభిప్రాయమూ ఉండదు. వాహనాలు నడిపేటప్పుడు అది నేల మీదనైనా, గాల్లోనైనా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. ఎంతో మంది ప్రయాణికుల ప్రాణాలు, భవిష్యత్తు వాహన చోదకుల అప్రమత్తత మీదనే ఉంటుంది. వారు ఏ తప్పు చేసినా ప్రయాణికుల ప్రాణాల్లో గాల్లో కలిసిపోతాయి. మాదకద్రవ్యాలు, గంజాయి, మద్యం సేవించిన వారువాహనాలు నడిపినప్పుడు రోడ్డు ప్రమాదాల్లో పడి చనిపోయిన సంఘటనలెన్నెన్నో వింటున్నాము. కుటుంబ జీవనాధారమైన వ్యక్తులు విమాన ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటుంబాల పరిస్థితి దిక్కుతోచదు. థాయ్‌లాండ్‌లోని పుకెట్-ఢిల్లీ ఎయిర్ ఇండియా విమానం గాల్లో ఉండగానే 300 అడుగులు కిందకు పడిపోయిన ఘటనలో 'బ్లాక్ బాక్స్' డేటా చెప్పిన విషయాలు అవలోకిస్తే కొంత ఆశ్చర్యమూ కొంత దిగులు కలుగుతుంది. విమానంలోని మూడు హైడ్రాలిక్ వ్యవస్థలు ఒకేసారి విఫలమవడంతో దాదాపు 4 సెకెన్లతోపాటు ఫ్లైట్ కంట్రోల్స్ పూర్తిగా మొరాయించాయని విమాన తయారీ సంస్థ ఎయిర్‌బస్ తన ప్రాథమిక నివేదికలో వెల్లడించింది. ప్రధానంగా చెప్పుకోవాల్సిన విషయం మరొకటి ఉంది. పైలట్ గంజాయి తీసుకున్నట్లు రెండుసార్లు చేసిన డోపింగ్ పరీక్షలో తేలింది. మాదకద్రవ్యాల ప్రభావంతోనే పైలెట్లు గతి తప్పి విమానాలు ప్రమాదాలకు గురై ఎన్నోప్రాణాలు గాల్లో కలిసిపోయిన సంఘటనలు వింటున్నాము. మత్తు ఎంత ప్రమాదమో అందరికీ తెలిసిందే.ప్రభుత్వాలు అప్రమత్తం చేస్తున్నా, ప్రభుత్వ ఉద్యోగులు, విమాన చోదకులు మాదకద్రవ్యాలు తీసుకోరాదని నిబంధనలున్నా ఎవరూ పాటించడం లేదు. వాటి నిషేధాన్ని అమలు పెట్టాల్సిన అధికారులు కూడా పట్టించుకోరు. ఈభయంకర సత్యాల నేపథ్యంలో ఎయిర్ ఇండియా పైలెట్లకు డోపింగ్ పరీక్షలను తప్పనిసరి చేసింది. ఏ-320 నియోవిమానం హఠాత్తుగా 300 అడుగుల కిందకుపడిపోయి తీవ్ర సంచలనం సృష్టించింది. ప్రయాణికులు ఎంతగానో గాభరాపడ్డారు. ప్రతి విమానంలోనూ ఉన్నట్లే ఈ విమానంలోకూడా 'డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్' సమాచారాన్ని విశ్లేషించిన అనంతరమే పైలెట్ల వ్యవహారశైలి, తీసుకున్న మాదకద్రవ్యాల వివరాలు వెల్లడయ్యాయి. విమానంలోని అసాధారణ పరిస్థితుల వల్లనే విమాన గమనాన్ని ఎత్తును నియంత్రించే ఎలివేటర్లు, అలైరౌన్లు స్పాయిలర్లు నాలుగు సెకన్లపాటు పైలెట్ ప్రమేయం లేకుండా తమంతటతామే కదిలాయని విశ్లేషణలో తేలింది. విమానం రెక్కలుగాల్లో తగినంత లిఫ్ట్ ఇవ్వలేకపోతున్నాయని 'స్టాల్'హెచ్చరికలు వచ్చాయి. ప్రయాణికుల భద్రత, నమ్మకమే ప్రధానంగా ఎయిర్ ఇండియా యాజమాన్యం కఠిన నిర్ణయం తీసుకుంది. ఒక ప్రమాదం జరగడం దాని విశ్లేషణ, పరిణామాలను బట్టి నిర్ణయాలు తీసుకోవడంవల్లన పోయిన ప్రాణాలు తిరిగిరావు. దాదాపు ప్రపంచంలో ఎలాంటి వాహన చోదకతలో లోపాలున్నాయన్న అయినా విమర్శలకు గురికాకుండా ప్రమాదం వాటిల్లకుండా ముందుజాగ్రత్తలతో పైలెట్లకు డోపింగ్ తప్పనిసరి చేయడం ఆహ్వానించదగినదే. ప్రమాదానికి గురైన విమాన ప్రధాన పైలట్ సుదీప్ విశిష్ట్ విచిత్ర వ్యవహారశైలి, తడపాటు, నడవలేక తూలుతున్నవైనాన్ని బట్టి మూత్ర నమూనాల పరీక్ష చేయిస్తే అసలు విషయం బయటపడింది. ఈ విమానం కిందకు దిగేక్రమంలో ప్రయాణికులు తీవ్ర ఒత్తిడికిగురయ్యారు.దాదాపు ప్రయాణికులు కుదుపునకు గురై విమానంపై కప్పునుబలంగా ఢీకొట్టారు. విమానాన్ని నడిపే పైలట్ సరైన మానసికస్థితిలో కానీ శారీరక పటుత్వంతో కానీ లేకుంటే జరిగే ప్రమాదాలకు, దుస్సంఘటనలకు ఆ విమాన సంస్థే బాధ్యత వహించాల్సిందే. విమానాల వర్కింగ్ కండిషన్ బాగుంటేనే అవి సజావుగానడుస్తాయి. తాజాగా ఎయిర్ ఇండియా తీసుకున్న నిర్ణయం వలన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 5వేల మంది పైలెట్లు డోపింగ్ టెస్ట్ చేయించుకోవాల్సి ఉంటుంది. పైలెట్లు, సిబ్బంది డోపింగ్ టెస్ట్‌లో నిషేధిత ఆహార పదార్థాలున్న సంకేతాలు కానీ,ఆనవాళ్లు కానీ కనబడితే, నిర్ధారణ పరీక్షల్లో పాజిటివ్‌గా వస్తే అది ప్రమాదాలను సూచిస్తుంది. ఘటన జరిగినప్పుడే కాస్త హడావుడి.మళ్లీ మామూలే. ముందుగా విమాన భద్రతా లోపం కన్పిస్తే జాగ్రత్తపడేందుకు ఎన్నో అవకాశాలున్నాయి. విమానయాన సంస్థలు యేటాకనీసం10శాతం ఫ్లైట్ క్రూను యాదృచ్ఛికంగా సైకోయాక్టివ్ ప్రమాదాలు పడుతుంటాయి. ఒక పరీక్షల్లో పాజిటివ్ వచ్చినంత మాత్రాన శరీరం రోగగ్రస్థమని అనుకోనక్కర్లేదు. ఈ పరీక్షలను ఒక్క పైలట్‌లకే సబ్ స్టాన్స్‌స్ పరిమితం చేయడం తప్పు.డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఏవియేషన్ నిబంధనల ప్రకారంయేడాదికి 10శాతం మంది పైలట్లకు మాత్రమే యాదృచ్ఛికంగా డ్రగ్స్‌పరీక్షలు నిర్వహిస్తుంటారు. ఆధునిక విమానయాన రంగంలో సిబ్బందిపై విపరీత పనిభారం, సక్రమంగా లేని రోస్టర్ వేళలు,తగినంత విశ్రాంతి దొరక్కపోవడం వంటిఅంశాల్లో వారి మానసిక ఒత్తిడివారి ఆరోగ్యం మీద పడుతోంది. డ్రగ్స్‌వాడకాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించకూడదు. విమానం నడిపే పైలట్ చేతిలో వందలకొద్దీ ప్రాణాలుంటాయి.ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా అంతే సంగతులు.ఎయిర్ ఇండియా వంటి విమానయాన సంస్థలు మరికొన్ని తమ సర్వీసులను నడిపిస్తున్నాయి. ఆ సంస్థలు కూడా తమ పైలట్‌లు ఇటువంటి నిబంధనలు పాటించేటట్లు చూసుకోవాలి. నిన్నమొన్నటి విమాన ప్రమాదం మొదటిది కాకున్నా, ఇలాంటి ప్రమాదం మరొకటి జరుగకుండా అప్రమత్తంగా ఉండాలి.

ప్రతి ఒక్కరూ ఇది చెడు అని చెప్పగలరు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన మిత్రుడు.



స్వామి వివేకానంద

సాధారణంగా ప్రతి వారు 'నాకు' ముక్తి కావాలనుకుంటారు. ఇది సరికాదు. 'నాకు' అనే పదం నుండి విముక్తి కావాలి.



రమణ మహర్షి

## ప్రజావాక్కు



### మానవ వివేచన ముఖ్యం

కృత్రిమ మేధస్సు వేగంగా విస్తరిస్తున్న కొద్దీ ఉద్యోగ ప్రపంచం స్వరూపం కూడా గణనీయంగా మారుతోంది. ఏఐ ఆధారిత కోర్సులకు బిజినెస్ స్కూళ్లు,ఉన్నత విద్యాసంస్థలు ప్రాధాన్యం ఇవ్వడం అవసరమే. అయితే సాంకేతికనైపుణ్యాలకే పరిమితమైతేభవిష్యత్ ఉద్యోగ ప్రపంచాన్ని ఎదుర్కొనే సమగ్ర సామర్థ్యం విద్యార్థుల్లో పెరగదు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ నైపుణ్యాలను పెంపొందించడంపైనే విద్యాసంస్థలు దృష్టి సారించాలి. కమ్యూనికేషన్, బృందంగా పనిచేయడం, విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం, నిర్ణయ సామర్థ్యం వంటి నైపుణ్యాలు ఏఐ విస్తరిస్తున్నా తమ ప్రాధాన్యాన్ని కోల్పోవు. యంత్రం సమాచారాన్ని వేగంగా విశ్లేషించగలదు. కానీ ఆ సమాచారానికి సందర్భాన్ని జోడించడం, దాని విశ్వసనీయతను పరిశీలించడం, నైతిక పరిణామాలను అంచనా వేయడం, తుది నిర్ణయం తీసుకోవడం మానవ వివేచనపైనే ఆధారపడి ఉంటుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల భవనాలు దాదాపుగా ఆధునీకరించబడినవి. ఏప్రభుత్వ కార్యాలయం అయినా మార్పులు చేసేటప్పుడు ప్రధానంగా పారిశుధ్యపు వసతి, నీటి సరఫరా, విద్యుత్ కలిపే చేస్తారు. మరి మహిళలకు ఒకటి వేరేగా వాష్‌రూమ్ ఉంటేనే సిబ్బంది, మహిళ విద్యార్థినీలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది.ఇవి లేనందున కొందరుఅమ్మాయిలు వేరే ప్రైవేట్ పాఠశాలకు వెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు. ఇది అతి సహజమైనది. కొందరు బడి మానివేయడం బాధాకరం. వీరు చెప్పే ధైర్యం లేక అలా చేస్తున్నారు.ఇది చిన్న సమస్య. విద్యాశాఖ ఈ వసతి కూడా లేని పాఠశాలల్లో వాష్‌రమ్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి.

- బి. మేఘనాదం, విశాఖపట్నం

### యూరప్ సంక్షోభం!

నిజానికి మోరాకోలో పేదరికం తగ్గింది అయితే యువకులలో నిరుద్యోగం పెరిగింది.అది ఎంతగా అంటే దేశంలో ఉన్న మొత్తం నిరుద్యోగం కంటే మూడింతలు ఎక్కువ నిరుద్యోగంఉంది.అందుకేకొన్నినివేదికలప్రకారం స్పెయిన్ లోను, గ్రీస్‌లోను ఇటలీలోకి వలసలు పెద్ద మొత్తంలో ఉన్నాయి. అభివృద్ధి అనేది ఉపాధి రహితంగా ఉంది.

-భారత అవినాష్, జనగామ

### పరిశుభ్రత ప్రతి పౌరుడి కర్తవ్యం

నేడు కొందరు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం, ప్లాస్టిక్ సీసాలు,కవర్లు, ఆహార అవశేషాలు రోడ్లపై పడేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. చెత్తను నిర్లక్ష్యం గా పారేయడం వల్ల దుర్వాసన, దోమలు, ఈగలు పెరిగి అనేకవ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది. మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో,మన వీధులు,పార్కులు, బహిరంగ ప్రదేశాలుకూడా అంతేశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది. పరిశుభ్రత ప్రభుత్వ బాధ్యతే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యం కూడా. పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం. ఇతరులకు ఆదర్శంగా నిలుద్దాం.

- ఎన్. కృష్ణ, హైదరాబాద్

### అన్నదాత పట్ల చొరవ చూపాలి

ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక కుదేలవుతున్న రైతన్న కష్టాలువర్ణనాతీతం.అనాది నుంచి కర్షకుడికి అతివృష్టి, అనావృష్టి అవినాభావ సంబంధం అంటే అతిశయోక్తికాదు. అగ్నికిఆజ్యం పోయకుండా కల్తీ విత్తనాలు, ఎరువులు తదితర వ్యవసాయ సంబంధిత వనరులతో మూలిగే నక్కమీదతాటికాయపడినట్లు ఈ యేడాది రుతుపవనాలు ఆలస్యానికి కారణమయిన ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం వల్ల పంటలకు కోలుకోలేని దెబ్బ. మొత్తం దేశం సాగుకు గుదిబండ దాంతోఅప్పుల బాధతో ఆగని ఆత్మహత్యలు. దేశానికి వెన్నెముఖ శ్రామికుడు కళ్లలో మెరుపులు చూసినప్పుడే ప్రజలు సుభిక్షం. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత పట్ల మరింత చొరవ చూపాలి.

- ఆర్. వెంకటేష్, బెంగళూరు

### వినియోగదారుల రక్షణ నైతిక బాధ్యత

వాట్సాప్ ప్రతిపాదించిన యూజర్‌నేమ్ ఫీచర్‌పై దేశవ్యాప్తంగా జరుగుతున్న చర్చ ఒక కీలకఅంశాన్ని వెలుగులోకి తెచ్చింది.వినియోగదారుల సౌలభ్యం ఎంతముఖ్యమో, వారి భద్రత అంతకంటే ముఖ్యమనే విషయాన్ని ఈవివాదం గుర్తు చేస్తోంది. ఫోన్ నంబర్‌కు బదులుగా యూజర్‌నేమ్ ఆధారంగా సంభాషించే అవకాశం కల్పించడం గోప్యతకు మేలు చేసినా, అదే సమయంలో నకిలీగుర్తింపులు, వ్యక్తుల పేర్లను అనుకరించడం,ఆర్థికమోసాలు, సైబర్ నేరాలకు అవకాశం కల్పిస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం భద్రతాపరమైన అంశాలపై వివరణ కోరుతూ జాగ్రత్త

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# యువత వికాసమే అభివృద్ధికి కొలమానం

**యువతుల విషయంలో భద్రత, ప్రయాణ సౌకర్యం, పిల్లల సంరక్షణ, అనువైన పని విధానాలు కల్పించి వారు స్థిరమైన ఆదాయం పొందేపరిస్థితులను సృష్టించాలి. అలాగే గ్రామీణ, చిన్న పట్టణ యువతకు నాణ్యమైన విద్య, ఇంటర్నెట్, గ్రంథాలయాలు అందుబాటులో ఉంచి ఆర్థిక పరిస్థితి అడ్డంకిగా మారకుండా విద్యా రుణాలు, ఉపకార వేతనాలను విస్తరించాలి. 2036 నాటికి యువత జనాభా 34.55 కోట్లకు తగ్గే అవకాశం ఉన్నందున ప్రస్తుత దశలో తీసుకునే నిర్ణయాలు దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతాయి. యువత సంఖ్యను మానవ సామర్థ్యంగా మార్చడానికి విద్య తోపాటు నైపుణ్యం,ఉపాధి, మానసిక ఆరోగ్యం,ఆర్థికభద్రత, మహిళల భాగస్వామ్యం అవసరం. యువతను కేవలం దేశ 'భవిష్యత్తు' అని పిలవడంతో సరిపెట్టకుండా వారు తమ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకునే వాతావరణాన్ని నిర్మించడమే ప్రభుత్వ విధానాల ప్రధాన లక్ష్యం కావాలి.**

డి. జయరాం

నేటి యువత ఆకాంక్షలను కేవలం ఒక ఉద్యోగానికి మాత్రమే పరిమితం చేయడం సరిపోదు. ఆర్థిక స్వావలంబన, స్థిరమైన ఆదాయం, నాణ్యమైన ఉద్యోగం, వ్యక్తిగత స్వేచ్ఛ, నిరంతర అభ్యాసం, పని వ్యక్తిగత జీవితాల మధ్య సమతుల్యత వారి ప్రధాన ప్రాధాన్యతలుగా మారాయి. గ్రామీణ యువతకు స్థిరమైన ఉపాధిమార్గాలు, పట్టణ యువతకు వృత్తిపరమైన పురోగతి, యువతులకు ఆర్థిక స్వాతంత్ర్యంతో పాటు భద్రత, ప్రయాణ సౌకర్యాలు, అనుకూలమైన పని వాతావరణం ప్రధాన అవసరాలుగా కనిపిస్తున్నాయి. జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవడంతో పాటు తమ జీవిత నిర్ణయాలను స్వతంత్రంగా తీసుకునే స్వేచ్ఛను వారుకోరుకుంటున్నారు. 2026 నాటికి భారత దేశంలో 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత జనాభా సుమారు 36.74 కోట్లకు చేరింది. 2021 నాటికి ఈ సంఖ్య 37.14 కోట్లుగా ఉండగా, దేశ జనాభాలో యువత వాటా 27.2 శాతంగా నమోదైంది. 2031 నాటికి ఇది 35.66కోట్లకు,2036 నాటికి 34.55 కోట్లకు తగ్గుతుందని ప్రభుత్వ అంచనాలు చెబుతున్నాయి. ప్రస్తుతం భారత్ వద్ద ఉన్న ఈ భారీ యువ జనాభా ఒక ప్రత్యేకమైన ఆర్థిక అవకాశం. విద్య, నైపుణ్యాలు, ఉపాధి, ఆరోగ్యం, ఆర్థిక భద్రత వంటి అంశాలను సమర్థంగా అనుసంధానించగలిగితేనే ఈ జనాభా ఉత్పాదక శక్తిగా మారుతుంది. ఈ మారిన ఆకాంక్షలకు ఆర్థిక పరిస్థితులు పెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. 2026 డెలాయిట్ సర్వేప్రకారం భారత జెన్ జెడ్ స్పందించిన వారిలో 54 శాతం మంది ఆర్థిక అనిశ్చితి కారణంగా ముఖ్యమైన జీవిత నిర్ణయాలను వాయిదా వేసుకున్నట్లు తెలిపారు. అలాగే 37 శాతం మందికి సొంత ఇల్లు కొనుగోలు చేయడం అందుబాటులో లేక పోగా, 29శాతం మంది ఆర్థిక అసురక్షిత భావనను వ్యక్తం చేశారు.మరో 27శాతం మందికి నిరుద్యోగమే ప్రధానఆందోళనగా మారింది. ఈ గణాంకాలు యువత జీవితంలో ఆర్థిక స్థిరత్వం ఎంత కీలకంగా మారిందో స్పష్టం చేస్తున్నాయి. అందువల్ల నేడు ఉద్యోగ ఎంపికలో వేతనంతో పాటుఉద్యోగ భద్రత, నైపుణ్యాల పెంపు, వ్యక్తిగత సమయానికి ప్రాధాన్యత పెరుగుతోంది. యువత ఆకాంక్షలకు విద్య నుంచి ఉపాధికి జరిగే మార్పు విధానమే కీలకమైన పరీక్షగా నిలుస్తోంది. ఉన్నత విద్య విస్తరిస్తున్నప్పటికీ, విద్యార్థులు పొందుతున్న విద్యకు, ఉద్యోగ మార్కెట్ కోరుతున్న నైపుణ్యాలకు మధ్య అంతరం కొనసాగుతూనే ఉంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ, ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ సంయుక్తంగా రూపొందించిన ఇండియన్ ఎంప్లాయిమెంట్ రిపోర్ట్ 2024 కూడా భారత కార్మిక మార్కెట్‌లో యువత ఉపాధి, నైపుణ్యాలే కీలక అంశాలని తెలిపింది. విద్యార్థులు పట్టా పొందిన వెంటనే ఉద్యోగానికి సిద్ధంగా ఉండేలావిద్యా వ్యవస్థలో మార్పులు రావాల్సిన అవసరం ఉంది.దీనికోసం కళాశాలలు, విశ్వవిద్యాలయాలు పరిశ్రమలు, పరిశోధనా సంస్థలతో అనుసంధానాన్ని పెంచుకోవాలి. ఇంటర్న్‌షిప్‌లు, ఆచరణాత్మక ప్రాజెక్టులు ఉన్నత విద్యలో అనివార్య భాగం కావాలి. నైపుణ్య శిక్షణకు ఇచ్చే ధ్రువీకరణ పత్రాల సంఖ్య కంటే ఉద్యోగ ప్రాప్తి, ఆదాయ పెరుగుదల,వ్యాపార స్థాపన




వంటి ఫలితాల ఆధారంగా ప్రమాణాలను కొలవాలి. కోర్సు ఎంచుకునే ముందే అభ్యర్థులకు మార్కెట్ డిమాండ్‌పై స్పష్టమైన వృత్తి మార్గదర్శకత్వం అందడం వల్ల ఏ రంగంలో అవకాశాలున్నాయో ముందే తెలుస్తుంది.చదువు పూర్తయ్యాక స్థిరమైన ఉద్యోగం కోసం పోటీ పడే యువతకు అవకాశాలు పరిమితంగా కనిపించినప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలపై ఆకర్షణ పెరుగుతుంది. అయితే మొత్తం యువతకు సరిపడా ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యం కావు. కాబట్టి తయారీ, నిర్మాణం, ఆరోగ్యం, పర్యాటకం, రవాణా, ఆధునికవ్యవసాయం, సంరక్షణ సేవలు, డిజిటల్ రంగాల వంటి అధిక ఉపాధి సృష్టించే రంగాలను విస్తరించాలి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రుణాలు, సాంకేతికత సులభంగా అందేలా చూస్తూ, యువ పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సహాయంతో పాటు సరియైన మార్గదర్శకత్వం అందించాలి. అదే సమయంలో ప్రభుత్వ నియామకాలు, పోటీపరీక్షల నిర్వహణలో పారదర్శకత అత్యంత అవసరం. నియామకాల్లో జాప్యం, పరీక్షల నిర్వహణపై అనుమానాలు యువత భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ప్రతి శాఖ ఖాళీలను ముందుగానే ప్రకటించి నిర్ణీత కాలపరిమితిలో నియామక ప్రక్రియ పూర్తిచేయాలి. పరీక్షా విధానంలో సాంకేతిక భద్రతను పెంచి, కష్టపడి చదివే అభ్యర్థికి తన శ్రమకు తగిన న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కల్పించాలి.ఉపాధి పోటీ, విద్యా ఒత్తిడి, ఆర్థిక అనిశ్చితి యువత మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. యునిసెఫ్ ప్రకారం 18-29 సంవత్సరాల యువతలో 7.3 శాతం మంది మానసిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటుండగా, ఎన్‌సీఈఆర్‌టీ సర్వేలో 11శాతం మంది విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు వెల్లడైంది. ప్రతిలక్ష జనాభాకు కేవలం 0.75 మంది మానసిక వైద్యులు మాత్రమే ఉండటం సేవల కొరతను సూచిస్తోంది. అందుకే పాఠశాలలు, కళాశాలల్లో గోప్యతతో కూడిన సలహా కేంద్రాలను ఏర్పాటుచేసి, మానసిక ఆరోగ్య సేవలను సంక్షోభం వచ్చినప్పుడు మాత్రమే కాకుండా ముందస్తు సహాయ వ్యవస్థగా మార్చాలి. మరొకవైపు, కృత్రిమ మేధ ఉపాధి ప్రపంచాన్ని వేగంగా మార్చుతోంది. 2026 డెలాయిట్ సర్వే ప్రకారం భారత జెన్ జెడ్, మిలీనియల్స్‌లో90 శాతానికి పైగా ప్రతిరోజూ ఎఐని ఉపయోగిస్తున్నారు. కేవలం సాంకేతిక వినియోగమే కాకుండా డేటా రక్షణ, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. విద్యా సంస్థలు, పరిశ్రమలు కలిసి నిరంతర నైపుణ్యాభివృద్ధి వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా కొత్త విజ్ఞానాన్ని నేర్చుకునే అవకాశం లభిస్తుంది. యువతుల విషయంలో భద్రత, ప్రయాణ సౌకర్యం, పిల్లల సంరక్షణ, అనువైన పని విధానాలు కల్పించి వారు స్థిరమైన ఆదాయం పొందేపరిస్థితులను సృష్టించాలి. అలాగే గ్రామీణ, చిన్న పట్టణ యువతకు నాణ్యమైన విద్య, ఇంటర్నెట్, గ్రంథాలయాలు అందుబాటులో ఉంచి ఆర్థిక పరిస్థితి అడ్డంకిగా మారకుండా విద్యా రుణాలు, ఉపకార వేతనాలను విస్తరించాలి. 2036 నాటికి యువత జనాభా 34.55 కోట్లకు తగ్గే అవకాశం ఉన్నందున ప్రస్తుత దశలో తీసుకునే నిర్ణయాలు దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతాయి. యువత సంఖ్యను మానవ సామర్థ్యంగా మార్చడానికి విద్యతోపాటు నైపుణ్యం,ఉపాధి, మానసిక ఆరోగ్యం,ఆర్థికభద్రత, మహిళల భాగస్వామ్యం అవసరం. యువతను కేవలం దేశ 'భవిష్యత్తు' అని పిలవడంతో సరిపెట్టకుండా వారు తమ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకునే వాతావరణాన్ని

# డిజిటల్ శబ్దంలో ప్రకృతి స్వరం వినిపిస్తుందా?

ఫిరోజ్ ఖాన్

స్వాతంత్ర్య దినోత్సవ వైభవం ముగిసింది. దేశం సాధించిన విజయాలను గర్వంగా స్మరించుకున్నాం. అయితే ఆ సంబరాల తర్వాత కూడా మన ముందున్న ఒక ప్రశ్నను విస్మరించలేం. అభివృద్ధి ఫలితాలు ప్రతి పౌరుడి దైనందిన జీవితంలో ఎంతవరకు ప్రతిఫలిస్తున్నాయి? స్వతంత్రం అంటే కేవలం విదేశీపాలన నుంచి విముక్తి మాత్రమే కాదు. ప్రతి పౌరుడు ఆరోగ్యకరమైన, సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణంలో జీవించే అవకాశమూ దాని విస్తృత భావనలో భాగమే. ఇది ఏ ప్రభుత్వానికీ, ఏ రాజకీయ పార్టీకీ వ్యతిరేకమైన ప్రశ్న కాదు. అభివృద్ధి, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను ఎలా సాధించాలనే అంశంపై సమాజం చేసుకోవాల్సిన ఆత్మపరిశీలన. భారత రాజ్యాంగంలోని 48ఏ అధికరణం పర్యావరణం, అడవులు,వన్యప్రాణుల పరిరక్షణకు రాష్ట్రం కృషి చేయాలని సూచిస్తే, 51ఏ(జి) అధికరణం ప్రకృతి పట్ల కరుణతో వ్యవహరించడం ప్రతి పౌరుడి కర్తవ్యంగా పేర్కొంటుంది. న్యాయవ్యవస్థ కూడా జీవించేహక్కును ఆరోగ్యకరమైన పర్యావరణంతో అనుసంధానిస్తూ వచ్చిన నేపథ్యంలో, అభివృద్ధిని కేవలం ఆర్థిక గణాంకాలతో కాకుండా పౌరుడు పీల్చే గాలి, తాగే నీరు, పిల్లలు పెరిగే పరిసరాలు, నగరాల్లో పచ్చదనం వంటి అంశాలతోనూ అంచనా వేయాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యంలో రాజకీయ చర్చ అనివార్యం. ఎన్నికలు, విధానాలు, అధికార-ప్రతిపక్ష వాదనలు ప్రజా జీవితంలో సహజమైన భాగాలే. అయితే డిజిటల్ వేదికలపై ఏఅంశం ఎంత వేగంగా వైరల్ అవుతుందో,అదే అంశం ప్రజా చర్చలో ఎంతకాలం నిలుస్తుందో కూడా మారుతోంది.రాజకీయ అంశాలు తక్షణ దృష్టిని ఆకర్షిస్తున్న సమయంలో గాలి, నీరు, అడవులు, వాతావరణ మార్పు, ప్రజారోగ్యం వంటి దీర్ఘకాలిక సమస్యలు వెనుకబడే అవకాశం ఉంది. రాయిటర్స్ ఇన్‌స్టిట్యూట్ డిజిటల్ న్యూస్ రిపోర్ట్ 2026లో భారత్‌కు సంబంధించిన సర్వేలో వార్తలపై విశ్వాసం 39



శాతంగా నమోదైందని, ఆన్‌లైన్‌లో తప్పుడు లేదా తప్పుదారి పట్టించే సమాచారంపై ఆందోళన వ్యక్తం చేసిన వారి వాటా 58శాతంగా ఉందని పేర్కొంది. సామాజిక మాధ్యమాలను పూర్తిగా ప్రతికూలంగా చూడటం కూడా సరైంది కాదు. అవే వేదికలు పర్యావరణ అవగాహన, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, స్థానిక సమస్యలకుప్రజా దృష్టి తీసుకురావడంలో ఉపయోగపడుతున్నాయి. అసలు అవసరం వైరల్ సమాచారాన్ని వెంటనే నిజమని నమ్మడం కాదు. మూలాలను పరిశీలించడం, శాస్త్రీయ ఆధారాలను గౌరవించడం, ధృవీకరించిన సమాచారాన్నే ముందుకు తీసుకెళ్లడం. దేశంలో రహదారులు, పరిశ్రమలు, పట్టణాలు, డిజిటల్ సేవలు విస్తరిస్తున్న కొద్దీ వాటి పర్యావరణ ప్రభావాలను ముందుగానే అంచనా వేసి తగ్గించడం కూడా అవసరం. ప్రపంచ ఆరోగ్యసంస్థ వాయు కాలుష్యాన్నిప్రజారోగ్యానికి ప్రధాన ప్రమాద కారకంగా గుర్తిస్తోంది. సూక్ష్మ కణకాలుష్యం, ముఖ్యంగా పీఎం 2.5, ఆరోగ్యంపై చూపే ప్రభావాలపై ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం ద్వారా నగరాల్లో గాలినాణ్యత మెరుగుదల, కాలుష్య నియంత్రణ, స్థానికస్థాయి కార్యాచరణకు ప్రాధాన్యం ఇస్తోంది. ఇటువంటి కార్యక్రమాల అసలు ఫలితం వాటి అమలు,పర్యవేక్షణ,ప్రజలకు అందుతున్నప్రయోజనాల్లో కనిపించాలి.వాహనాల ఉద్గారాలు,నిర్మాణ ధూళి, రోడ్డు ధూళి, వ్యర్థాల దహనం, పారిశ్రామిక ఉద్గారాలు వంటి కాలుష్య వనరులపై నిరంతర పర్యవేక్షణ అవసరం. అభివృద్ధి ఆగాల్సిన అవసరం లేదు. పర్యావరణ పరిరక్షణను అభివృద్ధికి వ్యతిరేకంగా చూడకుండా, అభివృద్ధి నాణ్యతను నిర్ణయించే ఒక ముఖ్యమైన ప్రమాణంగా చూడాల్సిన సమయం ఇది. దేశాభివృద్ధిని ఇకపై కేవలం జీడీపీ, హైవేలు, భవనాలు,పెట్టుబడుల పరిమాణంతోనే కొలవడం సరిపోదు.అభివృద్ధి మధ్యఒక సాధారణ పౌరుడి జీవన నాణ్యత ఎంత మెరుగుపడిందన్నదీ అంతేముఖ్యమైన ప్రమాణం కావాలి. దేశం ఎంత ఎత్తుకు ఎదిగిందన్నదే కాదు, ఆఎదుగుదల ప్రతిపౌరుడికి ఎంత ఆరోగ్యకరమైన,స్వచ్ఛమైన,జీవితం అందించిందన్నదే నిజమైన ప్రగతికి కొలమానం. •

# సాగునీరు లేక ఎండిపోతున్న కృష్ణా డెల్టా

కె. శ్రీనివాస్

కృష్ణా డెల్టాకు జూన్ 15 నుండి సాగునీరు విడుదల చేస్తామని ప్రకటించడంతో కొద్దిపాటి వర్షాలు, కాలువకు వచ్చిన నీరుతో రైతులు నారుమళ్ళు వేసుకున్నారు.కృష్ణా డెల్టాలో ఇప్పుడు వరి వేయవద్దు అంటూ ప్రచారం చేయడంతో రైతులు, కౌలు రైతులు గందరగోళ స్థితిలోఉన్నారు. కృష్ణా డెల్టా పరిధిలో ఖరీఫ్‌లోనే వరి సాగు చేసే పరిస్థితి ఉంది. సాగునీరు లేక రబీ కాలంలో రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకుంటున్నారు. ఖరీఫ్, రబీ కాలాల్లో ఆరుతడి పంటలు సాగు చేసుకోమని చెప్పడం వలన కృష్ణా డెల్టా రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ఉపాధి లేక వలసలు పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా డెల్టాకు సాగునీటి సమస్యపై దృష్టి సారించి అందుకు తగులు చర్యలు ప్రకటిస్తే రైతులు కాస్త ఊపిరి పీల్చుకుంటారు. పట్టిసీమ, పులిచింతల ద్వారా కృష్ణా డెల్టాకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉంది. ఏలూరు మండలంలో 10వేల ఎకరాలకు పోణంగి పుంత కాలువ ద్వారా గోదావరి జలాలు గోదావరి ఏలూరు కాలువ నుండి అందించవచ్చు. కానీ పోణంగి కాలువకు గోదావరి నీళ్లను విడుదల చేయడం లేదు. అందుకు గోదావరి మెయిన్ కెనాల్ ఆధునీకరించకపోవడం వలన పోణంగి పుంత కాలువకు గోదావరి నీరు అందడం లేదని అధికారులు చెప్తున్నారు. గోదావరి మెయిన్ కెనాల్‌ను ఆధునీకరణ చేయకుండా అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి రైతులను బలి చేస్తున్నారు. పట్టిసీమ కాలువ నీళ్లను కృష్ణా, గోదావరి మెయిన్ కాలువలకు మళ్లించే అవకాశం ఉంది. పట్టిసీమకు గోదావరి నుండి 80టీఎంసీల నీరు తోడుకునే అవకాశం ఉంది. ఇట్లాంటి పరిస్థితుల్లో గోదావరి వరద జలాలను సముద్రం పాలు చేయకుండా కృష్ణా డెల్టా రైతులకు సాగునీరు అందించే పరిస్థితి ఉన్నా పెడచెవిన పెడుతున్నారు. అందుకు తగిన చర్యలు ప్రభుత్వం ఎందుకు తీసుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు పెద్దఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. జలాశయాలు నిండుతున్నాయి. పులిచింతల వద్ద నీటి నిల్వలు ఉన్నాయి. ఎల్‌నినో ప్రభావం తగ్గుతోందని శాస్త్రవేత్తలు చెబుతుంటే అందుకు విరుద్ధంగా ప్రభుత్వం మాట్లాడుతున్నది. వందల టిఎంసిల గోదావరి వరద నీరు సముద్రం పాలు అవుతున్నది. రైతులు, కౌలు రైతులు ఎకరాకు రూ. 10 వేలు నుండి రూ. 15 వేలవరకు పెట్టుబడులు పెట్టి నారుమళ్ళు వేశారు. కొన్నిచోట్ల నాట్లు కూడా వేశారు. ఈ పరిస్థితుల్లో కృష్ణా కెనాల్, గోదావరి ఏలూరు మెయిన్ కెనాల్ రెండు కూడా సమాంతర కాలువలుగా ఉన్నాయి. ఏలూరు పరిధిలోని కృష్ణా డెల్టా ఆయకట్టుకు గోదావరి జలాలు నేరుగా అందించే అవకాశం ఉంది. గతంలో అనేక సందర్భాల్లో కృష్ణాజిల్లా తేలప్రోలు వరకు కృష్ణా డెల్టాకు గోదావరి జలాలను అందించారు. అయితే ఇప్పుడు కృష్ణా, గోదావరి ప్రధాన కాలువలు ఆధునీకరణ జరగకపోవడంతో ఈ కాలువలు శివారు ప్రాంతానికి సాగునీరు వచ్చే పరిస్థితి



కనిపించడం లేదు. ఇందుకు ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ అధికారులదే బాధ్యత. ఇప్పటికైనా మేల్కొని కృష్ణా,గోదావరి ప్రధాన కాలువలను ఆధునీకరణ చేయాలి. ఇరిగేషన్ శాఖ ప్రణాళికా లోపం చాలా స్పష్టంగా కనబడుతున్నది. రైతులు నారుమళ్ళు వేసుకుని, నాట్లు వేసుకునే సమయంలో నీరు ఇవ్వలేమని చేతులెత్తేయడం భావ్యంగా లేదు. ఖరీఫ్, రబీ రెండు పంట కాలాల్లో అపరాలు సాగు చేస్తే పశువులకు మేత దొరకదు. పైగా పనులు దొరికే పరిస్థితి లేక కౌలు రైతులు,వ్యవసాయ కార్మికులు ఉపాధి కోసం వలసలు పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కృష్ణా డెల్టా ఆయకట్టు భూములకు సాగునీరు విడుదల చేయాలని రైతాంగం కోరుతున్నారు. కొన్ని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కృష్ణ డెల్టాకు సాగునీరు అందించే పరిస్థితి ఉంది. ఉదాహరణకు ఏలూరు రూరల్ మండలంలోని కృష్ణా డెల్టా పరిధిలోని 10వేల ఎకరాలకు పోణంగి పుంత కాలువ ద్వారా గోదావరి జలాలు అందించవచ్చు. పట్టిసీమ ఎత్తిపోతలు కాలువ నీళ్లను పెదవేగి మండలం జానం పేట వద్ద తమ్మిలేరులోకి, ఇతర చోట్ల నుండి మళ్లించి కృష్ణా డెల్టా శివారు భూములకు సాగునీరును గతంలో అందించారు. గోదావరి కాలువకు తూర్పు లాకుల వద్ద మోటార్లు పెట్టి నీరు తోడి గోదావరి జలాలు అందించే అవకాశం ఉన్నది. రైతులు, కౌలు రైతులు వేసిన వరి నారు మళ్ళు, నాట్లు ఎండిపోకుండా సాగునీరు అందించి పంటలను కాపాడాలి. ఇప్పటికైనా ప్రభుత్వం తగు ప్రణాళిక రూపొందించి, నిధులు కేటాయించి కృష్ణా, గోదావరిప్రధాన కాలువలను, ఇతర పంట కాలువలను ఆధునీకరణ చేయాలి. సాగునీటి కోసం కృష్ణా డెల్టా రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనేక చోట్ల నిరసనలు తెలియజేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కదలడం లేదు. ఎల్‌నినో ఉంది ప్రత్యామ్నాయ పంటలు వేసుకోమని వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు ప్రచారం చేస్తున్నారు. అదే శాస్త్రవేత్తలు ఎల్‌నినో ప్రభావం తగ్గుతోందని చెబుతున్నారు. మరోవైపు కృష్ణానది లోని జలాశయాలకు పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. కృష్ణా డెల్టా ఆయకట్టు స్థిరీకరణకు పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. అయినా కృష్ణా డెల్టా సాగుకు నీటి కొరత ఎదుర్కోవాల్సిన పరిస్థితులే ఉన్నాయి. లక్ష కోట్లు పెట్టి గోదావరి బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తామని ఆర్భాటంగా ప్రచారం చేస్తున్నారు. ఉట్టికి ఎగురలేని అమ్మ.. ఆకాశానికి ఎగురుతా అన్నట్లుగా మన పాలకుల మాటలు ఉన్నాయి. కాలువల్లో గుర్రపు డెక్క, తూడు, కర్ర నాచు తొలగించలేని ప్రభుత్వాలు లక్షల కోట్లతో కొత్త సాగు నీటి ప్రాజెక్టులు నిర్మాణం చేస్తామని చెప్పడం ఇవి ప్రజలను మభ్యపెట్టడం తప్ప మరొకటి కాదు. కళ్ళ ఎదుట ఉన్న పంట కాలువల్లో నీరు పారడం లేదు కానీ, ఎక్కడికో నీళ్ల ఇస్తాం.. సస్యశ్యామల చేస్తాం.. అని చెబుతుంటే ఇది రైతులకు అర్థం కాదని ప్రభుత్వాలు భావించడం వారి అవివేకం అవుతుంది. కృష్ణా డెల్టా సాగు నీటి హక్కులను కూడా కాపాడలేకపోతున్నారు. పార్టీలకు అతీతంగా రైతులు తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా డెల్టా రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్ పరిణామాలు మరో విధంగా ఉంటాయి. అందుకు పాలకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పని పరిస్థితులు ఏర్పడతాయి. ఇప్పటికైనా కృష్ణా డెల్టా రైతుల గోడు వినాలి. సాగునీటి సమస్యలు పరిష్కరించాలి. కృష్ణా డెల్టా ఎడారిగా మారకుండా సాగునీటి కోసం కృష్ణా డెల్టా

MN 5 PAGE-GNT :MN 5 PAGE-GNT 01/01/2001 09:54 Page 1



గుంటూరు వార్త

## శిథిలావస్థలో వెన్నముద్దల వేణుగోపాలస్వామి

# ఆలయ ధ్వజస్తంభం



**యడ్లపాడు, అగస్టు 16, ప్రభాతవార్త :** చారిత్రక ప్రాశస్త్యం కలిగిన వెన్నముద్దల వేణుగోపాలస్వామి దేవాలయంలో ధ్వజస్తంభం శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలిపోతుందోనన్న ఆందోళన భక్తులు, గ్రామస్తుల్లో నెలకొంది. ఏళ్ల తరబడి పునరుద్ధరణకు నోచుకోకపోవడంతో ధ్వజస్తంభం పూర్తిగా బలహీనపడింది. ధ్వజస్తంభాన్ని పునర్ని ర్మించేందుకు దేవాదాయ శాఖ, గ్రామస్తులు సిద్ధంగా ఉన్నప్పటికీ పురావస్తు శాఖ (ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్) నుంచి అవసరమైన అనుమతులు రాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని స్థానికులు చెబుతున్నారు. చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఆలయం కావడంతో పునర్నిర్మాణ పనులకు పురావస్తు శాఖ అనుమతులు తప్పనిసరి కావడంతో అధికారులు కూడా నిబంధనల మేరకు ముందుకు వెళ్లాల్సి న పరిస్థితి నెలకొంది. వెన్న ముద్దల వేణుగోపాలస్వామిని దర్శించుకునేందుకు నిత్యం సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో శిథిలావస్థకు చేరిన ధ్వజస్తంభం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దలు, పురావస్తు శాఖ అధికారులు ఆలయ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే స్థల పరిశీలన చేసి, అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని గ్రామ పెద్దలు, భక్తులు కోరుతున్నారు. ధ్వజస్తంభం కూలిపోయే పరిస్థితి రాకముందే పునరుద్ధరణ పనులు చేపట్టి ఆలయ చారిత్రక వైభవాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అసత్య ప్రచారాల పై న్యాయపోరాటం చేస్తాం

**-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**



పొన్నూరు, ఆగస్టు 16,ప్రభాతవార్త: ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారాలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు హానికరమని, అసత్య ప్రచారాలు చేసేవారిపై న్యాయపోరాటం చేస్తామని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అంబటి మురళీకృష్ణతో పాటు సంబంధిత మీడియా సంస్థలపై గుంటూరు న్యాస్థానంలో పరువు నష్టం(డిఫమేషన్)సివిల్ కేసు(ఓ.ఎస్.నెం.192/2026)దాఖలు చేశారు. ఉద్దేశపూర్వకంగా అసత్య ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రచారం చేసిన వారిపై న్యాయపోరాటం చేసేందుకు శ్రీకారం చుట్టారు. వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలను చట్టపరంగా ఎదుర్కొంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వాస్తవాలు, ఆధారాలపై మాత్రమే రాజకీయాలు జరగాలని, నిరాధార ఆరోపణలు చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సుగాలి కాలనీలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

### స్థల వివాదంతో కర్రలతో పరస్పర దాడులు.. ఒకరు మృతి



**సత్తెనపల్లి (ఆగస్టు 16, ప్రభాతవార్త):** సత్తెనపల్లి పట్టణంలోని సుగాలి కాలనీలో స్థల వివాదం నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రెండు వర్గాలకు చెందిన వారు కర్రలతో పరస్పరం దాడులకు పాల్పడినట్లు సమాచారం. ఈ ఘర్షణలో తీవ్రంగా గాయపడిన చిన్న బాలాజీ నాయక్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలిసింది. మరో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ

### ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడ,ఎమ్మెల్యే శిరీష



**తెనాలి ఆగస్ట్16(ప్రభాతవార్త):** సర్దార్ గౌతు లచ్చన్న జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని బడుగు బలహీన వర్గాల కోసం జీవితాంతం పాటుపడిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు పేర్కొన్నారు. ఆదివారం తెనాలి పట్టణంలో తెనాలి పై ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమరయోధుడు మాజీ మంత్రి స్వర్గీయ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు మరియు గౌతు లచ్చన్న మనవరాలు పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష పాల్గొన్నారు. సభకు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు అధ్యక్షత వహించారు. అదేవిధంగా గౌరవ అతిథులుగా స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్ర సమరయోధునిక రాష్ట్ర మంత్రిగా బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారబోసిన వ్యక్తిగా ప్రజల్లో విశిష్ట స్థానం సంపాదించుకున్నారని ఆయన అడుగుజాడల్లో నడవడమే నేటి యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, సర్దార్ గౌతు లచ్చన్న బీసీ హక్కుల కోసం ఎడలేని పోరాటం చేశారని ముఖ్యంగా భారతదేశంలో సర్దార్ అనే బిరుదును వల్లభాయ్ పటేల్ తరువాత గౌతు లచ్చన్నకే దక్కిందని అలాంటి మహనీయుడు విగ్రహాన్ని మన ప్రాంతంలో ప్రతిష్టించటం మనందరికీ గర్వకారణమని అంతేకాకుండా స్వర్గీయ గౌతు లచ్చన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ కి బాగా సన్నిహితులని రాష్ట్ర మంత్రిగా సర్దార్ గౌతు లచ్చన్న బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గము నుండి కాకుండా పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున సర్దార్ గౌతు లచ్చన్న అభిమానులు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జూనియర్ వైద్యుల మూడో దశ ఆందోళనకు శ్రీకారం

**గుంటూరు మెడికల్,ఆగస్టు 16,ప్రభాత వార్త )**

జూనియర్ వైద్యుల జీతభత్యాల సవరణను అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యుల సంఘం చేపట్టిన దశలవారీ ఆందోళన మూడో దశకు చేరుకుంది. ప్రభుత్వం నుంచి ఆగస్టు 15 సాయంత్రం 5 గంటలలోగా సంతృప్తికరమైన లిఖితపూర్వక హామీ లేదా నిర్ణయం వెలువడుతుందని ఆశించినప్పటికీ, నిర్దేశిత గడువులోగా స్పష్టమైన హామీ రాకపోవడంతో ఆగస్టు 17 నుంచి మూడో దశ ఆందోళన ప్రారంభిస్తున్నట్లు సంఘం ప్రకటించింది.

ఇప్పటివరకు చేపట్టిన దశల్లో అత్యవసర వైద్య సేవలు, అత్యవసర చికిత్స



విభాగ సేవలను కొనసాగిస్తూ, అత్యవసరం కాని వైద్య సేవలను మాత్రమే దశలవారీగా నిలిపివేసినట్లు సంఘం తెలిపింది. ప్రభుత్వానికి సమస్య పరిష్కరించేందుకు తగిన సమయం ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ విధానాన్ని అనుసరించినట్లు పేర్కొంది.

**అత్యవసర సేవలు సైతం నిలిపివేత**

ఆగస్టు 17 నుంచి అత్యవసరం కాని వైద్య సేవల నిలిపివేత కొనసాగడంతో

**నేటి నుంచి అత్యవసర వైద్య సేవలు నిలిపివేత..**

**జీతభత్యాల సవరణపై స్పష్టమైన లిఖితపూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్.**

పాటు, ఆందోళనలో పాల్గొంటున్న జూనియర్ వైద్యులు అత్యవసర వైద్య సేవలను కూడా ఉపసంహరించుకోనున్నట్లు సంఘం ప్రకటించింది. అంతర్గత వైద్యులు, జూనియర్ వైద్యులు, ఉన్నత వైద్య విభాగాల శిక్షణ వైద్యులు, జిల్లా వైద్య శిక్షణలో ఉన్న వైద్యులు, సీనియర్ వైద్యులు తదితరులు ఆందోళనలో భాగస్వాములు కానున్నట్లు తెలిపింది.

**స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్**

జీతభత్యాల సవరణపై గత అనేక నెలలుగా అధికారులకు పలుమార్లు లిఖితపూర్వకంగా విజ్ఞప్తులు, ప్రతినిధిత్వాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన, లిఖితపూర్వకమైన, కాలపరిమితితో కూడిన నిర్ణయం వెలువడలేదని ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యుల సంఘం పేర్కొంది. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని జీతభత్యాల సవరణపై స్పష్టమైన, లిఖితపూర్వక, కాలపరిమితితో కూడిన హామీ లేదా నిర్ణయం ఇవ్వాలని కోరింది.

ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి ముందుకు వస్తే, రోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాత్మక చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని సంఘం స్పష్టం చేసింది. ఆందోళన కారణంగా ప్రజలకు, రోగులకు కలగబోయే అసౌకర్యంపై తమకు అవగాహన ఉందని, అయితే సమస్య మరింత తీవ్రం కాకుండా చూడాల్సి న బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని పేర్కొంది. జీతభత్యాల సవరణపై ప్రభుత్వం తక్షణమే సంతృప్తికరమైన లిఖితపూర్వక నిర్ణయం తీసుకుని, వైద్య సేవలు సాధారణ స్థితికి తిరిగి వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యుల సంఘం విజ్ఞప్తి చేసింది.

## నాడు చైనా.. నేడు శ్రీలంక..భవిష్యత్‌లోఎవరు..

- గుంటూరు మిర్చి ఎగుమతులకు నాణ్యత పరీక్షల సవాల్
- పురుగుమందుల అవశేషాల తర్వాత తేమ, అఫ్లోటాక్సిన్‌పై అభ్యంతరాలు
- వరుసగా విదేశీ మార్కెట్లలో తిరస్కరణలతో ఎగుమతిదారుల్లో ఆందోళన..

**గుంటూరు మెడికల్, ఆగస్టు16,(ప్రభాతవార్త):** గుంటూరు మిర్చికి అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న పేరు ప్రతిష్ఠకు నాణ్యతా ప్రమాణాలే ఇప్పుడు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయా? ఒకవైపు చైనా నుంచి పురుగుమందుల అవశేషాలపై అభ్యంతరాలు వ్యక్తమై మిర్చి సరుకులు తిరస్కరణకు గురైన ఘటన మరువకముందే.. తాజాగా శ్రీలంకకు వెళ్లిన గుంటూరు మిర్చి సరుకుల విషయంలోనూ నాణ్యతపై అభ్యంతరాలు వ్యక్తమైనట్లు వెలువడుతున్న సమాచారం మిర్చి ఎగుమతి వర్గాల్లో కలకలం రేపుతోంది.

గుంటూరు నుంచి చైనాకు ఇటీవల పంపిన మిర్చి సరుకుల్లో అనుమతించిన పరిమితికి మించి పురుగుమందుల అవశేషాలు ఉన్నట్లు అక్కడి అధికారులు గుర్తించి మూడు సరుకులను తిరస్కరించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ఎగుమతిదారులు, మిర్చి రంగం ప్రతినిధులు ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసి నాణ్యతా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.



ఇదిలా ఉండగానే శ్రీలంకకు గుంటూరు నుంచి వెళ్లిన మిర్చి సరుకుల్లో అధిక తేమ, అఫ్లోటాక్సిన్ సమస్యలను అక్కడి అధికారులు గుర్తించినట్లు సమాచారం. తేమ ఎక్కువగా ఉండటం వల్ల నిల్వ సమయంలో బూజు ఏర్పడి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉండటంతో కొన్ని సరుకులపై అభ్యంతరాలు వ్యక్తమైనట్లు తెలుస్తోంది. అయితే శ్రీలంకలో ఎన్ని సరుకులు తిరస్కరణకు గురయ్యాయి, వాటిలో నాణ్యతా పరీక్షల్లో నమోదైన ఖచ్చితమైన పరిమాణాలు ఏమిటన్నది అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

**శ్రీలంకలోనూ కఠిన ప్రమాణాలు...**

శ్రీలంకలో మొత్తం మిరపకాయలకు సంబంధించిన నాణ్యతా ప్రమాణాలు కఠినంగానే ఉన్నాయి. మిరపకాయల్లో తేమ 11 శాతానికి మించకూడదని, అఫ్లోటాక్సిన్ బి1 కిలోకు 5 మైక్రోగ్రాములు, మొత్తం అఫ్లోటాక్సిన్లు కిలోకు 10 మైక్రోగ్రాములకు మించకూడదని అక్కడి ప్రమాణాలు స్పష్టం చేస్తున్నాయి.

దీంతో ఎగుమతికి ముందు మిర్చి నాణ్యతను పూర్తిస్థాయిలో పరీక్షించడం అత్యంత కీలకంగా మారింది. ముఖ్యంగా కోత అనంతరం ఎండబెట్టడం, గోదాముల్లో నిల్వ చేయడం, ప్యాకింగ్, రవాణా సమయంలో తేమ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి న అవసరం ఉంది.

**నాణ్యతలో చిన్న లోపం..మార్కెట్‌లో భారీ దెబ్బ..**

గుంటూరు మిర్చికి దేశీయంగానే కాకుండా విదేశీ మార్కెట్లలోనూ ప్రత్యేక గుర్తింపు ఉంది. గుంటూరు ప్రాంతం మిర్చి ఉత్పత్తి, వ్యాపారానికి ప్రధాన కేంద్రంగా కొనసాగుతోంది. గుంటూరు సన్నం మిర్చికి భౌగోళిక గుర్తింపు కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ దేశ మిర్చి ఉత్పత్తిలో కీలక వాటా కలిగి ఉండగా, గుంటూరు మార్కెట్ అంతర్జాతీయ ధరలపై కూడా ప్రభావం చూపుతోంది.

గుంటూరు మిర్చికి దేశీయంగానే కాకుండా విదేశీ మార్కెట్లలోనూ ప్రత్యేక గుర్తింపు ఉంది. గుంటూరు ప్రాంతం మిర్చి ఉత్పత్తి, వ్యాపారానికి ప్రధాన కేంద్రంగా కొనసాగుతోంది. గుంటూరు సన్నం మిర్చికి భౌగోళిక గుర్తింపు కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ దేశ మిర్చి ఉత్పత్తిలో కీలక వాటా కలిగి ఉండగా, గుంటూరు మార్కెట్ అంతర్జాతీయ ధరలపై కూడా ప్రభావం చూపుతోంది.

ఇలాంటి పరిస్థితుల్లో ఒకటి రెండు సరుకుల్లో నాణ్యతా లోపాలు గుర్తించినా.. దాని ప్రభావం మొత్తం ప్రాంతం నుంచి జరిగే ఎగుమతులపై పడే అవకాశం ఉంది. విదేశీ కొనుగోలుదారుల్లో గుంటూరు మిర్చిపై నమ్మకం దెబ్బతింటే భవిష్యత్తులో అదనపు పరీక్షలు, ఆలస్యాలు, వ్యయాలు పెరగడంతో పాటు ధరలపైనా ప్రభావం పడే ప్రమాదం ఉందని ఎగుమతి వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**రైతు నుంచి ఎగుమతి వరకు నాణ్యతా గొలుసు..**

మిర్చి నాణ్యత కేవలం ఎగుమతిదారుడి బాధ్యతతో పూర్తయ్యే అంశం కాదు. పొలంలో పురుగుమందుల వినియోగం నుంచి కోత, ఎండబెట్టడం, నిల్వ, రవాణా, గోదాములు, ఎగుమతికి ముందు నమూనా పరీక్షల వరకు ప్రతి దశలోనూ నాణ్యతను కాపాడాల్సి ఉంటుంది. ఇటీవల చైనా నుంచి వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో ప్రమాదకర పురుగుమందుల వినియోగాన్ని నియంత్రించడంతో పాటు రైతులకు అవగాహన కల్పించాలని మిర్చి ఎగుమతిదారుల సంఘాలు ప్రభుత్వాన్ని కోరిన విషయం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఇప్పటికైనా మేల్కొనాల్సిందే..**

గుంటూరు మిర్చి పేరు అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత బలపడాలంటే నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ లేకుండా వ్యవస్థను పటిష్టం చేయాల్సి న అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎగుమతికి సిద్ధం చేసిన ప్రతి సరుకును ముందుగానే నాణ్యతా పరీక్షలకు లోబరచడం, తేమను శాస్త్రీయ పద్ధతుల్లో నియంత్రించడం, పురుగుమందుల అవశేషాలపై క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించడం, రైతులకు సురక్షిత సాగుపై అవగాహన కల్పించడం అత్యవసరంగా మారింది.

## యువత క్రీడలపట్ల మక్కువ పెంచుకోవాలి : ఎంపి లావు కృష్ణదేవరాయలు

**గుంటూరు మెడికల్ ,ఆగస్ట్ 16(ప్రభాతవార్త) :** ప్రస్తుత సామాజంలో యువత సెల్ ఫోన్ మరియు చెడు వ్యసనాలకు బానిసలుగా మారకూడదని, చదువులతోపాటు క్రీడలపట్ల మక్కువ పెంచుకోవాలని నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు, స్వతంత్ర దినోత్స వం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో రెండురోజులుగా అజాది బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ఉత్కంఠ భరితంగా జరిగాయి , ఉమ్మడి గుంటూరు, కృష్ణ జిల్లాల నుండి రెండు వందలమంది క్రీడాకారులు పాల్గొనడం విశేషం అన్నారు, ముందుగా స్థానిక ఎంఎల్ ఏ గల్లా మాధవి మరియు ఈస్ట్ ఎంఎల్ ఏ నసీర్ అహ్మద్ లు హాజరై పోటీలను పర్యవేక్షించారు, క్రీడాకులకు అభినందనలు తెలిపారు, చిన్నారుల పోటీలు ఆకట్టుకున్నాయి, క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు, ఫైనల్ మ్యాచ్ ను ఎంపి తోపాటు మాజీ ఎంఎల్సీ రాయపాటి శ్రీనివాస్, కిట్స్ కాలేజీ చైర్మన్ కోయ సుబ్బారావు లతోపాటు దాతలు హాజరై తిలకించి విజేతలను అభినందించారు, అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు పోటీల నిర్వాహుకులు కొణిదె గోపి, రఫీ లు ప్రత్యక మెమెంటోలు



అందజేశారు, కార్యక్రమంలో స్టేడియం కార్యదర్శి వజ్జా రామకృష్ణ, సంపత్ కుమార్, మురళి చౌదరి, వేణు బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్ వేణు, బండారు రాము, కోటి, జాన్ బాబు, శివప్రసాద్, జోసఫ్, వాసు, నాగమల్లేశ్వరావు


## ఏడు సవర్ల బంగారు ఆభరణాలు చోరీ

**పొన్నూరు, ఆగస్టు 16,ప్రభాతవార్త:** పట్టణ పరిధి విద్యానగర్‌లోని ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బంగారు ఆభరణాలను ఛోరీ చేసిన సంఘనట వెలుగులోకి వచ్చింది. అర్బన్ అర్బన్ సిఐ రేవు శ్రీనివాస కిషోర్ కుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆరోవార్డు, విద్యానగర్, లక్ష్మీ థియేటర్ వెనుక నివాసం ఉంటున్న ఆలపాటి వెంకట శ్రీనివాసరావు ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఏడు సవర్ల బంగారు ఆభరణాలు దోచుకెళ్ళారు. ఈ విషయాన్ని గుర్తించిన ఆలపాటి వెంకట శ్రీనివాసరావు అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న అర్బన్ ఎస్సై బలగాని జగన్మోహనరావు, అర్బన్ సిఐ రేవు శ్రీనివాస కిషోర్ కుమార్‌లు సంఘటనా స్థలానికి వచ్చి వివరాలను సేకరించారు. ఇంటి వెనుక నుంచి బెడ్ రూమ్‌లోకి ప్రవేశించిన గుర్తు తెలియని వ్యక్తులు అక్కడే కబ్‌బోర్డులో ఉన్న తాళాలను తీసుకొని ఛోరీకి పాల్పడినట్లు చెప్పారు. అదేవిధంగా ఇంకో ఇంట్లో కూడా ఛోరీకి ప్రయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. క్లూస్‌టీము



సభ్యులను రప్పించి వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. అర్బన్ సిఐ కిషోర్‌కుమార్ పర్యవేక్షణలో ఎస్సై బలగాని జగన్మోహనరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంఎస్ఎస్ భవన్‌లో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు



**మంగళగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త** మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్‌లో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమాన్ని మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతు లచ్చన్న చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ గౌతు లచ్చన్న బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే లచ్చన్నకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమం లో గుంటూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు దామర్ల రాజు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఆకురాతి నాగేంద్రం, కారంపూడి అంకమ్మరావు, గోవాడ దుర్గారావు, జొన్నాదుల బాలకృష్ణ, జగ్గారపు రాము, కట్టేపోగు ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ గౌతు లచ్చన్నకు తెదేపా బీసీ నేతల నివాళి

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 16(ప్రభాతవార్త):** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి, దివంగత సర్దార్ గౌతు లచ్చన్న 117 వ



జయంతి సందర్భంగా, తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచనలతో, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు పణిదపు దుర్గా నేతృత్వంలో, సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులు పణిదపు దుర్గా మాట్లాడుతూ, సర్దార్ గౌతు లచ్చన్న శ్రీకాకుళం జిల్లా పలాస లో జన్మించి చిన్నతనం నుండి స్వతంత్ర భావాలు కలిగి, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారని, దేశానికి స్వాతంత్రం ముందు నుండి తదనంతరం స్వతంత్రం వచ్చిన తరువాత కూడా ప్రజాసేవలో ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని ధారపోసారని తదనంతర కాలంలో రాజకీయాలలో ప్రజాసేవకునిగా మాజీ మంత్రిగా సుదీర్ఘకాలం పని చేశారని ప్రత్యేకంగా బీసీల గొంతుకగా సర్దార్ గౌతు లచ్చన్న ని పేర్కొనవచ్చని అంతేకాకుండా భారతదేశంలో సర్దార్ అనే బిరుదు వల్లభాయ్ పటేల్ తరువాత గౌతు లచ్చన్నకే వరించిందన్నారు. అంతేకాకుండా బీసీలకు రాజ్యాధికారం రావాలన్నదే సర్దార్ గౌతు లచ్చన్న ఆశయమని ఈ సందర్భంగా నేటి తరానికి ఆయన ఆదర్శాలను ఆయన భావాలను తెలియజేయాల్సి న అవసరం ఉందని అదే విధంగా సర్దార్ గౌతు లచ్చన్న కి ఆశయాలకు తగ్గట్టుగా బిసి ఇలా అందరూ రాజకీయంగా చైతన్యవంతులవటమే సర్దార్ గౌతు లచ్చన్న కి మనమిచ్చే నివాళులు అని పణిదపు దుర్గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ కుద్దూస్, జొన్నాదుల మహేష్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మేశ్రావు, సిహెచ్. ఆంజనేయులు, నందం లక్ష్మి, జగడగుంటపాలెం పార్టీ అధ్యక్షుడు రవి, మైనార్టీ అధ్యక్షుడు షేక్ సుభాని, శ్రీరాం సుభాష్ బాబు, పోతర్లంక చైతన్య, భాగ్యరాజ్, సంగమేశ్వర రావు, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## బేతపూడిలో మహిళ,బాలిక అనుమానాస్పద మృతి!

**మంగళగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** మంగళగిరి మండలం బేతపూడి బాపూజీనగర్‌లో ప్రత్తిపాటి దుర్గాదేవి (45), ఆమె మరిది కుమార్తె ప్రత్తిపాటి సుమ అలియాస్ స్వెట్లీ (7) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. సమాచారం అందుకున్న మంగళగిరి





రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీయించి దర్యాప్తు చేపట్టారు. వీరి ఇరువురు మృతికి గల కారణాలు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ముప్పాళ్లలో ఎస్సీ కాలనీలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

**సత్తెనపల్లి (ఆగస్టు 16, ప్రభాతవార్త):** సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ల ఎస్సీ కాలనీలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పాత కక్షల నేపథ్యంలో కత్తులు, కర్రలతో పరస్పరం దాడులకు పాల్పడినట్లు సమాచారం. రెండు రోజుల క్రితం సోషల్ మీడియా గ్రూపులో ఇరువర్గాలకు చెందిన వారు పరస్పరం విమర్శలు చేసుకున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య వివాదం తలెత్తి ఘర్షణకు దారితీసినట్లు సమాచారం. ఈ ఘటనలో ఇరువర్గాలకు చెందిన ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

**మౌలిక వసతులు కల్పించడంలో నిరక్ష్యం**




**కారంపూడిఆగస్టు16 ప్రభాతవార్త** కారంపూ డిమండలంలోని పెద్ద కొదమగుండ్ల గ్రామప ంచాయతీ పరిధిలోని బ్రహ్మానాయుడు కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో త్రాగు నీటి కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుత ున్నారు. పాఠశాలలో ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకు సుమారు 50 మంది విద్యా ర్థుల వరకు ఉన్నారు. త్రాగునీరు లేక విద్యా ర్థులు అవస్థలు పడుతున్నారు. మీరు తాగేందుకు బయట నుండి నీళ్లు తీసుకొని వచ్చే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకా న్ని ఏర్పాటుచేసిన త్రాగేందుకు నీళ్లు కల్పిం చడం లేదని పలు విద్యార్థులు వాపోత ున్నారు. బాలికల కోసం సరైన మరుగుదొడ్లు కూడా లేక అవస్థలు పడుతున్నారని తెలిపా రు. పాఠశాలకు వెళ్లేందుకు సరైన రోడ్ల సౌకర్ యం కూడా లేవని, చిన్నపాటి వర్షం కురిస్తే రోడ్డు బుడగమయంగా మారుతుందని ఈ విషయంపై గ్రామపంచాయతీ అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు. విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకొని పాఠశాల లో నూతన బోర్ ఏర్పాటు చేసి , మూలిక వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ప్రజాస్వామ్యంలో దాడులు సరైన విధానం కాదు..

**న్యాయవాది గద్దల చినకోటయ్యను పరామర్శించిన**

**పలువురు నాయకులు, న్యాయవాదులు**



**సత్తెనపల్లిటౌన్ ఆగస్టు16 ప్రభాతవార్త** :ప్రజాస్వామ్యంలో దాడులు, ప్రతిదాడులు ఎంతమాత్రం సరైన విధానం కాదని, న్యాయవాది గద్దల చిన్న కోటేశ్వరరావు (చినకోటయ్య)పై దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు న్యాయవాదులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ముప్పాళ్ల గ్రామానికి చెందిన న్యాయవాది, సత్తెనపల్లి బార్ అసోసియేషన్ సభ్యుడైన చినకోటయ్యపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న నాయకులు, ఆదివారం సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న చినకోటయ్యను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరికైనా అభిప్రాయ భేదాలు, రాజకీయ విభేదాలు లేదా వ్యక్తిగత వివాదాలు ఉంటే చట్టపరమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలి తప్ప దాడులకు దిగడం సరికాదన్నారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని, న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించడమే సరైన మార్గమని స్పష్టం చేశారు. ఈ దాడి ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితుడికి తగిన న్యాయం చేయాలని కోరారు. చినకోటయ్యను పరామర్శించిన వారిలో లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి జ్యాన్ రాజ్ పాల్, మాదంశెట్టి వేదాద్రి తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు



**రాజుపాలెం, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో కొలువై ఉన్న పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు రెండో రోజు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం ఉదయం 5 గంటలకు స్వామివారికి నిత్యారాధన, ధ్వజారోహణ, అగ్నిప్రతిష్ఠ, యాగశాల ప్రవేశం, నిత్య పూర్ణాహుతి తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించా రు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం 4 గంటలకు మొక్కపాడు ఓంకార్ మాస్టారు బృందం ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శన నిర్వహించగా, రాత్రి 8 గంటలకు నర్తనశాల్ల కీచక వధ పూర్తి పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించనున్నారు. ఈ ఐదు రోజులపాటు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ ధర్మకర్త పొత్తూరి వెంకట రమసుబ్బారావు దంపతులు కోరారు.

# విద్యాభివృద్ధికి దాతల తోడ్పాటు అభినందనీయం



**పెదకూరపాడు ఆగస్టు 16 (ప్రభాతవార్త):** పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు... 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు... విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలని ఉపాధ్యాయులు తరగతి గదుల్లో స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలను విసదీకరించేలా లఘు చిత్రాలు ప్రదర్శింపజేయాలని సూచించారు... ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు గల్లా శివ మైనార్టీ విద్యార్థినుల సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ రూ 25 వేల రూపాయలు వెచ్చించి సమకూర్చిన మకన లను ఎమ్మెల్యే ప్రవీణ్ విద్యార్థులకు అందజేశారు. ఎం ఎస్ ఎం ఈరాష్ట్రడైరెక్టర్ గుడిపూడి చిన్నరాజు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, పెదకూరపాడు మండలం మాజీ తెదేపా అధ్యక్షులు అర్థిమల్ల రమేష్, రైతు సంఘం నాయకులు భాష్యం ఆంజనేయులు, నీటి సంఘం అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, అంద్ర ప్రసాద్, మైనారిటీ నాయకులు అజిముల్లా, తెలుగు మహిళ ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు..

# ఇస్లాం మహిళ హక్కులు బాధ్యతలపై అవగాహన



**పెదకూరపాడు ( ఆగస్టు 16 ప్రభాతవార్త )**ఇస్లాం మహిళల హక్కులు వారి బాధ్యతలు ఆధునిక యుగంలో నేటి మహిళ ఒత్తిడిని ఎలా తట్టుకోవాలి అనే అంశంపై పెదకూరపాడు మదరసానందు జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు ముంతాజ్ అవగాహన కల్పించారు. ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జి ఐ ఓ మదర్స అల్పాలనందు మోటివేషన్ క్యాంపు నిర్వహించారు. ముంతాజ్ మాట్లాడుతూ అల్లా మానవుల స్వభావం ఆధారంగా సృష్టించి దానిపై స్థిరంగా ఉండండి అనే అంశంపై మదరసాలో బాలికలకు వివరించారు. నైతికపరమైన జీవితానికి కావలసిన లక్షసాధన కోసం ఏం చేయాలి తల్లిగా చెల్లిగా ఆదర్శవంతంగా ఎలా ఉండాలి అనే విషయంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ప్రెసిడెంట్ జహీరాబాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఇన్ స్ట్రక్టర్లు గా పని చేయుటకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

**మండల విద్యాశాఖ అధికారి టి.రవికుమార్**



**కారంపూడి( ఆగస్టు 16 ప్రభాతవార్త )** కారంపూడిమండలంలోని పాఠశాలల్లో ఇన్ స్ట్రక్టర్లుగా పనిచేయుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి టి రవికుమార్ ఆదివారం తెలిపారు. విద్యాశాఖ ఉత్తర్వులు మేరకు మం దలంలోని పాఠశాలలో స్కూల్ అసిస్టె ంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్ అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ లను తాత్కాలిక ప్రాతిపదికన సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి 2027 ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎనిమిది నెలల కాలం పాటు పనిచేయుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. సబ్జెక్టులలో డిగ్రీ, బీఈడీ, డి ఈ డి అర్హత కలిగి ఉన్నవారు ఈనెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు దరఖాస్తులను మండల విద్యావనుల కేంద్రంలోని ఎంఈఓ కు దరఖాస్తు అందజేయాలని ఆయన కోరారు. కారంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, స్కూల్ అసిస్టెంట్ బయాలజీ సైన్స్, ఉర్దూ మీడియం, స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉర్దూ మీడియం మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఓల్డ్ యు పి ) చిన్న గార్లపాడు నందు సెకండరీ గ్రేడ్ టీచర్లు పోస్టులకు ఖాళీలు ఉన్నట్లు ఆయన తెలిపారు. అర్హతకల్న అభ్యర్థులు తమ దరఖాస్తులను పూర్తి చేసి ఈనెల 21వ తేదీ లోపు అందించాలని కోరారు. నియామకమైన అభ్యర్థులకు నెలకు 12,500 ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు.

# మానవ హక్కుల సంఘం రాష్ట్ర లీగల్ అడ్వైజర్‌గా పొలికి శ్రీను బాబు...



**చిలకలూరిపేట, ఆగస్టు16, ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది పొలికి శ్రీనుబాబు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ లీగల్ అడ్వైజర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆయన యొక్క నియామక పత్రాన్ని విజయవాడలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ చైర్మన్ డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి చేతుల మీదగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పొలికి శ్రీనుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా నా వంతు నేను న్యాయపోరాటం చేస్తానని ఆయన అన్నారు.

# బిగ్ హెల్ప్ సేవలు-విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు

**చదువుకున్న బడిని మరువకుండా భవిష్యత్ తరాలకు బాసటగా నిలవడం - నిజమైన సేవకు నిదర్శనం బిగ్ హెల్ప్ సేవలు మరువలేనివి మాచర్ల మండల విద్యాశాఖ అధికారి కోట్ల కోటేశ్వరరావు**

**విజయపురిసౌత్ , ఆగస్టు 16, ప్రభాతవార్త:**

విజయపురిసౌత్:ప్రభుత్వఉన్నత పాఠశాల లో పేద విద్యార్థుల ప్రదాత విద్యాభివృద్ధికి బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ చైర్మన్ శ్రీ షేక్ చాంద్ పాషా అందిస్తున్న సేవలను పలువురు కొనియాడారు. గత విద్యా సంవత్సరంలో సమ్మిటివ్ అసెస్మెంట్2లో మెరిట్ సాధించిన విద్యార్థులకు తొమ్మిది వేల రూపాయల నగదు బహుమతులు, అలాగే పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్, బీటెక్ తదితర ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి అయిదు వేల రూపాయల చొప్పున మొత్తం ముప్పై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి ఉన్నత విద్య కోసం అందించారు. ప్రతి నెల మాదిరిగానే ఆగస్టు నెలకు బిగ్ హెల్ప్ విద్యార్థులకు ఏడువేలరూపాయలతో స్టేషనరీ ఐటమ్స్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.జ్యోతి మాట్లాడుతూ, బిగ్ హెల్ప్ చైర్మన్ షేక్ చాంద్ పాషా కు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు అందిస్తున్న సేవలు అభినందనీయమని, వారి సేవలు మరువలేనివని కొనియాడారు.

పాఠశాల బిగ్ హెల్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు మండల విద్యాశాఖ అధికారి కోట్ల కోటేశ్వరరావుమాట్లాడుతూ, అమెరికాలో స్థిరపడినప్పటికీ తాను చదువుకున్న పాఠశాలను, తన స్వగ్రామాన్ని మరువకుండా విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న షేక్ చాంద్ పాషా సేవా దృక్పథం ఆదర్శనీయమని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలో చదువుతున్న బాలికల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి, వారికి నైపుణ్యాభివృద్ధికిఅవకాశాలు కల్పించడం ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాం చంద్ నాయక్ బిగ్ హెల్ప్ సంస్థ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

# అడిగొప్పలలో జూదంపై దాడి

**ఇద్దరి అరెస్ట్అచ్చు బొమ్మ ఆడుతుండగా పట్టుకున్న దుర్గి పోలీసులు**



**దుర్గి ,ఆగస్టు ,16 ప్రభాతవార్త** దుర్గి మండలంలోని అడిగొప్పల గ్రామ లోని ఎస్సీ కాలనీలో అచ్చు బొమ్మ జూదం ఆడుతున్న వారిపై దుర్గి పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. దుర్గి ఎస్సై బి. గోపాల్ అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, మరికొందరు పారిపోయారు. వారి వద్ద నుండి రూ.400/ నగదును జూదం సొమ్ముగా స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు దుర్గి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. జూదం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు అని ఎస్సై బి. గోపాల్ హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల కు టి. షర్ట్స్ వితరన




**విజయపురిసౌత్ , ఆగస్టు 16, ప్రభాతవార్త:**విజయపురిసౌత్:మండల ప్రజా పరిష్యత్ 2 స్కూల్ నందుబిగ్ హెల్ప్ సంస్థ చైర్మన్ మరియు ఫౌండర్ షేక్.చాంద్ పాషా పాఠశాల విద్యార్థుల కోసం టి.షర్ట్స్ ని ప్రాజెక్ట్ డైరెక్టర్ కోట్ల కోటేశ్వరరావు ద్వారా పంపిణీ చేసేరు. పాఠశాల హెడ్ మాస్టర్ యం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టి.షర్ట్స్ ని పంపిణీ చేసిన చాంద్ పాషా కు పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ఉపాధ్యయిని , ఉపాధ్యాయుల తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ టీచర్, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

**ఐదుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక**

**వార్షిక వేతనం 6 లక్షల రూపాయలు**



**మాచర్ల రూరల్ ఆగస్టు 16 ప్రభాతవార్త:**

పల్నాడు జిల్లా, మాచర్ల మండలం, అలుగురాజుపల్లిలోని న్యూటన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఆదివారం లెవ్ రోక్సె న్ కంపెనీ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో కళాశాల ఫైనల్ ఇయర్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు. పలు దశల్లో నిర్వహించిన ఎంపిక ప్రక్రియ అనంతరం ఐదుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కాగా, వారికి వార్షిక వేతనం రూ.6 లక్షలుగా నిర్ణయించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ జున్నా శ్రీనివాస్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, ప్రిన్సిపాల్ నరసింహారావు, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రాజారెడ్డి, ఏఓ ఖాసిం, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి రామ్మోహన్ రెడ్డితో పాటు టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది అభినందించారు. విద్యార్థులు తమ ప్రతిభతో మరిన్ని ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షి స్తూ, ఎంపికైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపింది.

# స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి అస్వస్థత

**చాకచక్యంగా వ్యవహరించిన వ్యక్తిగత సిబ్బంది ప్రవీణ్‌రెడ్డి**





**సత్తెనపల్లి (ఆగస్టు 16, ప్రభాతవార్త):** తిరుపతి పరేడ్ గ్రౌండ్స్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతుండగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్టేజీపైనే ఒక్కసారిగా అస్వస్థతకు గురై కుప్పకూలారు. వెంటనే అధికారులు, సిబ్బంది ఆయనను వైద్యుల వద్దకు తరలించారు. మంత్రి ఆనం స్పృహ తప్పి పడిపోయే సమయంలో ఆయన వ్యక్తిగత సిబ్బంది ఏ. ప్రవీణ్‌రెడ్డి చాకచక్యంగా స్పందించారు. మంత్రి వెనుకకు వాలకుండా తన రెండు చేతులతో పట్టుకుని ఉండటంతో ప్రమాదం తప్పినట్లు అక్కడి వారు తెలిపారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన ప్రవీణ్‌రెడ్డిని పలువురు అభినందించారు. చిన్నపాటి అప్రమత్తత కూడా ఒక్కోసారి ప్రాణాపాయ పరిస్థితులను తప్పించగలదని పేర్కొన్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వ్యక్తిగత సిబ్బంది ఏ. ప్రవీణ్‌రెడ్డి స్వస్థలం పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని కందులవారిపాలెం అని తెలిపారు. మంత్రి అస్వస్థతకు గురైన వెంటనే వైద్యులు పరీక్షి ంచి బీపీ డౌన్ అయినట్లు గుర్తించారు. ప్రస్తుతం మంత్రి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# కేజీబీవీ మరియు ఎస్ఎస్ఏ ఉద్యోగుల జీతాలు చెల్లించాలి : ఎస్టియూ

**చిలకలూరిపేట, ఆగస్టు16, ప్రభాతవార్త :** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో పనిచేస్తున్న ఎస్ఓలు మరియు సి ఆర్ టి లకు సంబంధించిన మరియు సర్వ శిక్ష అభియాన్ ద్వారా మండల విద్యా వనరుల కేంద్రం పనిచేస్తున్న సిఆర్పిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, అటెండర్లు, అందరికీ గత జూన్, జూలై మాసాలకు సంబంధించిన జీతాలు నేటికీ జమ లేదని కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ చూపి వారికి జీతాలు వెంటనే జమ చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు ఎస్ టి యు రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, చిలకలూరిపేట పట్టణంలోని ఎస్టీ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు, ట్రెజరీ ద్వారా నిధి పోర్టర్ లో బిల్స్ చేస్తున్నామని ఆలస్యం చేయడం వల్ల వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ఈనెల కూడా సగం రోజులు దాటినందున జీతాలు చెల్లించడం పై తగు చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు, అదేవిధంగా మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సంబంధించి గౌరవ వేతనం మరియు మధ్యాహ్న భోజన పథకం బిల్లు లు వెంటనే చెల్లించాలని పాఠశాలలో టాయిలెట్ నిర్వహణ చేస్తున్న ఆయాలు మరియు నైట్ వాచ్ మెన్ ల జీతాలకుండా చెల్లించాలని కోరారు,

# మహనీయులు ఆదర్శవాది భీమరావ్ అంబేద్కర్

**విజయపురిసౌత్, ఆగస్టు 16, ప్రభాత వార్త:**విజయపురిసౌత్:నూతనంగా ఎన్నికైన వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల భారతి ఫిల్టర్ హౌస్ ప్రాంతంలో మాల మహానాడు సర్వసభ్య సమావేశం, మాల మహానాడు నాయకులు కట్టా రాయప్ప ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాల మహానాడు విజయపురి వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల భారతి మాట్లాడుతూ 1930 మొదటి రౌండ్ టేబుల్ సమావేశం లో జరిగినది రామ్సే మెక్డోనాల్డ్ అధ్యక్షనా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారని భారతదేశము నుండి హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని ప్రకటించా రని. అంబేద్కర్ సంపూర్ణ స్వాతంత్రం కావాలని ప్రకటించగానే రౌండ్ టేబుల్ సమావేశం మొత్తం హర్షధ్వానాలు మిన్నంటినాయని తెలిపారు. భారతదేశ జాతిపితగా అంబేద్కర్ గారిని ప్రశంసించాయని అని వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల భారతి అన్నారు. ఈక ార్యక్రమంలో మాల మహానాడు యువజన నాయకుడు పత్తి సైదులు, పగిడిపల్లి జాన్ పాల్, బండి గురవమ్మ, యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క సమావేశాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులకు టాటా గ్లోకో విటాని అందించిన గణేష్

**విజయపురిసౌత్ , ఆగస్టు 16, ప్రభాతవా ర్త:**విజయపురిసౌత్:ఎనభై సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకల ను పురస్కరించుకున్న



సందర్భంగా టాటా గ్రూప్ ఆఫ్ కాంపినీ పల్నాడు రురల్ టాటా టి.యస్.సి. ఉప్పల.గణేష్ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ మరియు ప్రవేటు పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ హరిత రిసార్ట్స్ నందు తమ టాటా కంపెనీ వారు ఉచితంగా సుమారు 350 మంది విద్యార్థులకు టాటా గ్లోకో విటా శీతల పానియాన్ని అందించ్నట జరిగింది.

# డాక్టర్ కే.పి. చారికి విశ్వబ్రాహ్మణ సంఘం ఘన సన్మానం

**మాచర్ల టౌన్ ఆగస్టు 16 ప్రభాతవార్త:** 0వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ వైద్యాధికారిగా అవార్డు అందుకున్న మాచర్ల ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కే.పి.చారిని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. స్థానిక విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు డాక్టర్ కే.పి. చారి వైద్య సేవలను కొనియాడుతూ, ఆయన మరిన్ని జాతీయ



స్థాయి అవార్డులు అందుకోవాలని ఆకాంక్షి ంచారు. అనంతరం పుష్ప గుచ్ఛం అందించి, శాలువా కప్పి, మెమెంటో తోను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కూరెళ్ళ వీరబ్రహ్మాచారి, తాళ్లూరి రవిబాబు, కటకంవ ెంకటచారి, శ్యామసుందరాచారి, గురు బ్రహ్మాచారి, రాంబాబు చారి, టీఎస్ చారి, కేశవాచారి, నాగ బ్రహ్మాచారి ,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**గురజాల, ఆగస్టు 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో ఆవుల సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఇంగ్లీష్, తేలుకుట్ల జడ్పీహెచ్ఎస్‌లో ఇంగ్లీష్, జంగమహేశ్వరపురం జడ్పీహెచ్ఎస్‌లో బయాలాజికల్ సైన్స్, మాడుగుల జడ్పీహెచ్ఎస్‌లో హింది పోస్టులకు స్కూల్ అసిస్టెంట్లు, పులిపాడు బీసీ పాఠశాలలో ఎస్‌జీటీ పోస్టుకు దరఖాస్తులు కోరుతున్నామన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 21వ తేదీలోగా మండల విద్యావనరుల కేంద్రంలో అందించాలన్నారు.

MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/2001 09:59 Page 1



# శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పంపిణీ

వినుకొండ,ఆగస్ట్16,ప్రభాతవార్త: చదువుకు పేదరికం అడ్డు కాదని విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని ప్రభుత్వ చీఫ్‌విప్,సీరియల్ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం చీఫ్‌విప్ కార్యాలయంలో వినుకొండ



నియోజకవర్గం ట్రైలర్స్ అసోసియేషన్ సభ్యుల పిల్లలకు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్కాలర్షిప్ల పంపిణీ కార్యక్రమానికి చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేశారు. బీటెక్,బీఎస్సీ,బీకాం ,బిఎ,బిబిఎ, డిప్లమా,నర్సింగ్,బి ఫార్మసీ అభ్యసిస్తున్న 27 మంది విద్యార్థులకు 1,13,000 నగదు స్కాలర్‌షిప్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యలో మంచి ప్రతిభను కనబరిచి జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్నారు. శివశక్తి ఫౌండేషన్ విద్యార్థుల ఉన్నత చదువుకు అండగా నిలవడం అభినందనీయమని అన్నారు. విద్యపై పెట్టే పెట్టుబడే సమాజ భవిష్యత్తుకు పెట్టుబడి అని సూచించారు. విద్యార్థులు చదువులో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి ఆర్థికంగా స్థిరపడి భవిష్యత్తులో పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ నిరంతరం ప్రజలకు సేవ చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు,శివశక్తి మేనేజర్ ఫణి కుమార్, ట్రైలర్ అసోసియేషన్ నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు

నకరికల్లు,ఆగస్టు 16 ప్రభాతవార్త : కుంకలగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అత్తులూరి సుజాత స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు



చేసిన ఉపకారవేతన పథకం ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థినులకు నగదు బహుమతులు, ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కుంకలగుంట వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులతో పాటు అధ్యిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్నట్లు సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య తెలిపారు. అత్తులూరి సుబ్బారావు కుటుంబ సభ్యుల సహకారంతో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కులమతాలకు అతీతంగా వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాలకు సహకరిస్తున్న గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులకు కొల్లి బ్రహ్మయ్య అభినందనలు తెలిపారు.ఈ సంర్భంగా ఇటీవల పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు సత్కారం జరిగింది.కార్యక్రమంలో అత్తులూరి సుబ్బారావు, డాక్టర్ రవి, డాక్టర్ వంశీ, సురేష్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ మబూబ్ సుభాని, అర్వపల్లి వీర హరినాథ్ బాబు, ఉపాధ్యక్షులు హరనాథ్ బాబు, గ్రామ పెద్దలు,అసోసియేషన్ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.

## ములకలూరులో 13వ ఉచిత యోగ శిక్షణా శిబిరం ముగింపు ఆనంద మహోత్సవం

నరసరావుపేట టౌన్ , ఆగస్టు 16 ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం, నరసరావుపేట శాఖ ఆధ్వర్యంలో ములకలూరు గ్రామంలో నిర్వహించిన 13వ ఉచిత యోగ శిక్షణా శిబిరం 28 రోజుల యోగ సాధనను పూర్తిచేసుకుని ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా ముగింపు ఆనంద మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులువెంటేశ్వర యోగి గురూజీ చరవాణి ద్వారా సందేశమిస్తూ.. యోగ సాధన ద్వారా చిత్తాలను అదుపులో ఉంచుకోవచ్చని తెలిపారు.శిబిర నిర్వాకులు,బోధకయోగాచార్యులు జల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. శిబిరంలో శ్లోకాలు రాసి అప్పజెప్పిన వారికి, పూర్తి హాజరు నమోదు చేసిన సాధకులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. లాస్య, దీపిక భక్తి గీతాలను ఆలపించగా, గంగవరపు మహన్య కూచిపూడి నాట్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.కార్యమ్రానికి ముఖ్య అతిథులుగా యోగా గురువు కనర్లపూడి శారద, పొందూరి శ్రీనివాసరావు, డా. సుంకర వెంకటరెడ్డి, నలమోతు చిన్నారావు, గంధం శివశంకర్ పాల్గొన్నారు. సహాయ గురువులుగా బండి కొండారెడ్డి, కంచేటి వెంట్రావు, రావూరి సాంబశివరావు వ్యవహరించారు.

## మంత్రి కాసు కృష్ణారెడ్డి కి మాతృమూర్తి కాసు శేషమ్మ కన్నుమూత



నరసరావుపేట,ఆగస్టు 16 ప్రభాతవార్త:: మాజీ మంత్రి కాసు కృష్ణారెడ్డి మాతృమూర్తి, మాజీ గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి నానమ్మ కాసు శేషమ్మ స్వర్గస్తులయ్యారు. ఆదివారం సాయంత్రం వారు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ గా సేవలందించిన కాసు వెంగళ రెడ్డి తో కాసు శేషమ్మ వివాహం జరిగింది. వారికి మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి, డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి, కాసు రాజగోపాల్ రెడ్డి తో పాటు ముగ్గురు కుమారులు ఉన్నారు. కాసు కృష్ణారెడ్డి తనయుల్లో కాసు మహేష్ రెడ్డి గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం ఆయన నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. మరో కుమారుడు కాసు అభిరామిరెడ్డి వ్యాపార రంగంలో ఉన్నారు.రాజకీయాలలోనూ, వ్యాపారంలోనను కాసు కుటుంబం రాణించేందుకు స్వర్గస్తులైన కాసు శేషమ్మ కృషి ఎంతో ఉంది. వారి ఇంటికి వచ్చే రాజకీయ ప్రముఖులతో పాటు, సామాన్య కార్యకర్తలను కాశి శేషమ్మ ఎంతో ఆప్యాయంగా పలకరించేవారు. ప్రతి ఒక్కరిని తమ కుటుంబ సభ్యులు లాగానే చూసేవారు. రాజకీయాలు కులమతాలకు అతీతంగా వారి కుటుంబంలో వందలాది మంది కుటుంబ సభ్యులు గా అభిమానించేందుకు కాసు శేషమ్మ చూపిన ఆప్యాయతే కారణమని చెబుతారు. పల్నాడు ప్రాంతం తో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాసు కుటుంబం రాజకీయాల్లో అనేక పదవులను అలంకరించింది, ప్రజలకు సేవలు అందించింది. కాసు శేషమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబుతో పాటు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పలువురు మాజీ మంత్రులు, తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు సంతాపం ప్రకటించారు. పల్నాడు ప్రాంతం నుండి కాసు కుటుంబం అభిమానులు, అనుచరులు పెద్ద సంఖ్యలో శేషమ్మకు నివాళులర్పించేందుకు హైదరాబాదుకు తరలి వెళ్లారు .కాసు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కాగా కాసు శేషమ్మ అంత్యక్రియలు హైదరాబాదులో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు ప్రకటించారు.

## చిరు బీమా పాలసీల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండలనేని చరణ్ తేజ

చిలకలూరిపేట,ఆగస్టు16,ప్రభాతవార్త : గుంటూరు దాక్షిణ్య క్యాంపస్లో అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో నిర్వహించిన చిరు బీమా ఇన్సూరెన్స్ పాలసీల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మెగాస్టార్ శ్రీ పద్మ విభూషణ్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా సీనియర్ మెగా అభిమానుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అఖిల భారత చిరంజీవి యువత ఆత్మీయ ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి చిలకలూరి పేట జనసేన పార్టీ యువ నాయకులు, ప్రధాన మండల నేని చరణ్ తేజ పాల్గొని



సీనియర్ మెగా అభిమానులకు చిరు బీమా ఇన్సూరెన్స్ పాలసీలను పంపిణీ చేశారు. మెగాస్టార్ చిరంజీవి అభిమానుల పట్ల ప్రేమాభిమానాలతో పాటు వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ చేపడుతున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త : పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో రూ.1.75 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శంకుస్థాపనలు చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న ఈ పనుల్లో ప్రధానంగా సీసీ డ్రైన్లు, సీసీ రోడ్లు, ఎల్ఎస్ఆర్‌ల



అభివృద్ధి, ఇన్‌లెట్-అవుట్‌లెట్ పైపుల ఏర్పాటు తదితర పనులు ఉన్నాయి. మొత్తం 15 అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. స్థానిక సాయి నగర్, ఎస్ఆర్‌కేటీ మెయిన్ రోడ్డు, రెడ్డి నగర్, హరికృష్ణ నగర్, మొహిద్దీన్ నగర్, వెంకటరెడ్డినగర్, తల్లూరి నగర్, బ్యాంక్ కాలనీ, పెద్దచెరువు, బ్లెస్ ఇన్ ఫంక్షన్ హాల్ నుంచి కరెంట్ ఆఫీస్ వరకు సీసీ డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. వెంకటరెడ్డి నగర్, నవోదయ నగర్ ఎల్ఎస్ఆర్‌లో ఇన్‌లెట్ గ్రావిటీ పైప్‌లైన్ ఏర్పాటు, మెట్లు తదితర పనులకు ఎమ్మెల్యే అరవింద బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని వివిధ వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు ఎదురవుతున్న మౌలిక వసతుల సమస్యలకు పరిష్కారం లభించనుందన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా నసరావుపేట మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద్ బాబు అన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవి, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లి ఆలయంలో ఘనంగా గ్రామ పొంగలి



సత్తెనపల్లి (ఆగస్టు 16, ప్రభాతవార్త): సత్తెనపల్లి పట్టణంలోని రంగాకాలనీ రెండో వార్డులో ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా తొలి ఆదివారం గ్రామ పొంగలి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పొంగలి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.కార్యక్రమానికి శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయ గ్రామ కమిటీ సభ్యులు, భక్తులు సహకారం అందించారు.

## 100 కిలోమీటర్ల వందే భారత్ సైకిల్ రైడ్ పూర్తి చేసిన 20 మందికి గోల్డ్ మెడల్స్

నరసరావుపేట టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నరసరావుపేట సైక్లింగ్ క్లబ్ ఆధ్వర్యంలో 100 కిలోమీటర్ల వందే భారత్ సైక్లిరైడ్‌నునిర్వహించారు. కొటప్పకొండ సమీపంలోని నగరవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది



సైక్లిస్టులు పాల్గొన్నారు. 100 కిలోమీటర్ల సైకిల్ రైడ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన 20 మందికి గోల్డ్ మెడల్స్‌తో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు.నరసరావుపేట సైక్లింగ్ క్లబ్ అధ్యక్షుడు డా . గడ్డం హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా రెడ్‌క్రాస్ ప్రతినిధి మేదరమెట్ల శేషగిరిరావు హాజరై సైక్లిస్టులను అభినందించి మెడల్స్, ప్రశంసాపత్రాలను అంజేశారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం ఎంతో ముమ్యని, ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజూ ఏదో ఒక వ్యాయామం చేయాలని సూచించారు.డాక్టర్ పువ్వాడ సూర్యనారాయణ, కట్ట కోటేశ్వరరావు, సుభాని, వెంకటేశ్వరరావు, కిషోర్,శ్రీనివాసరావు పి.ప్రసాద్ తదితరులు పాల్గొని సైక్లిస్టులను అభినందించారు. రానున్న రోజుల్లో సైక్లింగ్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు కనుమూరి రామకృష్ణ తెలిపారు.

## ఘనంగా 80వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు

చిలకలూరిపేట,ఆగస్టు16,ప్రభాతవార్త : గాంధీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధులకు ఘననివాళ్ళులు అర్పించారు.తదుపరి వందేమాతర గేయం ఆలపించి జాతీయ జెండాను ఆవిష్కరణ గావించడం జరిగింది .తదుపరి మహాత్ముల త్యాగాలను గుర్తుచేసుకోవడం జరిగింది.నేటి యువత



2047 వికాసిత్ భారత్ లక్ష్యాలను అందుకోవాలంటే అనుగుణంగా తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రి కాలేజీ ప్రిన్సిపాల్ తోటకూర వెంకట నారాయణ గారికి గాంధీ క్లబ్స్ ఫ్రీడమ్ అవార్డ్ ను బహుకరించి సత్కరించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గాంధీ క్లబ్స్ చైర్మన్ గాంధియన్ ఘంటసాల బంగారుబాబు, లెక్చరర్ డాక్టర్ డాక్టర్ డి సి హెచ్ కాటయ్య , గాంధీ క్లబ్స్ ప్రెసిడెంట్ గాంధియన్ పానకాల రాంబాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొత్తమాసు శ్రీనివాస్, వైశ్య లైమ్ లైట్ కనమర్లపూడి రమేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాయుడు శ్రీనివాసరావు (వాసు), గాంధీక్లబ్స్ జనరల్ సెక్రటరీ మద్ది గుర్నాథం,మోడ్రన్ స్టెల్లార్ స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్స్, విద్యార్థులు , పట్టణ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం గావించారు.

## లక్ష్మయ్యకు ఘన నివాళి



చిలకలూరిపేట,ఆగస్టు16,ప్రభాతవార్త : చిలకలూరిపేట మండలం కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాలెంపాటి సాంబశివరావు తండ్రి మాలెంపాటి లక్ష్మయ్య పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినా మాజీమంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు .

## ఇరువర్గాల ఘర్షణలో వ్యక్తి మృతి

### ముగ్గురికి తీవ్ర గాయాలు



సత్తెనపల్లి టౌన్ ఆగస్టు 16ప్రభాతవార్త : స్థల వివాదం కారణంగా సత్తెనపల్లిలోని సుగాలి కాలనీలో ఇరువర్గాల మధ్య తలెత్తిన వివాదం తీవ్ర ఘర్షణకు దారితీసింది. స్థానిక సుగాలి కాలనీలో శనివారం స్థలానికి సంబంధించిన పాత కక్షల నేపథ్యంలో రెండు వర్గాల ప్రజలు కర్రలతో పరస్పరం దాడులకు తెగబడ్డారు.ఈ ఘర్షణలో తీవ్రంగా గాయపడిన చిన్న బాలాజీ నాయక్ అనే వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. దాడిలో మరో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడటంతో, స్థానికులు వెంటనే స్పందించి వారిని సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు.ఘటన పై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని, పరిస్థితులు మరింత వికటించకుండా కాలనీలో బందోబస్తు ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రజాస్వామ్యంలో దాడులు,ప్రతిదాడులు సరైన విధానం కాదు

### న్యాయవాది గద్దల చిన్న కోటయ్యను పరామర్శించిన న్యాయవాదులు, నాయకులు

సత్తెనపల్లి (ఆగస్టు 16, ప్రభాతవార్త): ప్రజాస్వామ్యంలో దాడులు, ప్రతిదాడులు సరైన విధానం కాదని, న్యాయవాది గద్దల చిన్న కోటయ్యపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు, వివిధ రాజకీయ



పార్టీల నాయకులు అన్నారు.ముప్పాళ్ల గ్రామానికి చెందిన న్యాయవాది, సత్తెనపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు గద్దల చిన్న కోటయ్యపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న న్యాయవాదులు, నాయకులు ఆదివారం సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. చిన్న కోటయ్య ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎవరికైనా అభిప్రాయ, రాజకీయ విభేదాలు, వ్యక్తిగత వివాదాలు ఉంటే వాటిని చట్టపరమైన మార్గంలో పరిష్కరించుకోవాలే తప్ప దాడికి దాడి, ప్రతిదాడి చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదని, న్యాయం కావాలంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలని సూచించారు. సమస్యలకు పరిష్కారం చట్ట పరిధిలోనే ఉందని పేర్కొన్నారు.న్యాయవాదిపై జరిగిన దాడిపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితుడికి న్యాయం చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో న్యాయవాది, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్‌కుమార్, సీనియర్ న్యాయవాదులు దాసరి జ్యాన్‌రాజ్ పాల్, మాదంశెట్టి వేద్రాది తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి ఏరియా ఆస్పత్రిలో ఇరువర్గాల ఘర్షణ

సత్తెనపల్లి (ఆగస్టు 16, ప్రభాతవార్త): సత్తెనపల్లి ఏరియా ఆస్పత్రిలో ముప్పాళ్ల ఎస్సీ కాలనీకి చెందిన ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన ఇరువర్గాల మధ్య వివాదం తలెత్తగా, ఆస్పత్రి ప్రాంగణంలోనూ ఘర్షణ జరిగినట్లు సమాచారం.ఘటనతో ఆస్పత్రి ప్రాంగణంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చినట్లు తెలిసింది.



## పల్నాడు జిల్లా ఫుట్‌బాల్ జట్ల ఎంపికకు సెలక్షన్ ట్రయల్స్

### మెన్, ఉమెన్ విభాగాల్లో 26 మంది ప్రాబబుల్స్ ఎంపిక

సత్తెనపల్లి (ఆగస్టు 16, ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెన్, ఉమెన్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కె. సుబ్రహ్మణ్యేశ్వర, జాయింట్ సెక్రటరీ జాన్ సైదా, 30వ వార్డు టీడీపీ అధ్యక్షులు, నాయకులు ఎస్.కె. నాగుల్‌మీరా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫుట్‌బాల్ క్రీడ ప్రాధాన్యత, క్రీడాకారులకు అందుబాటులో ఉన్న అవకాశాలపై వారు వివరించారు. సెలక్షన్ ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచిన మెన్, ఉమెన్ విభాగాలకు చెందిన 26 మంది క్రీడాకారులను ప్రాబబుల్స్ జాబితాకు ఎంపిక చేశారు.ఎంపికైన క్రీడాకారులకు ప్రత్యేక క్యాంపు నిర్వహించి, వారి ప్రతిభ, నైపుణ్యాలను పరిశీలించిన అనంతరం మెన్, ఉమెన్ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 20 మందిని ఫైనల్ జాబితాకు ఎంపిక చేస్తామని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కె. సుబ్రహ్మణ్యేశ్వర తెలిపారు.ఈ నెల 28, 29, 30 తేదీల్లో మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో పల్నాడు జిల్లా పురుషుల జట్టు పాల్గొంటుందని తెలిపారు. అలాగే వచ్చే నెల కర్నూలులో జరగనున్న రాష్ట్ర స్థాయి మహిళల టోర్నమెంట్‌లో పల్నాడు జిల్లా మహిళల జట్టు పాల్గొంటుందని వెల్లడించారు.క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## కోట్ల వ్యయంతో పునరుద్ధరణ నేడు నిరక్ష్యంతో అధ్వానం

యడ్లపాడు, అగస్టు 16, ప్రభాతవార్త : చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన కొండవీడు కోటకు వెళ్లే మెట్ల మార్గం నేడు నిరక్ష్యానికి గురై అధ్వానంగా మారుతోంది. పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి కొండవీడు అభివృద్ధికి చర్యలు చేపట్టినప్పటికీ, మెట్ల మార్గం నిర్వహణపై మాత్రం నిరక్ష్యం



కొనసాగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకప్పుడు పర్యాటకులు, చరిత్రాభిమానులు, ప్రకృతి ప్రేమికులతో సందడిగా కనిపించిన ఈ మెట్ల మార్గం ప్రస్తుతం వినియోగం లేక వెలవెలబోతోంది. మెట్లపై చెత్తాచెదారం పేరుకుపోవడం, పిచ్చి మొక్కలు పెరగడం, పలుచోట్ల మెట్లు దెబ్బతినడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో పర్యాటకులు ఈ మార్గంలో వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదని పేర్కొంటున్నారు.కొండవీడు కోట సుమారు 1700 అడుగుల ఎత్తైన కొండపై ఉన్న చారిత్రక కట్టడం. కోటలోని పురాతన ఆలయాలు, బావులు, రాతి కట్టడాలు, కోట గోడలు పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రస్తుతం ఘాట్ రోడ్డు అందుబాటులో ఉండటంతో వాహనాల ద్వారా కోటను సందర్శించే వారి సంఖ్య పెరిగినప్పటికీ, చారిత్రక ప్రాధాన్యత కలిగిన మెట్ల మార్గం మాత్రం క్రమంగా కనుమరుగయ్యే పరిస్థితికి చేరిందని పలువురు అంటున్నారు.మెట్ల మార్గాన్ని పునరుద్ధరించడంతో పాటు పారిశుద్ధ్య చర్యలు, పర్యాటకులకు భద్రతా ఏర్పాట్లు, రక్షణ కంచెలు, తాగునీరు, విశ్రాంతి ప్రదేశాలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. చారిత్రక ప్రదేశాల అభివృద్ధి కేవలం నిర్మాణ పనులతోనే పూర్తికాదని, నిరంతర నిర్వహణ కూడా అంతే ముఖ్యమని వారు పేర్కొంటున్నారు. కొండవీడు కోటను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తున్న నేపథ్యంలో, ఇప్పటికే నిర్మించిన మెట్ల మార్గాన్ని కూడా అధికారులు ప్రత్యేకంగా పరిశీలించి పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.కోటకు దారి చూపాల్సిన మెట్ల మార్గమే నేడు నిరక్ష్యానికి నిదర్శనంగా మారిందని, దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని పర్యాటకులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

MN 8 PAGE-BPTfff:MN 8 PAGE-BPTfff 01/01/2001 10:01 Page 1



## మున్నంగి పాఠశాలకు ఫర్నేచర్ అందజేత

కొల్లిపర, ఆగస్టు 16, ప్రభాతవార్త:కొల్లిపర మండలం మున్నంగిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.3 లక్షల విలువైన ఫర్నేచర్‌ను పూర్వ విద్యార్థులు అందజేశారు.విదేశాలలో స్థిరపడిన పాఠశాల పూర్వ విద్యార్థులు వంగా సాంబిరెడ్డి,ఉయ్యూరు నాగిరెడ్డి, కొమ్మారెడ్డి సతీష్ రెడ్డి,ఆళ్ల రామిరెడ్డి, ఆళ్ల శివారెడ్డిలు సైన్స్ ల్యాబ్ సామగ్రి,నాలుగు అద్దాల అల్మరాలు,50 నీల్మాల్ కుర్చీలను బహుకరించారు.ఈదా శివనాగిరెడ్డి సుమారు రూ.1.5 లక్షల విలువైన బల్లలను,బెంచీలను పాఠశాల గ్రంథాలయానికి అందజేశారు.



# బాపట్ల జిల్లా వార్త





## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న : కలెక్టర్

**బాపట్ల,ఆగస్టు16,ప్రభాతవార్త,ప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడుస్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్నని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వము ఉత్తర్వుల మేరకు జిల్లా బి సి సంక్షేమ శాఖ స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న గారి 117 జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం బాపట్ల పట్టణం కర్లపాలెం రోడ్డు లోని బి సి సంఘాల నాయకులతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్నఅన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయ, సామాజిక చరిత్రలో వెలుగు ముద్ర వేసిన ప్రముఖ ప్రజానాయకుడు. పేదలు, బడుగు, బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన ఆయనను ప్రజలు ఆప్యాయంగా "సర్దార్" అని పిలుచుకునేవారన్నారు.చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలు, పేదరికం,అణచివేత వంటి సమస్యలను ప్రత్యక్షంగా గమనించిన ఆయనలో ప్రజాసేవ పట్ల ఆసక్తి పెరిగిందన్నారు. స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని,బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన లచ్చన్న గారు, అనంతరం ప్రజా జీవితంలోకి ప్రవేశించి రైతులు,కార్మికులు,కూలీలు,వెనుకబడిన వర్గాల హక్కుల కోసం నిరంతరం ఉద్యమించారన్నారు.ముఖ్యంగా కల్లు గీత కార్మికులు, రైతులు, పేదలు మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు.రాజకీయ నాయకుడిగా ప్రజా సమస్యలను అసెంబ్లీలో బలంగా వినిపించిన ఆయన, ప్రజల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేశారని తెలిపారు.పదవులను ప్రజాసేవకు ఒక సాధనంగా భావించి, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారు.సామాజిక న్యాయం, సమానత్వం, పేదల సంక్షేమం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం సర్దార్ గౌతు లచ్చన్న గారు చేసిన కృషి చిరస్మరణీయం. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని, ప్రజా సేవలో ఉన్న ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పలువురుకొనియాడుతున్నారు.సర్దార్ గౌతు లచ్చన్న గారి ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత సంక్షేమ చైర్మన్ తాత జై ప్రకాష్ నారాయణ,జిల్లా బి సి సంక్షేమ శాఖ డి డి కుమారి, శివలీల,జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారిణి మాధవి,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి డి సత్యనారాయణ,పరస రమేష్, కార్పరపు రామారావు,బి సి సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల వాక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత సర్దార్ గౌతు లచ్చన్న

### బాపట్లలో గౌతు లచ్చన్న 117వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

**బాపట్ల,ఆగస్టు16,ప్రభాతవార్త.ప్రతినిధి:**

పేదలు,రైతులు,కార్మికులు,వెనుకబడిన వర్గాలహక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ తెలిపారు.స్వాతంత్ర్య సమరయోధుడు,బడుగు బలహీన వర్గాలహక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత సర్దార్ గౌతు లచ్చన్న117వ జయంతి వేడుకలను అదివారం ఘనంగా నిర్వహించారు.బాపట్ల పట్టణంలోని చీలు రోడ్డులో ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న గారి విగ్రహం వద్ద బీసీ వెల్ఫేర్ అసోసియేషన్, బాపట్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పాల్గొని, లచ్చన్న గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మమాట్లాడుతూస్వాతంత్ర్య సమరయోధుడిగా,బడుగు బలహీన వర్గాల గొంతుకగా సర్దార్ గౌతు లచ్చన్న గారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. పేదలు, రైతులు, కార్మికులు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారన్నారు.చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమంలోపాల్గొని జైలు శిక్ష అనుభవించిన ధైర్యశాలి లచ్చన్న గారని కొనియాడారు.అంటరానితనం,కుల వివక్ష, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం,సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించేందుకు ఆయన విశేష కృషి చేశారన్నారు.రాజకీయ పదవులను అధికారానికి మార్గంగా కాకుండా ప్రజాసేవకు సాధనంగా భావించిన గొప్ప ప్రజానాయకుడు లచ్చన్న అని అన్నారు.95 ఏళ్ల వయస్సులోనూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజల కోసం సేవ చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.

కూటమి ప్రభుత్వం సర్దార్ గౌతు లచ్చన్న గారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ద్వారా ఆయన సేవలకు, ఆశయాలకు ఇస్తున్న గౌరవాన్ని చాటుతోందని అన్నారు.బాపట్లలో లచ్చన్న గారి జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపేలా,ఆయన చరిత్రను భావితరాలకు పరిచయం చేసేలా ప్రతి సంవత్సరం జయంతి కార్యక్రమాలను నిర్వహించడం మనందరి బాధ్యత



అన్నారు.ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే లచ్చన్న గారికి మనం అందించే నిజమైన నివాళి అన్నారు.సర్దార్ గౌతు లచ్చన్న స్ఫూర్తితో బాపట్ల నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జయప్రకాశ్ నారాయణ, రమేష్,కర్పూరపు రామారావు,బాల కోటేశ్వరరావు, ఉప్పాల కృష్ణ, శేఖర్, చినబాబు,వెంకట నారాయణ, చలమయ్య,మురళి తదితర బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**బాపట్ల,ఆగస్టు16,ప్రభాతవార్త,ప్రతినిధి:**



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ఉదయం 9 గంటల నుండి 10 గంటలవరకు గతం లో పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీల పరిష్కరం పై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్ప కుండా హాజరు కావాలన్నారు.అర్జీదారులు అందజేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు అర్జీదారులు కాల్ చేసి వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## దేవరకొండ రాముకు ఉత్తమ సేవా పురస్కారం

**బాపట్ల.ఆగస్టు16,ప్రభాతవార్త.ప్రతినిధి:** బాపట్ల పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కన్నులపండువగా జరిగాయి.ఈ సందర్భంగా గిరిజనుల సంక్షేమం, విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు దేవరకొండ రాముకు ప్రభుత్వం నుంచి ఉత్తమ సేవా పురస్కారం లభించింది.గిరిజన విద్యార్థుల వసతి గృహాల (హాస్టళ్లు) సౌకర్యాల కల్పన, విద్యాభివృద్ధి,గిరిజన ప్రాంతాల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసినందుకు గాను ఆయన సేవలను గురించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్‌లు రాముకు ఈ ఉత్తమ అవార్డును ప్రధానం చేసి అభినందించారు.ఈ



కార్యక్రమంలో బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన,స్పెషల్ ఇంచార్జ్ డీఆర్‌వో లవణం, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు.బాపట్ల శాసనసభ్యులు వేగేశ్న నరేంద్ర వర్మరాజు,చీరాల శాసనసభ్యులు ఎం. మాలకొండయ్యబాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సెలగల రాజశేఖర్ బాబుతదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకల్లో వివిధ శాఖల జిల్లా అధికారులు,వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపట్లను గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

### -ఎస్పీ ఉమామహేశ్వర్

**బాపట్ల,ఆగస్టు16,ప్రభాతవార్త.ప్రతినిధి:**

యువత భవిష్యత్తును చిదిమేస్తున్న గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. "వజ్ర ప్రహార్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా పోలీసు అధికారులు చీరాల 1టౌన్ పరిధిలోని బండపాలెం, అమృతలూరు మండలంలోని పంచలవరం గ్రామాల్లో విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.



ఈ తనిఖీల్లో రేపల్లె, చీరాల డీఎస్పీల పర్యవేక్షణలో మొత్తం 125 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 50 ద్విచక్రవాహనాలు, 8 ఆటోలు సహా మొత్తం 58 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూబాపట్లను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. అనుమానితుల వివరాలు సేకరించి,గంజాయి వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణాపై సమాచారం ఉన్నవారు టోల్ ఫ్రీ నెంబర్ 112 లేదా జిల్లా కమాండ్ కంట్రోల్ 8333813228కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ భరోసానిచ్చారు.

## బలిజేపల్లిలో గౌతు లచ్చన్న జయంతి

**వేమూరు ఆగస్టు 16 (ప్రభాతవార్త) :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేసిన మహానీయుడు సర్దార్ గౌతులచ్చన్న అని టిడిపి సీనియర్ నాయకులు విజయబాబు పేర్కొన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతిని పురస్కరించుకుని బలిజేపల్లిలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.




కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు (బుల్లయ్య), టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గ కార్యదర్శి దొప్పలపూడి సుదాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కోగంటి విశ్వం, టిడిపి నాయకులు పరిస సాంబశివరావు, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి

**రేపల్లె, ఆగస్టు 16, ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన రేపల్లెలో ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతులచ్చన్న 117వ జయంతి ఘనంగా జరిగింది.లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్ మోహన్,రేపల్లె పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు,రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి బొర్రా శ్రీనివాసరావు,నిజాంపట్నం మండల కన్వీనర్ యార్లగడ్డ రాంబాబు,రాష్ట్ర పెన్షనర్స్ విభాగం కార్యదర్శి ఉయ్యూరు సూర్యనారాయణ,జిల్లా కార్యదర్శి లుక్కా బాపనయ్య,జిల్లా అధికార ప్రతినిధి వెంకట కృష్ణారెడ్డి,గౌడ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కామినేని కోటేశ్వరరావు,నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు ఎస్.సురేష్,బాపట్ల జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రటరీ వాకా నాగరాజు,జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు వీరంకి శ్రీకాంత్,నాయకులు కాటూరి శివ,పీటా నాగరాజు,దాసరి సుందరయ్య,అమ్మయ్య, కె.శంకరరావు,యరగళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయం

**రేపల్లె, ఆగస్టు 16, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు,బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన మహనీయుడు సర్దార్ గౌతు లచ్చన్న చిరస్మరణీయులని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని



సత్యప్రసాద్ సోదరుడు,రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత అనగాని శివప్రసాద్ అన్నారు.ఆదివారం సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి సందర్భంగా పట్టణంలోని లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతు లచ్చన్న సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం మురహరిరావు,తాతా ఏడుకొండలు,డొక్కు శ్రీనివాసరావు(బుజ్జి),కేసన గోపాలరావు,ల్యాబ్ కిషోర్,గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ళ పాలనలో ప్రజల సంక్షేమం : చిన కోటిరెడ్డి

**కొల్లిపర, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రం అభివృద్ధి,ప్రజల సంక్షేమంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని కొల్లిపర మండల తెదేపా అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి చెప్పారు.ఆదివారం మండలంలోని దావులూరులో ఇంటింటికీ టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఏవైతే వాగ్దానాలు ప్రకటించారో వాటిని నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.రెండేళ్ళ పాలనలో సంక్షేమ పథకాలను అమలు చేసినందున ప్రజలు సంతృప్తితో ఉన్నారని ఆయన వెల్లడించారు.మహిళలకు స్త్రీశక్తి పథకంతో ఆర్థిక ప్రయోజనం లభిస్తున్నదన్నారు.పెరిగిన పెన్షన్ల సొమ్ముతో పెన్షన్‌దారులు సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు.సంక్షేమం,అభివృద్ధిని సమపాళ్ళలో అమలు చేస్తూ రాష్ట్రంలో సుపరిపాలన అందించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రణాళికా బద్ధంగా వ్యవహరిస్తున్నారని చిన కోటిరెడ్డి పేర్కొన్నారు.ప్రజల వద్దకు నేరుగా ప్రభుత్వ పథకాలను అందజేసే ఉద్దేశ్యంతో 45 రోజులపాటు నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో ప్రజల సమస్యలను, సలహాలను పరిగణలోకి తీసుకుంటున్నామని ఆయన వివరించారు.2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా నాయకులు



ప్రణాళికలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు.కూటమి పాలన పట్ల ప్రజాదరణ మెండుగా ఉందని ఇంటింటి ప్రచారంలో స్పష్టమవుతోందని చిన కోటిరెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి,కోట మార్కండేయులు,అంబటి ప్రభాకర్, విస్సారపు భరత్ కుమార్,పగోలు వేణు

## పద్యం తెలుగువారి సొత్తు

**రేపల్లె, ఆగస్టు 16, ప్రభాతవార్త:** దేశభాషలందు తెలుగు గొప్పతనాన్ని శ్రీకృష్ణ దేవరాయలు కీర్తించిన విధంగానే పద్యం తెలుగువారి సొత్తు అని ఉపన్యాస చతురానన సాహితీ వాచస్పతి మొవ్వ వృషాద్రిపతి అన్నారు.ఆదివారం ఇసుకపల్లి శివాలయం కళ్యాణ మండపంలో విశ్రాంత



ప్రధానోపాధ్యాయుడు యడ్లపాటి హరిప్రసాద్ రచించిన ఆనందలహరి పుస్తకాన్ని ఆవిష్కరించారు.సభకు అధ్యక్షత వహించిన వృషాద్రిపతి మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత తెలుగువారిపై ఉందని చెప్పారు.మానవత సేవా సంస్థ అధ్యక్షుడు కోడె గౌరీశంకర్ మాట్లాడుతూ సాహితీ వాచస్పతి మొవ్వ వృషాద్రిపతికి జీవిత సాఫల్య పురస్కారం బిరుదు ప్రకటించి ఘనంగా సత్కరించటం సంతోషదాయకమన్నారు.వందలాది రచనలు చేయడంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రసంగాలు చేసి తెలుగువారి ఖ్యాతిని ఇనుమడింపజేశారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో హరిప్రసాద్,లలితకుమారి, వై.భాస్కర్,సిహెచ్.శ్రీనివాస్,వై.వెంకటేశ్వరరావు,డి.వెంకట అప్పలాచార్యులు,పి.సుమబిందు,కె.ఫణిశర్మ,వై.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

### యూనియన్ అధ్యక్షులు,సెక్రటరీ పిలుపు.

**ప్రత్తిపాడు, ఆగస్టు16, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలో నేడు జరుగునున్న ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు, సెక్రటరీ జోగి ఆనంద్ బాబు( హెచ్ఎం టీవీ), జెట్టి పరమేశ్వరరావు (ఆంధ్రప్రభ) ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యూనియన్ అధ్యక్షులు, సెక్రెటరీ మాటా డుతూ. .రాష్ట్ర యూనియన్





ఆదేశాల మేరకు ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా నియోజకవర్గంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, అన్నదానం, సీనియర్ జర్నలిస్టులకు సత్కారం, మొక్కలు నాటడం, యూనియన్ జెండా ఆవిష్కరణ, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించి ఈ నెల10వ తేదీన నియోజకవర్గ కేంద్రంలో జరిగిన యూనియన్ మీటింగ్ లో తీర్మానం చేసినట్లు తెలియజేశారు. ఉదయం గం. 10లకు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన యూనియన్ జర్నలిస్టులందరూ తప్పనిసరిగా సమయాను కూలంగా హాజరుకావాలని కోరారు. మన హక్కుల కోసం పోరాడుతున్న యూనియన్ కోసం ఒకరోజు కేటాయించి అందరం కలసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏ ప్రతి ఏడాది ఆగస్టు 17వ తేదీన యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అనేక సేవా కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ ఏడాది ప్రత్తిపాడు నియోజకవర్గంలో జరిగే యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు ప్రతి వర్కింగ్ జర్నలిస్టు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు : ఎస్ఐ ప్రసాద్

**కొల్లిపర, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ప్రమాదాలను అరికట్టేందుకు నిరంతరం వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నట్లు కొల్లిపర ఎస్ఐ ప్రసాద్ చెప్పారు.ఆదివారం మండలంలోని కొల్లిపర,దావులూరు,పిడపర్తిపాలెం తదితర గ్రామాలలో వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాల్సిన బాధ్యత ప్రతి వాహనదారునిపై ఉంటుందని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కారు నడిపే వారు సీటు బెల్ట్ ధరించాలన్నారు.వాహనాల నెంబర్ ప్లేట్ స్పష్టంగా కనిపించాలని చెప్పారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు.వాహనం నడిపేవారికి



విధిగా లైసెన్స్ ఉండాలన్నారు.ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం నిబంధనలకు విరుద్ధమని అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణిస్తే ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్ఐ ప్రసాద్ పేర్కొన్నారు.వాహనాల తనిఖీ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో అష్టావధానం

**తెనాలి ఆగస్టు16(ప్రభాతవార్త):** బ్రాహ్మణ పరిషత్ - తెనాలి ఆధ్వర్యంలో ఆదివారం తెనాలి కొత్తపేట లోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో సాయంత్రం 5 గంటలకు శ్రీమతి బులుసు అపర్ణ చేత అష్టావధానం నిర్వహించడం జరిగింది . తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ



కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని,అష్టావధానం ద్వారా మన తెలుగు సాహిత్యంలోని గొప్పతనాన్ని ప్రజలకు, ముఖ్యంగా యువతకు పరిచయం చేయడం మా లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పృచ్ఛకులుగా,పాతూరి సుబ్రహ్మణ్య శాస్త్రీనేతి ప్రసన్న,ప్రభల జగన్నాధరావు,ద్రైజా రోపాజీ,ఆమంచ శారదా వరప్రసాద్,ద్రైజా సోమయ్యశాస్త్రీజొన్నలగడ్డ సూర్యభగవాన్,చింతలపాటి శివరామకృష్ణ, పాల్గొని అవధాని శ్రీమతి బులుసు అపర్ణ కి వివిధ అంశాల్లో ప్రశ్నలు, సవాళ్లు విశ్లేషమైన సమాధానాలు ఇచ్చారు .ఈ కార్యక్రమాన్ని బ్రాహ్మణ పరిషత్ కార్యదర్శి చింతపల్లి సాయికిరణ్ పర్యవేక్షించారు.కార్యక్రమ నిర్వాహకులు,బ్రాహ్మణ పరిషత్ లుఅధ్యక్షులు:కోటా పార్థసారథి,కార్యదర్శి: చింతపల్లి సాయికిరణ్,కోశాధికారి:రామరాజు శ్రీరామచంద్రమూర్తి,ఉపాధ్యక్షులు:పోతుకుచ్చి వెంకట ధనుంజయ రామ్,కాజా శ్రీనివాసరావు,పులిపాక లక్ష్మణ్ కుమార్,నేతి వెంకట ఆంజనేయ శాస్త్రీ **సహాయక కార్యదర్శులు:** మన్నవ మురళి మోహన్, జొన్నలగడ్డ సూర్య భగవాన్,జూపూడి ప్రవీణ్ కుమార్, మరియు **సభ్యులు:** కాకుమాను నాగేశ్వర ప్రసాద్,కొండపి శ్రీనివాసరావు, బీమరాజు సురేష్,మోదుకూరు వేణుగోపాల్, మారేపల్లి సుబ్రహ్మణ్యం,సరళ, మోనిక తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెనాలి ప్రజలు, సాహితీ ప్రియులు, తెలుగు భాషాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమతి బులుసు అపర్ణ అష్టావధానాన్ని విజయవంతం చేసినందుకు బ్రాహ్మణ పరిషత్ - తెనాలి తరఫున వచ్చిన వారికి అదేవిధంగా,లైవ్లో చూసిన వారికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా,తెలుగు భాషను కాపాడుకుందాం, తెలుగు సాహిత్యాన్ని ప్రోత్సహిద్దాం, మన సంస్కృతిని భావితరాలకు అందిద్దామని,బ్రాహ్మణ పరిషత్

## విద్యా ద్వారానే ఉన్నత అవకాశాలు

**వేమూరు ఆగస్టు 16 (ప్రభాతవార్త) :** విద్య ద్వారానే ఉన్నతిని సాధించగలమని విద్యార్థులు గ్రహించుకోవాలని ఎస్‌బిఐ సీనియర్ మేనేజర్ మధిర హరీష్ తెలియజేశారు. వేమూరు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గాలి పిచ్చమ్మ, వెంకయ్య జ్ఞాపకార్థం వారి కుమార్తె ఎన్ఆర్ఎస్‌ప శాస్త్రవేత్త జి.మీనాకుమారి ద్వారా అందించే



మెమోరియల్ స్కాలర్షిప్లను ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అధ్యక్షతన జరిగిన సభలో హరీష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివిన నాడే మంచి ఫలితాలు సాధించగలరన్నారు. దాతలు అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగపరుచుకుంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన కె.హర్షిత, ద్వితీయ బహుమతి సాధించిన ఎస్.కె.బాజీ, పి.రజనీలకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాలి రాజేష్, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

17-8Pg5_17-8Pg5.qxd 16/Aug/26 10:28 PM Page 1



# సముద్రంలో నిప్పుల తుఫాను!






❖70యేళ్ల రికార్డ్ బ్రేక్ దిశగా ఎల్ నినో ❖మారుతున్న వాతావరణ సరళి ❖వర్షపాతం, ఉష్ణోగ్రతలు, కరవుపై ప్రభావం, ❖నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ అంచనా ❖ ఇక ఆశలన్నీ ఈశాన్యపవనాలపైనే

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** వర్షాకాలం ప్రారంభమై దాదాపు రెండు నెలలు కావొస్తోంది. కానీ వర్షాలు మాత్రం 'ఒక్కసారి వచ్చిపోమ్మ మెరుపుతీగ' అన్నట్టు ఇలా వచ్చి అలా వెళ్తున్నాయి. ఇక ముందైన వర్షాలు రాకపోతాయా? అని ఓ పక్క రైతులు ఆకాశంవైపు దిగాలుగా చూస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఓఎఎ) చేదు వార్తతో పాటు శుభవార్త కూడా చెప్పింది. వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఎల్ నినో బిగ్ షాక్ ఇచ్చింది. ఉష్ణమండల పసిఫిక్ మహాసముద్రంలో ఈ ఎల్ నినో భూతం వేగంగా బలపడుతోంది. ఇది 2026 అక్టోబర్-డిసెంబర్ నాటికి, 1950 తర్వాత నమోదైన మిగతా ఎల్ నినోల తీవ్రత కంటే 69శాతం ఎక్కువగా ఉండొచ్చని నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. ఎన్ఓఎఎ అంచనా ప్రకారం, ప్రస్తుతం ఏర్పడుతున్న సూపర్ ఎల్ నినో ఇప్పటివరకు నమోదైన వాటిలో అత్యంత బలమైన సంఘటనగా నిలిచేందుకు దాదాపు 69శాతం అవకాశం ఉంది. గతంలో, ఈ సంఘటన "చారిత్రక రికార్డులలోని అతిపెద్ద ఎల్ నినో సంఘటనలలో ఒకటిగా" నిలిచే అవకాశం ఉందని ఎన్ఓఎఎ అంచనా వేసింది. ఈ ఎల్ నినో ఎంత వేగంగా తీవ్రమవుతోందనే దానితో పాటు, ఇది శరదృతువు చివరిలో, శీతాకాలం ప్రారంభంలో గతంలో అనుకున్న దానికంటే బలమైన స్థాయిలో గరిష్ట స్థాయికి చేరుకుం టుందని కంప్యూటర్ మోడల్ మార్గదర్శకాలు దాదాపు ఏకగ్రీవంగా చూపించడం వల్ల, అంచనాలో ఈ మార్పు ప్రధానంగా వచ్చింది. ఎల్ నినో అనేది మధ్య, తూర్పు ఉష్ణమండల పసిఫిక్‌లో సగటు కంటే ఎక్కువ వేడి సముద్ర ఉష్ణోగ్రతలతో కూడిన ఒక వాతావరణ చక్రం. ఈ వెచ్చని నీరు మేఘాలు, భారీ వర్షపాతం ద్వారా వాతావరణంలోకి అధిక పరిమాణంలో వేడిని బదిలీ చేస్తుంది. దీని ఫలితంగా, ప్రపంచవ్యా ప్తంగా వాతావరణ సరళి మారుతుంది. ఇది ఇండోనేషియా, ఆస్ట్రేలియాలో కరువుకు, దక్షి ణ అమెరికాలోని కొన్ని ప్రాంతాలలో వరదలకు, ఇతర ప్రాంతాలలో అనేక ఇతర ప్రభా వా లకు దారితీస్తుంది. ఉష్ణమండల పసిఫిక్‌లోని ఒక ప్రామాణిక ప్రాంతంలో సగటుతో పోలిస్తే సముద్రపు ఉష్ణోగ్రతలు ఎంత వేడిగా ఉన్నాయనే దాని ఆధారంగా ఎల్ నినో తీవ్రతను నిర్ణయి స్తారు. ఈ సంఘటన, దాని తీవ్రతలో మునుపటి రికార్డు హోల్డర్‌గా ఉన్న 1982-83 మధ్య సంభవించిన భారీ సూపర్ ఎల్ నినోను కూడా మించిపోతుందని ఎన్ఓఎఎ అంచనా వేస్తోంది.

ఇదే విషయాన్ని భారత భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ పార్లమెంటు ముందు సైతం తీసుకొచ్చింది. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది చివరి త్రైమాసికంలో తీవ్ర వాతావరణ పరిస్థితుల ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.

**నైరుతి రుతుపవనాల్లో కనిపించని వర్షపాతం**

పసిఫిక్ మహాసముద్రంలోని నీరు వేడెక్కడం నైరుతి రుతుపవనాలపై ప్రతికూల ప్రభావం చూపిస్తోంది. ఈ కారణంగానే గతంలో పోల్చుకుంటే ఈ ఏడాది వర్షపాతం చాలా తక్కువగా నమోదైంది. భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం, దేశంలో జూన్ 1 నుంచి ఆగస్టు 14 మధ్య కాలంలో దీర్ఘకాలిక సగటులో కేవలం 90శాతం మాత్రమే నమోదయ్యే అవకాశం ఉంది. అంటే ఇది సాధారణం కంటే చాలా తక్కువ అని ఐఎండి స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా మరో శుభవార్త కూడా చెప్పింది. ఈ ఎల్‌నినో ప్రభావం సాధారణంగా నైరుతి రుతు పవనాల వర్షాలను తగ్గించినప్పటికీ, అక్టోబర్-డిసెంబర్ మధ్య దక్షి ణ భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తమిళ నాడు ప్రాంతాలలో ఈశాన్యరుతుపవనాల రాక కొనసాగుతుంది. ఆ రుతువప నాలపై ఇది పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని అంచనావేసింది. అంటే రాబోయే రోజుల్లో ఈశాన్య రుతుపవనాలతో వర్షాలు పెరిగే అవకాశంఉంది. ప్రస్తుతం హిందూ మహాసముద్రంలో బలపడుతున్న పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్ పరిస్థి తులను వాతావరణ శాస్త్రవేత్తలు నిశితంగా గమనిస్తున్నారు. ఒక వేళ ఈ ఓషన్‌డైపోల్ కనుక అక్కడే స్థిరపడితే దక్షి ణాది రాష్ట్రాలపై ఎల్‌నినో చూపే ప్రతికూల ప్రభా వం తగ్గి, వర్షాలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని




## మా పైలట్లను బంధించిన ఖతార్

### ఇరాన్ తాజా ఆరోపణ, ఆ ప్రచారంలో నిజంలేదన్న ఖతార్

**దోహా, ఆగస్టు 16:** తమ సైన్యానికి చెందిన ముగ్గురు పైలట్లను ఖతార్ బంధించిందని, వారిని వెంటనే విడిచిపెట్టాలని ఇరాన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఖతార్ ప్రభుత్వానికి సూచించింది. అయితే, ఇరాన్ ఆరోపణలను ఖతార్ ఖండించింది. తాము పైలట్లను బంధించలేదని, ఈ ప్రచారంలో నిజం లేదని పేర్కొంటూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అమెరికా, ఇరాన్ యుద్ధం ప్రారంభమై దాదాపు ఆఉ నెలలు కావస్తోంది. ఇజ్రాయెల్, అమెరికా కలిసి దాడి చేశాయి. ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌తోపాటు అమెరికా సైనిక బేస్ కలిగిన ఇతర గల్ఫ్ దేశాలపై దాడులకు దిగిన సంగతి తెలిసిందే. దుబాయ్, యుఎఇ, సౌదీ, ఖతార్, బహ్రెయిన్ వంటి దేశాలలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేసింది. ఈ క్రమంలో గత ఏప్రిల్‌లో ఖతార్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ వైమానిక దాడులకు దిగింది. యుద్ధ విమానాలతో దాడి చేసింది. అయితే, ఖతార్‌లోని అమెరికా సైన్యం ఈ విమానాల్ని కూల్చివేసింది. ఈ ఘటనలో ముగ్గురు పైలట్లు, విమానాల నుంచి దూకి తమను తాము రక్షించుకున్నారని ఇరాన్ చెబుతోంది. అయితే, ఖతార్ భూభాగంలో దిగిన ముగ్గురు పైలట్లను ఆ దేశం బంధించిందని ఇప్పుడు ఇరాన్ ఆరోపిస్తున్నది. నెలలు గడుస్తున్నా వారిని తమకు అప్పగించడం లేదని చెబుతోంది. ఇరాన్‌కు చెందిన ఎస్‌యు-24 విమానాల్ని ఖతార్ కూల్చివేయడంతో, ఆ విమానాల్లోని జావేద్ సలేహి, అబ్దోల్మాజిద్ దష్తియన్, ఒమ్రన్ బెహ్రావేషియన్ అను ముగ్గురు పైలట్లు ఖతార్ సైన్యానికి చిక్కారని, వారిని విడిచిపెట్టాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. అయితే, ఇరాన్ వాదనను ఖతార్ కొట్టేసింది. తమ వద్ద ఇరాన్ సైనికులు ఎవరూ లేరని చెబుతోంది. ఈ మేరకు ఖతార్ విదేశాంగ శాఖ ప్రతినిధి మాజెద్ అల్ అన్సారీ సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. తాము విమానాలు కూల్చిన ఘటనలో సైనికుల కోసం పూర్తి స్థాయిలో సోదాలు, సహాయక చర్యలు చేపట్టామని వివరించింది. అయితే, తమకు ఏ ఒక్క సైనికుడు దొరకలేదని చెప్పింది. ఇదే సమయంలో ఒక సైనికుడికి సంబంధించిన అస్థికలను గతంలోనే ఇరాన్‌కు అందజేశామని పేర్కొంది. అంతేకాదు ఈ ఆరోపణలు గతంలోనే వచ్చాయన్నారు. అప్పుడు ఇరాన్‌కు ఒక ప్రతిపాదన పంపినట్లు పేర్కొన్నారు. ఇరాన్ అధికారులు, ఖతార్‌లో పర్యటించి, పూర్తిస్థాయి సోదాలు జరుపుకోవచ్చని చెప్పామన్నారు. కానీ, ఈ అంశంపై ఇరాన్ ఇంకా స్పందించలేదని చెప్పారు. ఇరాన్.. ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు చేస్తుందని విమర్శించారు. ఈ విషయంపై కొంతకాలంగా వివాదం కొనసాగుతున్నా ఇరు దేశాలు తమ వాదనకు కట్టుబడి ఉన్నాయి.

## భారత స్వాతంత్ర్య వేడుకలు గిన్నిస్ రికార్డు

**న్యూయార్కు, ఆగస్టు 16:** అమెరికాలో భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. న్యూయార్క్ ట్రైస్టేట్ ప్రాంతంలోని భారతీయ అమెరికన్ సమాజం నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమం ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. అమెరికా 250వ వార్షికోత్సవం, భారత 80వస్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూజెర్సీలోని పార్సిపానీ వెటరన్స్ మెమోరియల్ పార్క్‌లో 1,300కు పైగా అమెరికా జెండాలను ఏర్పాటు చేశారు. భారత త్రివర్ణ పతాకాల మధ్య వాటిని 250 అనే సంఖ్య ఆకారంలో అమర్చారు. దీంతో అత్యధిక సంఖ్యలో జెండాస్తంభాల ఏర్పాటు విభాగంలో గిన్నిస్‌వరల్డ్ రికార్డు నమోదైంది. భారత స్వాతంత్ర్య దినోత్సవం, అమెరికా 250వ వార్షికోత్సవం ఒకేసారి రావడంతో ఈ ఏడాది వేడుకలకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. ఈ నేపథ్యంలో భారత్ 80, అమెరికా 250 పేరుతో ఆ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత్, అమెరికా మధ్య స్నేహబంధానికి, రెండు దేశాల ప్రజలను మరింత దగ్గర చేయడంలో భారతీయ అమెరికన్ సమాజం పోషిస్తున్న పాత్రకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. భారత టెక్నాలజీ సంస్థ జోహో మద్దతుతో న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ జనరల్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. భారీ సంఖ్యలో జెండాలను ఒక ప్రత్యేక ఆకృతిలో ఏర్పాటు చేయడం ద్వారా భారత్, అమెరికా మధ్య ఉన్న బంధాన్ని చాటే ప్రయత్నం చేశారు. భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూయార్క్ ట్రైస్టేట్ ప్రాంతంతో పాటు అమెరికాలోని పలు ప్రాంతాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్, ఐక్యరాజ్యసమితిలోని భారత శాశ్వత మిషన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. వీటికి పెద్ద సంఖ్యలో




ప్రవాస భారతీయులు హాజరయ్యారు. టైమ్స్ స్క్వేర్‌లో ఎఫ్ఐఎ నిర్వహించిన వార్షిక వేడుకలో భారత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. భారతీయ సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అమెరికాలోని పలు ప్రముఖ కట్టడాలు భారత త్రివర్ణ పతాకపు రంగులతో వెలిగిపోయాయి. న్యూయార్క్‌లోని ఎంపైర్ స్టేట్ బిల్డింగ్, బోస్టన్‌లోని ప్రుడెన్షియల్ సెంటర్ వంటి ప్రముఖ భవనాలు త్రివర్ణ రంగుల్లో దర్శనమిచ్చాయి. అమెరికాలోని పలు రాష్ట్రాల గవర్నర్లు కూడా ఆగస్టు 15ను భారత దినోత్సవం గా ప్రకటిస్తూ ప్రత్యేక ప్రకటనలు జారీ చేశారు. అమెరికా సెనేటర్లు, గవర్నర్లు, చట్టసభ సభ్యులు, వివిధ నగరాలు, పట్టణాలు భారతీయఅమెరికన్ సమాజం అందిస్తున్న సేవలను ప్రశంసించాయి.

## ఆత్మీయ నేస్తాలతో గడిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** జెన్ జీ స్టైల్లో ప్రధాని మోడీ పూర్తిగా సోషల్ మీడియాపై ఫోకస్ పెట్టారు. ఇటీవల ఆయన చేస్తున్న ఇన్స్టాగ్రామ్ పోస్టులే ఇందుకు నిదర్శనం. తాజాగా సోషల్ మీడియా స్టార్లు తమ డైలీ రొటీన్ ను పోస్ట్ చేసినట్లు మోడీ కూడా తన దినచర్యలో కీలక ఘట్టాన్ని మన ముందుకు తీసుకువచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతిని ఉద్దేశించి ప్రసంగించడానికి కొద్ది నిమిషాల ముందు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన అధికారిక నివాసంలో అత్యంత ఆత్మీయమైన క్షణాలను గడిపారు. 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లోని తన నివాస ప్రాంగణంలో రోజూవారీ దినచర్యలో భాగంగా నెమళ్లు, ఆవులకు ఆహారం తినిపిస్తున్న అరుదైన దృశ్యాలను ఆయన సామాజిక మాధ్యమ వేదికగా పంచుకున్నారు. దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్న 80వ స్వాతంత్ర్య వేడుకల వేళ ఈ భావోద్వేగపూరిత వీడియో నెటిజన్ల మనసులను అమితంగా ఆకట్టుకుంటోంది. తన నివాసంలోని మూగ జీవాలు తన కుటుంబ సభ్యులతో సమానమని ప్రధాని మోడీ తరచూ చెబుతుంటారు. ప్రతి రోజూ ఉదయాన్నే వాటికి దాణా అందించడం ఆయన నిత్యకృత్యం. స్వాతంత్ర్య దినోత్సవం కావడంతో ఎప్పటికంటే ముందే ఆయన ఎర్రకోటకు బయలుదేరాల్సి వచ్చింది. ఈ మార్పును గ్రహించినట్లుగా ఆవులు, అందమైన నెమళ్ల ఆయన కంటే ముందే దగ్గరకు వచ్చి వీడ్కోలు



పలికాయని మోడీపేర్కొన్నారు. నా మిత్రులకు ఆహారం అందించడం రోజూ చేసేదే కానీ నిన్న ఉదయం నేను తొందరగా వెళ్తున్నానని గ్రహించి అవి నన్ను కలిసేందుకు వచ్చాయంటూ ఆయన ఇన్స్టాగ్రామ్‌లో రాసుకొచ్చారు. పీఎం నివాసంలో కనిపిస్తున్న పశువులలో ఆంధ్రప్రదేశ్ ప్రాచీన, అరుదైన రకానికి చెందిన పుంగనూరు జాతి ఆవులు కూడా ఉండటం గమనార్హం. వీటితో పాటు అందమైన నెమళ్లకు ఆయన సొంత చేతులతో ధాన్యాన్ని, దానాను అందిస్తున్న దృశ్యాలు ప్రధాని వ్యక్తిత్వంలోని మరొక భావోద్వేగ కోణాన్ని ఆవిష్కరించాయి. గతంలో కూడా ఆయన తన ప్రశాంతమైన ఉదయపు నడక సమయంలో వీటితో గడిపిన సందర్భాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

### అమెరికాలో వరుస కాల్పుల కలకలం

## నిందితుడు సహా ఆరుగురు దుర్మరణం

**వాషింగ్టన్, ఆగస్టు 16:**అమెరికాలో వరుస కాల్పుల ఘటనలు కలకలం రేపాయి. కెంటకీ రాష్ట్రంలోని లెక్సింగ్టన్‌లో గల ఓ పార్కులో జరిగిన ఈ కాల్పుల్లో ఐదుగురు మృతి చెందారు. మృతుల్లో 16 యేళ్ల బాలుడు సహా నలుగురు పెద్దలు ఉన్నారు. మరో 13యేళ్ల బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. తొలుత ఓ నివాసంలోకి ప్రవేశించిన దుండగుడు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో ముగ్గురు మృతి చెందారు. అనంతరం అక్కడి నుంచి పరారై మరో ఇంటికి వెళ్లి కాల్పులు జరపడంతో మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఆ తర్వాత సమీప అటవీ ప్రాంతంలో మరో మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఈ ఘటనకు పాల్పడినట్లు అనుమానిస్తున్న చాడ్ హిక్‌మన్ (39) మృతదేహం కూడా అదే అటవీ ప్రాంతంలో లభ్యమైంది. దాంతో ఈ ఘటనలో నిందితుడి ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోంది. డెట్రాయిట్‌కు సుమారు 170 మైళ్ల (270 కిలోమీటర్ల) దూరంలోని ఓ ఇంట్లో కాల్పులు జరిగినట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఇంట్లో తనిఖీలు చేపట్టిన అధికారులు 16 యేళ్ల బాలుడు, 45 యేళ్ల వ్యక్తి,



40 యేళ్ల మహిళ మృతదేహాలను గుర్తించారు. అదే ఇంట్లో 13 యేళ్ల బాలిక కూడా తుపాకీ గాయాలతో కనిపించింది. ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు తెలిపారు. కాల్పుల తర్వాత నిందితుడు అక్కడి నుంచి పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతడి కోసం మస్కీ కౌంటీలో భారీగా గాలింపు చేపట్టారు. నిందితుడి కోసం గాలింపు కొనసాగుతున్న సమయంలో మరో ఇంట్లో 53 యేళ్ల వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అతడు కూడా తుపాకీ గాయాలతో మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. దాంతో నిందితుడే ఈ హత్య కూడా చేసి పరారయ్యాడని భావించిన పోలీసులు, అతడి కోసం విస్తృతంగా గాలించారు. హిక్‌మన్ ఎలా మృతి చెందాడు? కాల్పులకు కారణమేంటి? అనే విషయాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వందేమాతరం గీతాన్ని అవమానించారంటూ సోనియాపై ఫిర్యాదు

**మంగుళూరు, ఆగస్టు 16:** వందేమాతరం గేయాన్ని అవమానించారంటూ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీపై కేసు నమోదైంది. కర్ణాటకలోని మంగళూరుకు చెందిన బీజేపీ నాయకుడు వికాస్ పుట్టూర్ స్థానిక ఉర్వా పోలీస్ స్టేషన్‌లో



ఫిర్యాదు చేశాడు. శనివారం ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల సందర్భంగా వందేమాతరం గేయాన్ని సోనియా అవమానపరిచారని, ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొ న్నారు. వెంటనే ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరాడు. ఒకవేళ పోలీసులు లేదా రాష్ట్ర ప్రభుత్వం తగిన రీతిలో స్పందించకుంటే కర్ణాటక హైకోర్టును ఆశ్రయిస్తానని పేర్కొన్నాడు. వందేమాతరం గేయాన్ని కాంగ్రెస్ అవమానించి, చారిత్రకంగా తప్పు చేసిందని బీజేపీ నేత పుట్టూర్ అన్నారు. జాతీయ పతాకం ఎగరేసే సమయంలో వందేమాతరం ప్లే అవుతున్నప్పుడు సోనియా గాంధీ ఆటంక పరిచారని, గేయాన్ని అవమానించారని విమర్శించాడు. ఈ గేయాన్ని అవమానించిన వారి హోదాకు, స్థాయికి అతీతంగా చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదులో కోరినట్లు వివరించాడు. రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా ఈ కేసుపై విచారణ జరపాలని పోలీసుల్ని కోరాడు. ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించిన అంశాల్ని పోలీసులు పరిశీలిస్తున్నారు. సోనియా గాంధీకి వ్యతిరేకంగా ఇప్పటివరకు ఇంకా ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని తెలుస్తోంది. భారత న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని, పుట్టూర్ స్పష్టం చేశాడు.

## బెంగాల్ అసెంబ్లీ మాజీ డి.స్పీకర్ అనుమానాస్పద మృతి

### టిఎంసి కార్యాలయంలో ఆయన మృతదేహాన్ని కనుగొన్న పోలీసులు



**కోల్‌కత్తా, ఆగస్టు 16:** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో తీవ్ర విషాదం, కలకలం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) సీనియర్ నాయకుడు, రాష్ట్ర అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ ఆశిష్ బెనర్జీ (80) అనుమానాస్పద స్థితిలో మరణించారు. బీర్భూమ్ జిల్లా రాంపూర్‌హాట్‌లోని తన నివాసానికి సమీపంలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఆయన మృతదేహం ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఈ ఘటనతో అధికార టీఎంసీ వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం నిమిత్తం రాంపూర్‌హాట్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. ఇది ఆత్మహత్యా లేక దీని వెనుక ఏదైనా కుట్ర ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆశిష్ బెనర్జీకి బెంగాల్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. రాంపూర్‌హాట్ నియోజకవర్గం నుంచి ఆయన ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. మమతా బెనర్జీ ప్రభుత్వంలో విద్య, వ్యవసాయ శాఖల మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా కూడా సేవలు అందించారు. అయితే, ఈ ఏడాది మొదట్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బీజేపీ అభ్యర్థి ధృవ సాహా చేతిలో ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత, జూన్‌లో బీర్భూమ్ జిల్లా టీఎంసీ కోర్ కమిటీ ఛైర్మన్ పదవికి కూడా ఆశిష్ బెనర్జీ రాజీనామా చేశారు. అప్పటి నుంచి ఆయన రాజకీయంగా కొంత ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో టీఎంసీకి కంచుకోటగా ఉన్న బీర్భూమ్ జిల్లాలో ఇటీవలి ఎన్నికల్లో బీజేపీ అనూహ్యంగా 6 స్థానాలు గెలుచుకోవడం టీఎంసీకి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఈ రాజకీయ పరిణామాలు కూడా జిల్లా నేతలపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. ఆశిష్ బెనర్జీ మరణవార్త తెలియగానే ఆయన నివాసం వద్దకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చిన తర్వాతే మృతికి గల కచ్చితమైన కారణాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు.

## కోటి ఇస్తే అసోం సిఎంను హతమారుస్తానన్న నిందితుడి అరెస్టు

**గువాహతి, ఆగస్టు16:** తనకు కోటి రూపాయిలు ఇస్తే అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మను హత్య చేస్తానని అందుకు తన సెల్ నంబర్‌ను సంప్రదించాలంటూ ప్రకటన చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి తండ్రి, సోదరుడితోపాటు మరో వ్యక్తిని అరెస్ట్ చేశామని అస్సాం పోలీసులు వెల్లడించారు. మోరిగావ్ జిల్లాలో శనివారం రాత్రి ఈ ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. సీఎం శర్మ హత్యకు సోషల్ మీడియాలో ప్రకటించిన సెల్ నంబర్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేపట్టినట్లు వారు వివరించారు. దీనిపై విచారణ చేపట్టగా ఆ నంబర్ అబ్దుల్ ముతాలేబ్ పేరు మీద ఉందని అన్నారు. అతడు వృత్తిరీత్యా టైలర్‌గా జీవనంగా సాగిస్తున్నారని పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని గువాహతిలోని



ఖానాపారాలో శుక్రవారం సీఎం హిమంత బిశ్వ శర్మ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మీడియాలో లైవ్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా అస్సాం సీఎంను తాను హత్య చేస్తానని ప్రకటించాడు. అందుకు కోటి రూపాయిలు ఇస్తే ఆ పని చేస్తానని వెల్లడించారు. అందుకు తన సెల్ నంబర్ సంప్రదించాలని సోషల్ మీడియాలో ప్రకటించాడు. అదే సమయంలో పాకిస్థాన్‌ను అనుకూలంగా భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశాడు. దీంతో ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. దాంతో భూరగావ్ పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో సెల్ నంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టి అబ్దుల్ ముతాలేబ్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం అతడి తండ్రి, సోదరుడితోపాటు మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారందరిని పోలీసులు విచారిస్తున్నారు. ఈ ప్రకటన అబ్దుల్ ముతాలేబ్ ఒక్కరే చేశారా లేకుంటే దీని వెనుక ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. సోషల్ మీడియాలో వచ్చిన బెదిరింపు ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు చెప్పారు. ఆ కేసుకు సంబంధించి అందుబాటులో ఉన్న డిజిటల్ ఆధారాలను కూడా పరిశీలిస్తున్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు వివరించారు.

## జార్ఖండ్ కూటమి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించండి

### రాహుల్ గాంధీకి నిరసనకారుల అల్టిమేటమ్

**రాంచి, ఆగస్టు 11:** జార్ఖండ్‌లో జేఎంఎం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించాలని ఆ పార్టీ నేత రాహుల్ గాంధీని విద్యార్థి నిరసనకారులు డిమాండ్ చేశారు. ఆగస్ట్ 20న సీఎం హేమంత్ సొరెన్ నివాసాన్ని ముట్టడిస్తామని వారు స్పష్టం చేశారు. జార్ఖండ్‌లో నిర్వహించిన నియామక పరీక్షలలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న విద్యార్థులు గత 22 రోజులుగా నిరసనలు కొనసాగిస్తున్నారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాంచిలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. తమ డిమాండ్లపై స్పందించని సీఎం హేమంత్ సొరెన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్ట్ 20న ముఖ్యమంత్రి నివాసాన్ని మేం ముట్టడిస్తాం. జేఎంఎం, కాంగ్రెస్ రెండూ మాతో రాజకీయాలు చేస్తున్నందున ఆయన రాజీనామాను మేం కోరుతున్నాం. ఒకవేళ ముఖ్యమంత్రి మా మాట వినకపోతే, జేఎంఎం నేతృత్వంలోని కూటమికి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మద్దతు ఉపసంహరించుకోవాలని కూడా మేము



డిమాండ్ చేస్తున్నామని జేపీఎస్సీ జేఎస్ఎస్సీ రిఫార్మ్స్ మంచ్ నాయకుడు రవీంద్ర పాశ్వాన్ అన్నారు. 24 జిల్లాల్లోనూ ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మలను దహనం చేస్తామని నిరసనకారులు తెలిపారు.

# సంక్షిప్త వార్తలు

## జార్ఖండ్‌లో ఆటోరిక్షా బైక్ ఢీ: ఆరుగురు మృతి

**రాంచీ, ఆగస్టు 16:** జార్ఖండ్ రాష్ట్రంలో ఘోరరోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. లతేహార్ జిల్లాలో ఓ కంటైనర్ ట్రక్కు అదుపు తప్పి ఆటో రిక్షా, బైక్‌ను ఢీకొట్టడంతో చిన్నారి సహా ఆరుగురు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల నప్రకారం వేగంగా వచ్చిన ట్రక్కు ఆటో, బైక్‌ను ఢీకొట్టడంతో చంద్వాపోలీస్ స్టేషన్ పరిధిలోని దేద్ తంగవాలోయలో పడింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ రగిబ్‌ఖాన్ (35),అఫసారి ఖాటూన్(40), ఆమె కుమారుడు అస్జాద్ (7)ఉన్నారని, మరో ముగ్గురి వివరాలు తెలియాల్సి ఉందని చంద్వా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ మనోరంజన్ ప్రసాద్ తెలిపారు.

## బర్త్‌డేకేక్‌లో చచ్చిన బల్లి: 11 మందికి అస్వస్థత



**ముంబై, ఆగస్టు16:** బర్త్‌డే కేక్‌లో చచ్చిన బల్లి కనిపించింది. ఆ కేక్ తిన్న 11మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు దీనిపై దర్యాప్తు చేపట్టారు.మహారాష్ట్రలోని నలసోపారాలో ఈసంఘటనజరిగింది. ఒకరి పుట్టిన రోజు వేడుక పలువురిని ఆసుపత్రి పాలు చేసింది.బర్త్‌డే కేక్‌లో చచ్చిన బల్లి కనిపించింది.అది తిన్నతర్వాత 11మంది ఫుడ్‌పాయిజనింగ్‌కు గురయ్యారు.ఏడుగురుపిల్లలు,నలుగురు మహిళలు కడుపు,ఛాతిలో నొప్పితో బాధపడ్డారు.

## ప్రధాని మోడీపై అనురాగ్ కశ్యప్ సెటైర్లు



**ముంబయి, ఆగస్టు 16:**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీచేసిన దిమాగీ నక్సల్ (మేధో నక్సల్) వ్యాఖ్యలపై ప్రముఖ సినీ దర్శకుడు అనురాగ్ కశ్యప్ తీవ్రంగా స్పందించారు. యువతపై రాజకీయ ముద్రలు వేయడం కన్నా,వారికి విద్యా బుద్ధులు నేర్పడం, విమర్శనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం, అవసరమైతే థెరపీ ద్వారా వారిని అర్థం చేసుకోవడం ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడి యాలో పెద్ద చర్చకు దారితీశాయి. సోషల్ మీడియా వేదికగా ప్రధాని వ్యాఖ్యలపై అనురాగ్ కశ్యప్ స్పందిస్తూ, నేటి రాజకీయ భాష యువతరం ఆందోళనలను, వారి ఆలోచనా విధానాన్ని ప్రతిబింబిస్తోందా అని ప్రశ్నించారు.

## మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది ఇంటిపై జాతీయ జెండా



**శ్రీనగర్, ఆగస్టు 16:** జమ్మూ కశ్మీర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఓఆసక్తికరమైన దృశ్యం అందరి దృష్టిని ఆకర్షించింది. భద్రతాదళాల మోస్ట్‌వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న లష్కరే తోయిబా టాప్‌కమాండర్ అబిద్ రంజాన్ షేక్ తల్లిదండ్రులు తమ ఇంటిపై మువ్వన్నెలజెండాను ఎగరేసి దేశభక్తిని చాటుకున్నారు. షోపియాన్‌లోనివారి నివాసంపై తల్లి,తండ్రి ఇద్దరూ కలిసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) నుంచి కార్య కలాపాలు సాగిస్తున్న అబిద్ రంజాన్ షేక్, లోయలో జరిగిన అనేక ఉగ్రవాద దాడుల్లో కీలక సూత్రధారిగా ఉన్నాడు.

## భార్యను హత్యచేసిన బిఎస్ఎఫ్ జవాన్



**చండీగఢ్, ఆగస్టు 16:** బోర్డర్ సెక్యూరిటీఫోర్స్ (బీఎస్ఎఫ్)జవాన్‌గా పని చేస్తున్న అమర్‌జిత్ సింగ్ సెలవుపై ఇంటికి వచ్చి భార్య రమాతో గొడవ నేపథ్యంలో ఆమెను కొట్టడంతో మరణించింది. అయితే టెర్రస్ పైనుంచి కిందపడి తీవ్రంగా గాయపడినట్లు భార్య కుటుంబ సభ్యులకు సమా చారమిచ్చాడు. ఆమహిళ శరీరంపై పలు గాయాలు ఉండటంతో అను మానించిన ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పంజాబ్‌లోని హోషియార్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది.

## ఎయిర్‌పోర్టులో ప్యాసింజర్‌వద్ద గన్‌పేలి ఇద్దరికి గాయాలు

**వారణాసి, ఆగస్టు 16:** వారణాసి ఎయిర్‌పోర్టులో ఒక ప్యాసింజర్ గన్ తీసుకెళ్తుండగా, అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఉన్నట్లుండి గన్‌పేలిపోయింది. ఈఘటనలో ఇద్దరికి గాయాల య్యాయి. వారణాసిలోని లాల్‌బహదూర్ శాస్త్రిఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఆదివారం ఉదయం 9.30గంటలకు ఈఘటన జరిగింది.అజాంగడ్‌కు చెందిన కమ్లేష్ రాయ్ అనే ప్రయాణికుడు తనభార్యతో కలిసి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఐఎక్స్1810 అనే విమానంలో ముంబై వెళ్లేందుకు ఎయిర్పోర్టుకు వచ్చాడు.

MN 10 final:MN 10 final 01/01/2001 09:57 Page 1



## మహిళలు స్వశక్తి తో రాణించాలి : మాదిగ కార్పొరేషన్ చైర్మన్ డా.ఉండవల్లి శ్రీదేవి

తెనాలి ఆగస్ట్16(ప్రభాతవార్త): మహిళలు స్వశక్తి తో అన్ని రంగాల్లో రాణించాలని, మహిళల అభ్యున్నతికి హ్యాండ్ తోడ్పాటు అభినందనీయమని, రానున్న రోజుల్లో ప్రభుత్వం నుంచి మహిళలకు పెద్దఎత్తున రుణాలు అందిస్తుందని,ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పేర్కొన్నారు.మహిళలు స్వశక్తిగా రాణించగలిగితేనే కుటుంబం అభివృద్ధి



చెందుతుందని ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పేర్కొన్నారు. రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో హ్యాండ్(హ్యూమన్ యాక్షన్ ఫర్ నీడ్ అండ్ డవలెప్మెంట్)సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ దోగిపర్తి శైలజ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి ఉచిత శిక్షణ కేంద్రం డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆదివారం ప్రారంభించారు.తొలుత దళితవాడలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ మహిళలకు హ్యాండ్ సంస్థ ద్వారా ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్లు, విస్తర్ల తయారీ,బ్యూటీషియన్ల శిక్షణ కేంద్రం ప్రారంభించడం సంతోషమని పేర్కొన్నారు.మహిళల అభివృద్ధికి తోడ్పాటు నిస్తున్న శైలజ అభినందనీయురాలని సూచించారు.మహిళలు స్వశక్తిగా రాణించగలిగితేనే కుటుంబంతో పాటు సమాజం అభ్యున్నతి చెందుతుందని తెలిపారు.రాబోయే రోజుల్లో మాదిగ కార్పొరేషన్ ద్వారా రూ.2లక్షల నుంచి రూ.10 లక్షల వరకు మహిళలకు ప్రభుత్వం రుణాలు ఇస్తుందని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ఎంపీడీఓ అత్తోట దీప్తి మాట్లాడుతూ,గతంలో కూడా శైలజ మహిళల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారని,మహిళల కోసం ప్రారంభించిన ఈ శిక్షణ కేంద్రాన్ని మహిళలు వినియోగించుకోవాలని అన్నారు. డాక్టర్ గోగిపర్తి శైలజ మాట్లాడుతూ, మాహిళలకు ఉపాధి కల్పించేందుకు కొలకలూరుతో పాటు గుడివాడ,ఖాజీపేట,మున్నంగి, వల్లభాపురం గ్రామాలలో ఉచిత శిక్షణ కేంద్రాలు త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మైనర్ బాబు, తెదేపా రాష్ట్ర నాయకులు,మాస్ పౌండర్ సుద్ధపల్లి నాగరాజు, బాపట్ల జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మొవ్వా శరత్ చంద్ర,చొప్పర రత్న కుమారి,చొప్పర కమల్, కొలకలూరి కిషోర్,సుద్ధపల్లి ప్రశాంత్,గొరికపూడి అఖిల్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు ఓట్లే... గెలుపు తీర్పు!

## ఎల్‌వీఆర్ క్లబ్ కార్యదర్శిగా లావు వెంకట సుబ్బారావు..

### విజేత సుబ్బారావుకు 620, స్వరాజ్యరావుకు 616 ఓట్లు

**గుంటూరు లీగల్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** 128 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన కొరిటపాడు ఎల్‌వీఆర్ క్లబ్ కార్యదర్శి పదవికి జరిగిన మధ్యంతర ఎన్నికల్లో లావు వెంకట సుబ్బారావు విజయం సాధించారు. పోటీలో ముగ్గురు అభ్యర్థులు ఉన్నప్పటికీ, ఇద్దరి మధ్య మాత్రమే హోరాహోరీగా సాగిన పోరులో సమీప ప్రత్యర్థి గౌర్నేని స్వరాజ్యరావుపై నాలుగు ఓట్ల తేడాతో సుబ్బారావు గెలుపొందారు. దీంతో 202527 పదవీకాలంలో మిగిలిన సుమారు 16 నెలల పాటు క్లబ్ కార్యదర్శిగా సుబ్బారావు కొనసాగనున్నారు. 1498 మంది సభ్యులకు ఓటు హక్కు ఉండగా, ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో 1,245 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. లావు వెంకట సుబ్బారావుకు 620 ఓట్లు, గౌర్నేని స్వరాజ్యరావుకు 616 ఓట్లు, బాలినేని లక్ష్మీ తిరుపతి శ్రీనివాస్ (నాని)కి కేవలం 7 ఓట్లు మాత్రమే వచ్చాయి. మరో రెండు ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి. దీంతో సుబ్బారావు నాలుగు ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. మొత్తం పోలింగ్ 83.11 శాతంగా నమోదైంది. గత కార్యదర్శి యర్రమనేని రామకృష్ణ మే 24న అకాల మరణం చెందడంతో కార్యదర్శి పదవి ఖాళీ అయింది. క్లబ్ బైలాస్ ప్రకారం మధ్యంతర ఎన్నిక నిర్వహించేందుకు పాలకవర్గం నిర్ణయించి, ఎన్నికల అధికారిగా నార్నే బాబూజీరావును నియమించింది. నోటిఫికేషన్ అనంతరం పలువురు ఆశావహులు పోటీకి ఆసక్తి చూపగా, చివరకు గౌర్నేని స్వరాజ్యరావు, లావు వెంకట సుబ్బారావు, బాలినేని లక్ష్మీ తిరుపతి శ్రీనివాస్ (నాని) బరిలో నిలిచారు. క్లబ్ కార్యదర్శి పదవికి రాజకీయ ప్రాధాన్యత కూడా సంతరించుకోవడంతో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు తాజా, మాజీ ప్రజాప్రతినిధులు అభ్యర్థులకు తమ మద్దతు తెలుపుతూ, వారి గెలుపు కోసం విస్తృతంగా ప్రయత్నించారు. చివరి వారం రోజులుగా అభ్యర్థులు ముమ్మర ప్రచారం నిర్వహించగా, ఆదివారం జరిగిన పోలింగ్‌తో ఉత్కంఠకు తెరపడింది. ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారి నార్నే బాబూజీరావు పటిష్టమైన ఏర్పాట్లతో, పారదర్శకంగా నిర్వహించారు.



ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. లావు వెంకట సుబ్బారావు కార్యదర్శిగా ఎన్నికైనట్లు ప్రకటించడంతో ఆయన అనుచరులు, మద్దతుదారులు హర్షం వ్యక్తం చేశారు. ఉదయం 9 గంటల నుంచే క్లబ్బు సభ్యులు, కార్యదర్శి అభ్యర్థుల మద్దతుదారులు భారీగా తమ అనుయాయులతో క్లబ్‌కు చేరుకోవడంతో లాడ్జి సెంటర్ నుంచి కొరిటపాడు వరకు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో పోలీసులు అప్రమత్తమై ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు.అరండల్‌పేట సీ.ఐ కె. ఆరోగ్యరాజు ఆధ్వర్యంలో ఎస్సైలు కృష్ణబాజీ, సుబ్బారావు, తరంగిణి, అరండల్‌పేట, పట్టాభిపురం పోలీస్ స్టేషన్ల సిబ్బంది పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

## నవులూరులో గంగమ్మ తల్లి దేవరకు సారె సమర్పణ

**మంగళగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త**

నవులూరు గంగమ్మ తల్లి దేవర గుడిలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని గంగమ్మ తల్లి దేవరకు రుద్రు వారి ఆడపడుచులు ఆధ్వర్యంలో ఆదివారం సారె సమర్పించారు. నాగేంద్రస్వామి వారి పుట్ట వద్ద నుంచి మహిళలు సారెతో ఊరేగింపుగా బయలుదేరారు. ఊరేగింపు గ్రామ ప్రధాన రహదారి మీదుగా ట్యాంక్ సెంటర్, శివాలయం వీధి, రుద్రు వారి



బజార్, బత్తుల వారి బజార్ ల మీదగా గంగమ్మ తల్లి దేవర గుడి వరకు సాగింది. ఆయా గ్రామ సెంటర్లో మహిళా భక్తులు అమ్మవారి సారెకు నీరు వారపోసి పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు రుద్రు త్రిశూల, శ్రీనివాసరావు దంపతులు ఊరేగింపులో అమ్మవారికి పసుపు, కుంకుమలు, రెండు పొట్టేళ్లు సమర్పించారు. మేళ తాళాలు, కనక తప్పెట్లు, విచిత్ర వేషధారణల మధ్య ఊరేగింపు ఘనంగా సాగింది. గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది రుద్రు వారి ఆడపడుచులు అమ్మవారికి సారె సమర్పిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గంగమ్మ తల్లి దేవర గుడి కమిటీ అధ్యక్షులు రుద్రు శ్రీనివాసరావు, కమిటీ ప్రతినిధులు రుద్రు వీరరాఘవులు, సాంబశివరావు, తిరుపతయ్య, వెంకట శ్రీనివాసరావు, భక్త బృందం ప్రతినిధులు బత్తుల నాగరాజు, కొల్లి వెంకట్రావు, తాడిబోయిన గంగయ్య, తోట శ్రీను బాబు, రుద్రు గోపాలకృష్ణ, చంద్ తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్‌యూలో యాంటీ ర్యాగింగ్ చైతన్య ర్యాలీ

**తాడేపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** కెఎల్ విశ్వవిద్యాలయంలో నూతనంగా చేరిన విద్యార్థుల భద్రతను కాపాడటంతో పాటు ప్రాంగణంలో భయరహిత వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా విద్యార్థి సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ చైతన్య ర్యాలీని ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. వాల్యూ ఎడ్యుకేషన్ సెల్, ఫస్ట్ ఇయర్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ , ఉమెన్స్ డెవలప్‌మెంట్ సెల్, సెంటర్ ఫర్ ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీస్ (సి ఇఎ) సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రీన్ ఫీల్డ్ ప్రాంగణమంతటా నిర్వహించిన ఈ ర్యాలీలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పరస్పర గౌరవం, స్నేహపూర్వక వాతావరణం యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పారు.

**క్యాంపస్‌లో యాంటీ ర్యాగింగ్ ర్యాలీల ప్రాముఖ్యత:**

నూతన విద్యా సంవత్సరం ప్రారంభంలో ఇటువంటి ర్యాలీలు నిర్వహించడం వల్ల కొత్తగా చేరే విద్యార్థులలో మరియు వారి తల్లిదండ్రులలో ధైర్యం, నమ్మకం పెరుగుతాయి. ర్యాగింగ్ సంస్కృతిని ఉపేక్షి ంచబోమని స్పష్టం చేస్తూ, సీనియర్లు మరియు జూనియర్ల మధ్య ఆరోగ్యకరమైన స్నేహ సంబంధాలను పెంచడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి.ర్యాగింగ్ వల్ల కలిగే తీవ్ర పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు. ర్యాగింగ్ అనేది చట్టరీత్యా మరియు




విశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం తీవ్రమైన నేరమని అధికారులు స్పష్టం చేశారు. ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై ఈ క్రింది కఠిన చర్యలు ఉంటాయన్నారు. అకాడమిక్ చర్యలలో బాగంగా కళాశాల నుండి తక్షణ సస్పెన్షన్ లేదా శాశ్వత బహిష్కరణ (ఎక్స్‌పెల్), స్కాలర్‌షిప్ మరియు హాస్టల్ సౌకర్యాల రద్దు. పోలీసు కేసు నమోదు, అరెస్ట్ మరియు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందన్నారు. ఇతర విద్యాసంస్థల్లో ప్రవేశానికి అనర్హత, ప్రభుత్వ మరియు కార్పొరేట్ ఉద్యోగాలకు శాశ్వతంగా దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోవైస్ చాన్సులర్ డాక్టర్ జి. పార్థసారధి వర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, డాక్టర్ కె. రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కెఐ. పవన్ కుమార్, స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ కె. ఆర్. ఎస్. ప్రసాద్, అసోసియేట్ డీన్లు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఖాన్, ఉమెన్స్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ రూత్ రమ్య, ఎఫ్ఈడీ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణారెడ్డి, విఈసీ హెచ్ఓడీ డాక్టర్ పవన్ కుమార్, ఈవెంట్ కోఆర్డినేటర్ ఎ. విజయ రత్నం, సిఈఏ కోఆర్డినేటర్ డాక్టర్ వేంకటేశ్వర్లుతో పాటు విఈసీకి చెందిన మానసిక నిపుణులు (సైకాలజిస్ట్ లు), అధ్యాపకులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## అఖిలభారత విద్యార్థి పరిషత్ మంగళగిరి పట్టణ నూతన కమిటీ

**మంగళగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త :**

అఖిలభారత విద్యార్థి పరిషత్ మంగళగిరి పట్టణ నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్,



స్టేట్ మహిళా కో కన్వీనర్ ఎం పూర్ణిమాలక్ష్మి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం శాంతి స్వరూప్ విచ్చేసి నూతన కమిటీని ఎంపిక చేశారు. మంగళగిరి పట్టణ కార్యదర్శిగా కె కార్తీక్, వైస్ ప్రెసిడెంట్ మోహన్ మనోజ్, సిటీ సహ కార్యదర్శిగా దామర్ల కళ్యాణ్, సహ కార్యదర్శి ప్రసాద్ , మహిళా కన్వీనర్ బి చిన్ని, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ గా బి సుహాన, సౌత్ జోన్ ఇంచార్జ్ జి సోమంత్ సాయి, ఈస్ట్ జోన్ ఇంచార్జ్ వి రవి, వెస్ట్ జోన్ ఇంచార్జ్ సత్య , నార్త్ జోన్ ఇంచార్జ్ షేక్ సాజిద్ తదితరులు ఎంపిక అయ్యారు.

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుక

**రొంపిచర్ల,ఆగస్టు 16 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కల్లెక్టరేట్ లోని పి.జి.ఆర్.యస్ హాల్ లో ఆదివారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి ఉత్సవములను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బి.సి. సంక్షేమము మరియు సాదికారత అధికారి కె. శ్రీనివాసులు అధ్యక్షత వహించి, సర్దార్ గౌతు లచ్చన్న సేవలను కొనియాడారు. వారి సేవలను స్ఫూర్తిగా తీసుకోని అందరూ ముందుకు నడవాలని కోరారు. ఈ సందర్భంగా గౌతు లచ్చన్న సర్దార్ గౌతు లచ్చన్నరికి ఘనంగా నివాళులర్పించి, వారి చిత్రపతమును పులామాలలు వేశారు. ఈ కార్యక్రమానికి బి.సి. సంఘ పల్నాడు జిల్లా అధ్యక్షులు బాదుగున్నల శ్రీను, నరసరావుపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.వి.సుబ్బారావు, గౌడ సంఘ రాష్ట్ర కార్యదర్శి యడవల్లి కొండలు గౌడ్, నరసరావుపేట బార్ అసోసియేషన్ జాయిన్ సెక్రటరీ జి. రాజేష్, గౌడ సంఘ నాయకులు, బి.సి. కుల సంఘ నాయకులు హాజరయ్యారు.

## పేదలకు పెన్షన్లు నిత్యవసర వస్తువులు పంపిణీ

**గుంటూరు విద్య ఆగస్టు 16 ప్రభాతవార్త :** గుంటూరు స్థానిక సంగడిగుంట లోని చలమయ్య కాలేజీ సమావేశ మందిరము నందు ఆదివారం అవోపా అధ్యక్షులు కేవీ బ్రహ్మం అధ్యక్షతన 108 మంది పేదలకు పెన్షన్లు, నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాటన్ కార్పొరేషన్ విశ్రాంత అధికారి ఊటుకూరు వెంకటేశ్వర్లు మరియు ప్రముఖ మిర్చి వర్తకులు తుమ్మలపల్లి చంద్ర భాష్కరరావు పాల్గొన్నారు. ఊటుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాట్లాడుతూ అవోపా ఆధ్వర్యంలో ప్రతినెల 108 మంది పేదలకు



ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున పెన్షన్ ఇవ్వటము, వెయ్యి రూపాయలు విలువ చేసే నిత్యవసర వస్తువులు,విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వడం, మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచితముగా మందులు ఇవ్వడం అభినందనీయమని అవొప ద్వార నిర్వహించే కార్యక్రమాలకు తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపినారు. ఈ సందర్భంగా లక్ష రూపాయలు విరాళాన్ని అంద చేసినారు.అవోప కార్యదర్శి రాధాకృష్ణయ్య, ట్రెజరర్ మహంకాళి శ్రీనివాసరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మద్ది సాయి రమేష్, పెన్షన్ కన్వీనర్ వెంకట్రావు , మంచుకొండ శ్రీనివాసరావు, అడ్డగళ్ల రామారావు,నారాయణ, ఓంకార్, విఠల్, సునీల్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్పీ కార్యాలయంలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి

**నరసరావుపేట క్రైమ్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా అడిసినల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఆర్ డిఎస్పీ గాంధీరెడ్డి ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు,



ప్రజాసేవకుడు, రైతు–కూలీల హక్కుల పోరాట యోధుడు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌతు లచ్చన్న ప్రజల పక్షాన ఎల్లప్పుడూ నిలబడ్డ మహనీయుడని కొనియాడారు. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని, నిజమైన సేవ అనేది అధికారంలో కాకుండా, ప్రజల హృదయాలలో ఉండటంలోనే అని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం మాత్రమే కాక, రైతు–కూలీల సంక్షేమం కోసం చేసిన పోరాటం గౌతు లచ్చన్న మహోన్నతను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఆయన ఆశయాలు, విలువలు ఎప్పటికీ నశించవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ కృష్ణ, గోపినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ గోపిరెడ్డి ఉచిత మెగా వైద్యశిబిరంకు భారీ స్పందన

**నరసరావుపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త ::** పట్టణంలోని సుస్మిత ఆర్థో–ట్రామా కేర్ హాస్పిటల్‌లో తన తల్లితండ్రులు కీ.శే.గోపిరెడ్డి వెంకటేశ్వం రెడ్డి, సుబ్బాయమ్మల జ్ఞాపకార్థం వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిభిరంకు భారీ స్పంధన లభించింది. తొలుత తన తల్లితండ్రులు చిత్రపటాలకు నివాళులు అర్పించి వైద్యశిభిరం ప్రారంభించారు. డాక్టర్



గోపిరెడ్డితో పాటు న్యూరాలజిస్టు డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఎముకలు, కీళ్ల వైద్య సర్జన్ డాక్టర్ పి.బాలకృష్ణ ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి వచ్చిన సుమారు 1000మంది పేషెంట్లకు వైద్యసేవలు అందజేశారు. ఉచితంగా ఓపీ, రక్తపరీక్షలు, ఎక్స్‌రే, రూ.3వేలు విలువైన బోన్‌డెన్ సిటీ పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఎన్‌టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత ఆపరేషన్ చేస్తామని డాక్టర్ గోపిరెడ్డి వెల్లడించారు. భవిష్యత్‌లో కూడా ఇటువంటి వైద్యశిభిరాలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే పలువురు పార్టీ నాయకులు పాల్గొని పేషెంట్లకు మజ్జిగ, మంచినీరు అందజేశారు.

## ఉద్యోగుల సంక్షేమమే సంఘం లక్ష్యం


**నరసరావుపేట టౌన్, ఆగస్టు 16 ప్రభావం :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా యూనిట్ సభ్య సమావేశం ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు స్వర్ణ చిన్న రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘం గుర్తింపు దినోత్సాన్ని



నిర్వహించారు.2010లో రిజిస్టర్ అయిన సంఘంఎన్నోఅవాంతరాలను అధిగమించి జీఓ ఎంఎస్ నెం.103 ద్వారా రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిందని కార్యదర్శి చుక్కా వెంకటేశ్వర్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, వారికి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాల సాధన కోసం నిరంతరం పోరాడుతున్నామని అధ్యక్షుడు రామిరెడ్డిఅన్నారు.ప్రభుత్వం నుంచి రావాల్సిన ఐదు డీఏల బకాయిలు, పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని, 12వ పీఆర్సీని నియమించి ఐఆర్ విడుదల చేయాలని ఆర్గనైజింగ్ సెక్రటరీ కె. శ్రీనివాసరావు కోరారు. ఉద్యోగుల సస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు.కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ ఎస్. సుబ్రహ్మణ్యం, వైస్ ప్రెసిడెంట్ డా. రామకృష్ణయ్య, మహిళా ప్రతినిధి ఎం. ఫ్లోరెన్స్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం. కృష్ణయ్య, లక్ష్మి జ్యోతి, ఎన్. సూర్యకుమారి, షేక్ బాజీబాబు, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మర్రి రాజశేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి మనోహర్

**చిలకలూరిపేట,ఆగస్టు16,ప్రభాతవార్త :** శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ జన్మదిన సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాలు,ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ , నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు, యువ నాయకులు శ్రీ లావు



శ్రీకృష్ణదేవరాయలు గారు, పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతిక శుక్లా ,ఇతర అధికారులు, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ మర్రి రాజశేఖర్‌ని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీ మర్రి రాజశేఖర్ గారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కోర్టు ప్రాంగణాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట,ఆగస్టు16,ప్రభాతవార్త :** చిలకలూరిపేట పట్టణంలోని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి అడిషనల్ సివిల్ జడ్జ్ కోర్టు ప్రాంగణాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కే. నరేంద్ర రెడ్డి, అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎం. దేవస్తుదీపిక పాల్గొన్నారు.హైకోర్టు వారి ప్రత్యేక ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలోని అన్ని కోర్టు క్యాంపసెస్‌లో “స్వచ్ఛ వన మహోత్సవం“ నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఒక్కో కోర్టు పరిధిలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. మన జిల్లా వ్యాప్తంగా మొత్తం 500 చెట్లను వివిధ కోర్టు క్యాంపసెస్‌లో



నాటడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు చిలకలూరిపేట పి.డి.ఎం. కోర్టు మరియు ఏ.డి.ఎం. కోర్టు కాంపౌండ్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు. కోర్టు ప్రాంగణాలను పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా, పరిశుభ్రంగా ఉంచడంతో పాటు “క్లీన్ క్యాంపస్ గ్రీన్ క్యాంపస్“ గా మార్చడమే ఈ మహోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ వన మహోత్సవం విజయవంతం కావడానికి అందరూ నైతిక బాధ్యతగా స్ఫూర్తితో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పర్యావరణ హిత కార్యక్రమం ద్వారా రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ముగింపులో భాగంగా ప్రజలందరికీ మరియు న్యాయవాదులకు 80వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

## ఘన నివాళి

**చిలకలూరిపేట,ఆగస్టు16,ప్రభాతవార్త :** చిలకలూరిపేట పట్టణంలోని వాసవి నగర్ లో కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ ఇంచార్జి మద్దుల రాధాకృష్ణ వదిన మద్దుల లక్ష్మీ సామ్రాజ్యం భౌతికకాయానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినా మాజీమంత్రి వర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు .



## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పుష్కరిణి నిర్మాణానికి శ్రీకారం

**చిలకలూరిపేట,ఆగస్టు16,ప్రభాతవార్త :** తన సొంత నిధులతో పుష్కరిణి నిర్మాణానికి నడుం బిగించిన నియోజకవర్గ జనసేన యువనాయకులు, ప్రదాత మండలనేని చరణ్ తేచిలకలూరిపేట :శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దివ్యానుగ్రహంతో నిర్వహించబడుచున్న బ్రహ్మోత్సవ మహోత్సవములలో భాగంగా అత్యంత పవిత్రమైన చక్రస్నాన మహోత్సవమునకు పుష్కరిణి నిర్మాణము చేయుటకు నియోజక వర్గ జనసేన పార్టీ యువ నాయకులు, ప్రదాత శ్రీ మండలనేని చరణ్ తేజ గారు భక్తిశ్రద్ధలతో



ముందుకు వచ్చారు.భక్తజనుల ఆధ్యాత్మిక విశ్వాసములకు అనుగుణముగా, స్వామివారి బ్రహ్మోత్సవములు మరింత వైభవోపేతముగా నిర్వహించుటకు అవసరమైన పుష్కరిణి నిర్మాణమును తన సొంత నిధులతో ఆలయ ప్రాంగణమున చేపట్టుటకు ఆయన సంకల్పించారు.ఈ పుణ్యకార్యమునకు 2026 ఆగస్టు 17వ తేదీ, సోమవారము ఉదయం 11:16 గంటలకు శుభముహూర్తమున శ్రీకారం చుట్టనున్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దివ్యసన్నిధిలో ప్రారంభమగు ఈ పుష్కరిణి నిర్మాణ కార్యము భక్తజనులకు ఆధ్యాత్మికానందాన్ని పంచడంతోపాటు, చక్రస్నాన మహోత్సవ వైభవానికి మరింత శోభను చేకూర్చనున్నది.స్వామివారి సేవను భక్తితో, నిస్వార్థ భావనతో నిర్వహించుటను తన భాగ్యముగా భావిస్తూ, స్వీయ నిధులతో పుష్కరిణి నిర్మాణ బాధ్యతను స్వీకరించిన మండలనేని చరణ్ తేజ గారి సేవాభావాన్ని భక్తజనులు అభినందిస్తున్నారు.

## 2018 గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష ఫలితాలలో జరిగిన అవతవకల పై సీబీఐ విచారణ చేయాలి

**నరసరావుపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 19న రాష్ట్రవ్యాప్తంగా పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయల వద్ద చేపట్టిన నిరసనల వాల్ పోస్టర్స్ ను ఆదివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఎన్నికల ముందు సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారని అధికారం చేపట్టి 12 ఏళ్ళు అయిన కనీసం కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారని దయబట్టారు. విద్యార్థులకు నిర్వహించే పోటీ పరీక్షలు సంబంధించిన నీట్ పేపర్ లీకేజ్ కావడం వలన విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. గత ప్రభుత్వంలో ఏపీపీఎస్సీ నిర్వహించిన 2018 గ్రూప్1 మెయిన్స్ పరీక్ష, ఇంటర్వ్యూ ఫలితాలలో అవతవకలు జరిగాయని ఏపీ హైకోర్టు కు సిట్ రిపోర్ట్ ఇచ్చారని అన్నారు. మెరిట్ అభ్యర్థులు కాకుండా అడ్డదారులో వచ్చిన వారికి ఉద్యోగాలు ఇచ్చిన ఏపీపీఎస్సీ చైర్మన్, సభ్యులు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏపీపీఎస్సీని పక్షాన చేసి కొత్త చైర్మన్, సభ్యులను నియమించాలని, 2019 2024 వరకు ఏపీపీఎస్సీ నిర్వహించిన పరీక్షలపై సిబిఐ చేత విచారణ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 19 న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో యువత భాగ్యస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎమ్.నాగేశ్వరరావు, రొడ్డా అంజిరెడ్డి, యు.రాజు, సూర్య, హేమంత్, చక్రి పాల్గొన్నారు.

## డాక్టర్ షమా సుల్తానాకు జాతీయ మానవతా సేవా పురస్కారం

గుంటూరు మెడికల్,ఆగస్టు16(ప్రభాత వార్త )

వైద్య రంగంలో పేదలకు అందిస్తున్న సేవలు, మహిళల ఆరోగ్య పరిరక్షణకు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలకు గుర్తింపుగా హోప్ విన్ ఆసుపత్రి అధ్యక్షురాలు, ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ మహమ్మద్ షమా సుల్తానాకు "నేషనల్ హ్యూమానిటేరియన్ ఎక్సలెన్స్ పురస్కారం లభించింది.

ప్రపంచ మానవతా దినోత్సవం, 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 15న ఢిల్లీలోని రెడిసన్ హోటల్‌లో నిర్వహించిన జాతీయ మానవతా సేవా పురస్కారాల ప్రదానోత్సవంలో ఈ అవార్డును అందజేశారు. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

యువ నారీ సంస్థ, ది పింక్ స్టేట్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యక్తిగత విభాగంలో డాక్టర్ షమా సుల్తానాను జాతీయ మానవతా సేవా పురస్కారానికి ఎంపిక చేశారు. పేదలకు వైద్య సేవలు అందించడంతో పాటు మహిళల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఆమె చేస్తున్న కృషిని గుర్తించి ఈ పురస్కారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా హోప్ విన్ ఆసుపత్రి వ్యవస్థాపకుడు డాక్టర్ నజీరుద్దీన్‌తో పాటు వైద్య రంగానికి చెందిన పలువురు ప్రముఖులు, శ్రేయోభిలాషులు, సన్నిహితులు డాక్టర్ షమా సుల్తానాకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.పురస్కారం అందుకున్న అనంతరం డాక్టర్ షమా సుల్తానా మాట్లాడుతూ జాతీయ మానవతా సేవా పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు మహిళల ఆరోగ్య పరిరక్షణపై మరింత విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఢిల్లీ మాజీ విద్యాశాఖ మంత్రి, ఇతర ప్రముఖులు, ఐ కెన్ ఫౌండేషన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.




17-8Pg7exHMNWJQE_17-8Pg7exHMNWJQE.qxd 17/Aug/26 12:16 AM Page 1



# ఎచ్చెర్ల టిడిపి 'ఇన్‌ఛార్జ్' పీఠం ఎవరిది?

- ఐవీఆర్ఎస్ సర్వేలతో అధిష్ఠానం ముమ్మర కసరత్తు
- నియోజకవర్గ కేడర్‌లో తీవ్ర ఉత్కంఠ
- కుల సమీకరణాల కంటే సమన్వయ నాయకత్వానికే మొగ్గు చూపాలని కేడర్ డిమాండ్




**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 16 ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగుదేశం–బీజేపీ–జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా, శ్రీకాకుళం జిల్లాలోని అత్యంత కీలకమైన ఎచ్చెర్ల నియోజకవర్గంలో తెదేపా ఇన్‌ఛార్జ్ పదవి ఇంకా కొలిక్కి రాలేదు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పొత్తు ధర్మంలో భాగంగా ఎచ్చెర్ల అసెంబ్లీ సీటును బీజేపీకి కేటాయించడంతో, అప్పటి నుంచి ఇక్కడ తెదేపాకు ఇన్‌ఛార్జ్ నియామకం వాయిదా పడుతూ వచ్చింది. నియోజకవర్గ స్థాయి బాధ్యుడు లేకపోవడంతో క్షేత్రస్థాయిలో పార్టీ పనులు, సంక్షేమ పథకాల సమన్వయం కుంటుపడి కార్యకర్తల్లో తీవ్ర నిరుత్సాహం నెలకొంది. **చారిత్రక కంచుకోటలో నాయకత్వ శూన్యత :** 1967 నియోజకవర్గాల పునర్విభజన అనంతరం రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, జి.సిగడాం మండలాలు కలిపి ఎచ్చెర్ల నియోజకవర్గంగా ఏర్పడింది. ఎచ్చెర్ల నియోజకవర్గం మూడు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి బలమైన కంచుకోటగా గుర్తింపు పొందింది. పార్టీ చరిత్రలోనే ప్రత్యేక గుర్తింపు ఉన్న ఈ నియోజకవర్గానికి ఇన్‌ఛార్జ్‌ని నియమించడంలో పార్టీ అధిష్ఠానం ఇంతటి జాప్యం చేయడం శ్రేణులను కలవరపెడుతోంది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో, సరైన నాయకత్వం లేకపోతే క్షేత్రస్థాయిలో పార్టీ తీవ్ర రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కేడర్ హెచ్చరిస్తోంది. **ఐవీఆర్ఎస్ సర్వే వెనుక అధిష్ఠానం వ్యూహం:** గతంలో మాదిరిగా కేవలం పైస్థాయి నాయకుల సిఫార్సులు, పైరవీలపై ఆధారపడకుండా పార్టీ అధిష్ఠానం నేరుగా గ్రామస్థాయి కార్యకర్తల అభిప్రాయాల సేకరణకు పూనుకున్నారు. ఐవీఆర్ఎస్ ఆటోమేటెడ్ ఫోన్ కాల్స్ ద్వారా నియోజకవర్గంలోని బూత్ స్థాయి కార్యకర్తలు, స్థానిక నాయకుల ఓటింగ్ అభిప్రాయాలను సేకరిస్తున్నారు. పొత్తులో భాగంగా ఎమ్మెల్యే బీజేపీకి వెళ్లినప్పటికీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్థానిక అభివృద్ధి పనుల్లో తెదేపా కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యం దక్కేలా సమన్వయం చేసుకోగల సమర్థుడైన సారథి కోసం పార్టీ అన్వేషిస్తోంది. కేడర్ చెదిరిపోకుండా కాపాడుతూ, పార్టీ ఉనికిని బలంగా నిలబెట్టే 'కమాండర్' ఎంపికే లక్ష్యంగా ఈ కసరత్తు సాగుతోంది. **పోటాపోటీగా సీనియర్లు, యువ రక్తం :** సర్వే ప్రక్రియ ముమ్మరం కావడంతో నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కింది. **ఆశావహుల్లో రోజురోజుకూ పెరుగుతున్న ఉత్కంఠ :** ఎచ్చెర్ల తెదేపా ఇన్‌ఛార్జ్ పదవి కోసం ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. దశాబ్దాల తరబడి పార్టీ జెండాను మోసి, ఆటుపోట్లను తట్టుకుని నిలబడిన తమ అనుభవానికి ఈసారి ప్రాధాన్యత ఇస్తుందా, దూకుడు, ఆర్థిక పరిపుష్టి ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తుందా అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. అయితే పదవి కోసం ఆశావహులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. కుల సమీకరణాలా? సేవా దృక్పథమా? కులాల ప్రాతిపదికన మాత్రమే పదవులు కేటాయించే పాత పద్ధతులకు కాలం చెల్లిందని, సేవా తత్పరతతో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే వారికే పగ్గాలు ఇవ్వాలని పార్టీ వర్గాలు గట్టిగా కోరుతున్నాయి. కుల బాధ్యతలు అప్పగిస్తేనే పార్టీకి ప్రజాదరణ, విశ్వసనీయత పెరుగుతాయని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఐవీఆర్ఎస్ నివేదిక ఆధారంగా పార్టీ అధిష్ఠానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందో ఎచ్చెర్ల తెదేపా సారథ్య పగ్గాలు ఎవరికి దక్కుతాయో మరి కొద్ది రోజుల్లో తేలనుంది.

## అల్లాబక్ష్‌పై పిడి యాక్ట్ నమోదు



**చిత్తూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త:** పలు నేర కేసుల్లో పలుమార్లు పాల్గొని ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న చిత్తూరు వైయస్సార్ నగర్ కు చెందిన అల్లాబక్ష్ (36) పై పోలీసులు పిడి యాక్ట్ నమోదు చేశారు. ఎస్పీ తుషార్ డుడి ఆదేశాల మేరకు ఆదివారం అల్లాబక్ష్ ను పోలీసులు కడప సెంట్రల్ జైల్ కు తరలించారు. అల్లాబక్ష్ పలుమార్లు నేరపూరిత కార్యక్రమాల్లో పాల్గొనడం, ఎన్డి పి ఎస్ కేసుల్లో పలుమార్లు పట్టుబడటంతో పోలీసులు హెచ్చరించిన అల్లాబక్ష వారి మాటలు వినలేదు. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా అల్లాబక్ష ప్రవర్తన ఉండడం, అలాగే అల్లాబక్షు యువతను మాదకద్రవ్యాల వైపు మళ్లించే అవకాశం ఉండడంతో అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఆర్థిక ప్రయోజనాల కోసం నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడడం, ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం, అనేకమార్లు నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొనడం, ఎన్ డి పి ఎస్ కేసుల్లో పలుమార్లు పట్టుబడిన అతనిలో మార్పు రాకపోవడం కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ తుషార్ డూడిల సిఫార్సు మేరకు అల్లాబక్ష పై పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఎఆర్‌హెచ్‌సి 198 జి. విజయ్ ప్రకాష్ మృతి



**ముత్తుకూరు (నెల్లూరు), ఆగస్టు 16, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలంలోని జంగాలకండ్రిగ గ్రామంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏఆర్ హెచ్‌సి 198 జి. విజయ్ ప్రకాష్ మృతి చెందారు. పోలీసులు కథనం మేరకు వివరాలీలా వున్నాయి. నెల్లూరు జిల్లా ఏఆర్‌కు చెందిన ఏఆర్ హెచ్‌సి 198 జి. విజయ్ ప్రకాష్ విధులు ముగించుకుని ఏపీ 39 ఎల్‌హెచ్ 0608 నంబర్ గల స్కూటీపై ముత్తుకూరు వైపు వెళ్తుండగా శనివారం రాత్రి సుమారు 12.01 గంటల మధ్య జంగాలకండ్రిగ గ్రామంలోని భారత్ పెట్రోలియం బంక్ ఎదురుగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ప్రాథమిక సమాచారం మేరకు ఆయన ప్రయాణిస్తున్న స్కూటీ అదుపుతప్పి రోడ్డుకు ఎడమవైపుకు వెళ్లి స్కిడ్ కావడంతో ఆయన కింద పడిపోయారని పోలీసులు తెలిపారు. రోడ్డుపై పడిపోయిన ఆయనను స్థానికులు గుర్తించి వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. అయితే, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జి. విజయ్ కుమార్ మృతి చెందారని ఎస్ఐ తెలిపారు. ఇదే విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## కాకరపల్లి ధర్మల్ 1108జీవో రద్దు వెంటనే చేయాలి



**సంతబొమ్మాళి, (శ్రీకాకుళం జిల్లా) ఆగస్టు 16, ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం కాకరపల్లి ధర్మల్ ప్లాంట్ 1108 జీవోను రద్దుచేసి ఆ భూములను మత్స్యకార సొసైటీకి లీజుకివ్వాలని ధర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది. వడ్డీతాండ్రలోని ధర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ నిర్వహిస్తున్న దీక్ష శిబిరానికి 5842రోజులు పూర్తవుతున్న సందర్భంగా (17వ సంవత్సరంలో అడుగుపెడుతున్న వేళ)ఆదివారం దీక్ష శిబిరం వద్ద ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మత్స్యకారులపైన, ధర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకత్వంపైన, కార్యకర్తలపైన అక్రమంగా బనాయించిన పోలీసు కేసులను తక్షణమే రద్దు చేయాలని, కాకరాపల్లి తంపర భూముల్లో ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా ఏర్పాటు చేసుకున్న చేపల చెరువులను వెంటనే రద్దు చేయాలని కాకరాపల్లి ధర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ డిమాండ్ చేసింది. అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, స్థానిక రైతు సంఘం నాయకులు కోత మధుసూదనరావు, మత్స్యకార సొసైటీ నాయకులు మాట్లాడారు. ముందుగా ప్రధాన వక్తగా సన్నశెట్టి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమాచార సేవలో ప్రతిభకు పురస్కారం..

**విజయవాడ.ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విధి నిర్వహణలో అంకితభావం, సమర్థతతో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ(ఐఅండ్‌పీఆర్) అధికారులు, విశ్రాంత అధికారికి ప్రశంసా పత్రాలు లభించాయి. విజయవాడలో మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిన్న జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా డివిజనల్ పీఆర్‌వో కె.రవి, అసిస్టెంట్ ఇంజనీర్ కె.ధనుంజయ రాజు, ఏపీఎస్ (రిటైర్డ్) వి.వి.ప్రసాద్‌లకు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ప్రముఖుల పర్యటనలతో పాటు వివిధ కార్యక్రమాలకు సంబంధించి పత్రికా ప్రకటనల రూపకల్పన, ప్రభుత్వ కార్యక్రమాలు–అభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని మీడియాకు సమర్థవంతంగా చేరవేయడంలో ఉత్తమ పనితీరు కనబరిచిన డివిజనల్ పీఆర్‌వో కె.రవికి ప్రశంసా పత్రం అందజేశారు. అలాగే పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ నిర్వహణలో కీలకంగా వ్యవహరిస్తున్న కె.ధనుంజయ రాజుకు, మీడియా కోఆర్డినేషన్‌లో ఉత్తమ సేవలు అందించిన వి.వి. ప్రసాద్‌కు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## ఇన్‌స్పెక్టర్ గోవిందరావుకు (మెరిటోరియస్) పురస్కారం

**విజయవాడ.ఆగస్టు 16,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసుశాఖలో విశేష సేవలందించిన ఇన్‌స్పెక్టర్ మామిడి గోవిందరావు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యోగ్యత (మెరిటోరియస్) పురస్కారాన్ని అందుకున్నారు. 2025 సంవత్సరానికి గాను ప్రకటించిన ఈ పురస్కారాన్ని రాజధాని అమరావతిలో నిన్న నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు ప్రదానం చేశారు.విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణతో పాటు పోలీసుశాఖకు అందించిన విశేష సేవలకు గుర్తింపుగా గోవిందరావును ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీలో విధులు నిర్వర్తిస్తున్నారు. వివిధ హోదాల్లో, ప్రాంతాల్లో పనిచేసిన ఆయన సమర్థ అధికారిగా గుర్తింపు పొందారు.పార్వతీపురం నుంచి ప్రస్థానం.గోవిందరావు తండ్రి రామినాయుడు విశ్రాంత ఉపాధ్యాయుడు. గోవిందరావుడిగ్రీ వరకు పార్వతీపురంలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ పూర్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసు (ఏపీఎస్పీ) విభాగంలో ఆర్‌ఎస్ఐగా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అని తెలిపారు.

## నాలుగు సార్లు నన్ను గెలిపించారు..
# మీకు ఏం ఇచ్చినా తక్కువే

- నా నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలే నాకు తొలి ప్రాధాన్యం




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత ♦ టిడిపి నేతలతో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త:** నాలుగు సార్లు నన్ను గెలిపించి ఎమ్మెల్యేగా చేసిన.. ప్రజలకు, కార్యకర్తలకు ఏం ఇచ్చినా తక్కువేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 6మండలాలకు చెందిన 52మందికి రూ.54.39లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలు, మండలాల నాయకులు, లబ్ధిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. రెండేళ్లలో 1430 మందికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.11 కోట్లు అందజేసినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ ఇంత పెద్ద ఎత్తున సాయం అందలేదన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్న వారికి ఇది ఎంతగానో ఊరటనిస్తోందన్నారు. నా వద్దకు ఎవరైనా సరే ఈ సాయం కోసం వస్తే కాదనకుండా ముఖ్యమంత్రి వద్దకు ఫైల్ తీసుకెళ్తున్నానని చెప్పారు. తనను నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేయడమే కాకుండా, ఇలా వ్యక్తిగతంగా కూడా సాయం చేయడం నా బాధ్యత అన్నారు. ఏ కార్యకర్త, నాయకుడికైనా సరే ఏ కష్టం వచ్చినా నేను ఉంటానన్నారు. ఇంటింటికీ కార్యక్రమాన్ని వేగవంతం చేయండి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సునీత పార్టీ నాయకులకు ఆదేశించారు. తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న డోర్ టూ డోర్ కార్యక్రమం, సర్ ప్రక్రియ మీద సమీక్ష నిర్వహించారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో 100 ఇళ్ల కంటే తక్కువ తిరిగిన బూత్ ల గురించి, ఇప్పటి వరకు 50శాతం లోపు ఉన్న వాటి గురించి ప్రధానంగా ప్రస్తావించారు. కార్యక్రమం ప్రారంభమై 20రోజులు గడుస్తున్నా, ఎందుకు ఇంత నెమ్మది సాగుతోందని ఆరా తీశారు. పార్టీ ఏదైనా నిర్దేశించినప్పుడు దానిని కచ్చితంగా చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డవారికే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా అందజేసిన నోటీసులను పరిశీలించి వివరణ ఇవ్వాలని, ఓటరు జాబితాలో తప్పులు, అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎవరైనా ఓట్లు కోల్పోయి ఉన్నా, లేదా కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై దృష్టి సారించాలని ఆదేశించారు.

## నిశ్చితార్థ వేడుకల్లో వైసిపి, టిడిపి వర్గాల మధ్య ఘర్షణ

- జె.సి ప్రభాకర్‌రెడ్డిపై దూసుకొచ్చిన వైసిపి నాయకులు రామచంద్రారెడ్డి - ఘర్షణలో కారు అద్దాలు ధ్వంసం
- జె.సి ప్రభాకర్‌రెడ్డికి నచ్చచెప్పిన మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి
- సిఐ నారాయణరెడ్డి చొరవతో తప్పిన పెద్ద వివాదం



నిశ్చితార్థ వేడుకకు హాజరైన మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి, జె.సి దివాకర్‌రెడ్డి ♦ఘర్షణలో ధ్వంసమైన కారు అద్దాలు♦ జె.సి ప్రభాకర్‌రెడ్డికి నచ్చచెబుతున్న మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 16 ప్రభాతవార్త:** తాడిపత్రిలో ఓ వివాహ నిశ్చితార్థ వేడుకల్లో వైసిపి, టిడిపి వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ ఘర్షణలో కావేరిసముద్రంకు చెందిన హనుమంతరెడ్డి వాహనం అద్దాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. కావేరిసముద్రానికి చెందిన సంజీవరెడ్డి కుమారుడు నిశ్చితార్థ వేడుకను ఆదివారం అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో కడప రోడ్డులోని ఎస్ఆర్‌టి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. కావేరిసముద్రం సంజీవరెడ్డికి రాజకీయంగా వైసిపి, టిడిపి నాయకులతో బంధుత్వాలు ఉన్నాయి. కావేరిసముద్రం సంజీవరెడ్డి తండ్రి పుల్లారెడ్డి తాడిపత్రి మండలంలో మంచి పేరు గల నాయకుడు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఆయన ఫ్యాక్షన్ గొడవల్లో మృతి చెందారు. ఆయనకు ఇరువురు కుమారులు. సంజీవరెడ్డితో పాటు శ్రీరామిరెడ్డి కావేరిసముద్రం సర్పంచుగా పని చేస్తూ ప్రస్తుతం తెలంగాణలోని తాండూరులో నివాసం ఉంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంచి సన్నిహితులు. తన సోదరుడు కుమారుడు నిశ్చితార్థ వేడుకలకు ఆయన కుటుంబసభ్యులతో సహా హాజరయ్యారు. ఆయనతో పాటు వైఎస్ఆర్‌సిపిలో ఉన్న కందిగోపుల మురళిప్రసాద్‌రెడ్డి, ఇగుడూరు మాజీ సర్పంచు రామచంద్రారెడ్డి, హనుమంతరెడ్డి తదితరులు హాజరుకాగా, రాష్ట్ర మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి, మాజీ మంత్రి జె.సి దివాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డిలతో పాటు టిడిపి నాయకులు హాజరయ్యారు. ఈ సమయంలో నిశ్చితార్థ వేడుకల్లో మొదటి వరుసలో ఉన్న కందిగోపుల మురళిప్రసాద్‌రెడ్డిని చూసి జె.సి ప్రభాకర్‌రెడ్డి ఇతన్ని బయటికి పంపమని సంజీవరెడ్డికి సూచించారు. అనంతరం శ్రీరామిరెడ్డి జె.సి ప్రభాకర్‌రెడ్డి వద్దకు వెళ్లి బాగున్నారా అంటూ పలకరించగా అతనిని కూడా బయటికి పంపండి అని చెప్పారు. హనుమంతరెడ్డిని తనకున్న చనువుతో కొద్దిగా హెచ్చరిస్తూ మాట్లాడడం జరిగింది. అందరూ మీరే ఉన్నారు. మేము ఎందుకంటూ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ముందు వరుసనుంచి వెళ్ళిపోతూ మధ్యలో కూర్చున్నారు. ఆ సమయంలో పక్కకు వస్తున్న శ్రీరామిరెడ్డిని ఇగుడూరు గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి చేతులు పట్టుకొని జె.సి ప్రభాకర్‌రెడ్డి వద్దకు తన కుమారులతో కలిసి దూసుకువచ్చేందుకు ప్రయత్నించారు. ఇది గమనించిన జె.సి ప్రభాకర్‌రెడ్డి అనుచరులు ఒక్కసారిగా వారిని ఎదుర్కొనేందుకు ప్రయత్నించడంతో అక్కడ ఉన్న సిఐ నారాయణరెడ్డి ఇగుడురు రామచంద్రారెడ్డిని, ఆయన కుమారున్ని, వైసీపీ నాయకులను పక్కకు ఈడ్చిపడవేశారు. అనంతరం జె.సి ప్రభాకర్‌రెడ్డి ఫంక్షన్ హాల్ బయటకు వచ్చి కూర్చున్నారు. విషయం తెలుసుకున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి అనుచరులు ఒక్కసారిగా ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకుని అక్కడ ఉన్న కారు అద్దాలను పూర్తిగా ధ్వంసం చేశారు. ఆ సమయంలో మంత్రి జనార్దన్‌రెడ్డి జె.సి ప్రభాకర్‌రెడ్డి వద్దకు వచ్చి నచ్చజెప్పి ఆయనను ఫంక్షన్ హాల్ వద్ద నుంచి ఇంటికి పంపించారు. జె.సి ప్రభాకర్‌రెడ్డి ఇంటికి వెళ్లిన తర్వాత ఒక్కసారిగా పెద్దఎత్తున టిడిపి నాయకులు, జె.సి అనుచరులు ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకొని ఘర్షణకు దిగిన వైసిపి నాయకులపై దాడి చేయడానికి ప్రయత్నించగా సిఐ నారాయణరెడ్డి టిడిపి నాయకులు ఎస్‌వి రవీంద్రారెడ్డికి ఉన్నతాధికారుల నుంచి ఫోన్లో మాట్లాడించగా వారు ఫంక్షన్ హాల్ వద్ద నుంచి వెళ్లిపోయారు. వైసిపి నాయకులను ఒక రూములో ఉంచి టిడిపి నాయకులంతా వెళ్లిన తర్వాత వారిని కడప జిల్లా వైపుకు పోలీసులు బందోబస్తుతో పంపించారు. వైసీపీ నాయకుడు రామచంద్రారెడ్డి జె.సి ప్రభాకర్‌రెడ్డిపై దాడికి రెచ్చగొట్టడం వల్లనే ఈ ఘర్షణ చెలరేగిందని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. జె.సి ప్రభాకర్‌రెడ్డికి హనుమంతరెడ్డి, శ్రీరామిరెడ్డిలు ఒకప్పుడు ప్రధాన అనుచరులుగా ఉండేవారు. వారి మధ్య చెలరేగిన మనస్పర్థలు వల్ల ప్రస్తుతానికి దూరంగా ఉన్నారు. ఫంక్షన్ హాల్ వద్ద ఘర్షణ జరుగుతుందన్న ఉద్దేశంతో టౌన్ సిఐ ఆరోహణరావు, పెద్దవడుగూరు సిఐ నరేందర్‌రెడ్డి, సబ్ డివిజన్‌లోని పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకొని శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

## భోగాపురంలో జిఎంఆర్‌విఎఫ్ కేంద్రం ప్రారంభం

**విజయనగరం (భోగాపురం), ఆగస్టు 16 ప్రభాతవార్త :** ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, మానవతావాది, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ ఆదివారం భోగాపురంలోని జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ (జీఎంఆర్‌వీఎఫ్) నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన యువ శిక్షణార్థులు, సిబ్బందితో ముచ్చటించి, వారి ఆశయాలు, కేంద్రంలో అందిస్తున్న శిక్షణా కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. తమ ముందున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారికి ఆశీస్సులు అందించారు. నైపుణ్యాలు, ఉపాధి, సుస్థిర జీవనోపాధి ద్వారా స్థానిక యువతకు సాధికారత కల్పించాలనే కేంద్రం లక్ష్యాన్ని గురుదేవ్ ఆశీర్వదించారు. భోగాపురం పర్యటనలో భాగంగా ఆయన అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా సందర్శించారు. జీఎంఆర్ గ్రూప్ ఛైర్మన్ జి.ఎం.రావు విమానాశ్రయంలో ఆయనకు స్వయంగా మార్గనిర్దేశం చేస్తూ, విమానాశ్రయ అభివృద్ధి, మౌలిక వసతులు, ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్‌కు నూతన విమానయాన ద్వారంగా దాని దార్శనికత గురించి వివరించారు. జీఎంఆర్ గ్రూప్‌కు చెందిన కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగమైన జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ (జీఎంఆర్‌వీఎఫ్), విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో తన సమాజ అభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తోంది. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా ఏటా 1,000 మంది యువతకు శిక్షణ అందించే సామర్థ్యం ఉంది. మారుమూల, వెనుకబడిన ప్రాంతాలకు చెందిన యువతకు సాధికారత కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా, ఉద్యోగ ఆధారిత శిక్షణను అందించడంతో పాటు, శిక్షణార్థులను దేశంలో, విదేశాల్లోని ఉపాధి అవకాశాలతో అనుసంధానం చేస్తారు. శిక్షణార్థులతో జరిగిన సమావేశంలో గురుదేవ్‌కు కేంద్రంలో అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, మౌలిక వసతులు, ఉపాధి ఆధారిత కార్యక్రమాల గురించి వివరించారు. యువత ఆశయాలను ఆయన తెలుసుకుని, తమ కలలను సాకారం చేసుకునేందుకు కష్టపడి పని చేయాలని ప్రోత్సహించారు. తమ శక్తి, ప్రతిభను తమతో పాటు ఇతరుల జీవితాల్లోనూ ఆనందాన్ని తీసుకురావడానికి వినియోగించాలని సూచించారు.

## అన్నను చంపిన తమ్ముడు..



**బ్రహ్మంగారిమఠం ఆగస్టు 16, ప్రభాతవార్త :** కడప జిల్లాలోని బ్రహ్మంగారి మఠం మండల కేంద్రమైన తెలుగు గంగ ప్రాజెక్ట్ వెళ్లే దారిలో ఉన్న రజక అన్నదాన సత్రానికి సమీపంలో నివాసం ఉన్న వజ్రాల సుబ్బారాయుడు,హైమావతి లకు ఇద్దరు కుమారులలో పెద్ద కుమారుడు వజ్రాల వెంకటసుబ్బయ్య,చిన్న కుమారుడు సురేష్ ఆదివారం మంచం పైన పడుకొని ఉన్నా వెంకట సుబ్బయ్య 45 అన్నను అతి కిరాతకంగా గొడ్డలితో నరికి చంపాడు. వివరాల్లోకెళితే వీరిద్దరూ మద్యానికి బానిస కావడంతో వాళ్ళను భార్యలు వదిలేసి వెళ్లిపోయారు. అప్పటి నుండి వారు తల్లి హైమావతి వద్దనే ఉంటున్నారు. శనివారం రాత్రి తమ్ముడు సురేష్ చికెన్ పకోడి తెచ్చుకోగా అన్న వెంకట సుబ్బయ్య శనివారం ఎందుకు తెచ్చుకున్నావని అనడంతో ఇద్దరి మధ్య జరిగిన గొడవను మనసు పెట్టుకుని ఆదివారం అన్న వెంకటసుబ్బయ్యను తమ్ముడు సురేష్ గొడ్డలి తో నరికి చంపాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి హత్యకు సంబంధించిన దర్యాప్తు చేపడుతున్నారు.


## ఉద్యోగుల ఉద్యమంపై 28న కార్యాచరణ

**విజయవాడ, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** తమకు న్యాయబద్ధంగా రావాల్సిన బకాయిలు, సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఉద్యమానికి సిద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అమరావతి జెఏసి నిర్ణయించింది. విజయవాడ రెవెన్యూ భవన్ లో ఆదివారం జరిగిన వివిధ ప్రభుత్వశాఖల ఉద్యోగుల సంఘాల సంయుక్త సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వశాఖల డివిజన్ స్థాయి నుంచి జిల్లా స్థాయి, జోనల్, రాష్ట్ర స్థాయి నాయత్వాలతోను నెల 28వ తేదీన విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో సమావేశం కానున్నట్లు జె.ఏ.సి. ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి, ఉద్యమ కమిటీ కన్వీనర్ పలిశెట్టి దామోదర్ తెలిపారు.ప్రభుత్వమే ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తూ ఉద్యమానికి ప్రేరేపిస్తోందని అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో బాధ్యత ప్రభుత్వానిదేనని, సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం ద్వారా ప్రభుత్వమే ఉద్యోగులను ఉద్యమం వైపు నడిపిస్తోందని, "ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన చర్యలు

## రూ.15 లక్షలు లంచం డిమాండ్ సిబిఐకి చిక్కిన రైల్వే ఇంజనీర్

**విజయవాడ, ఆగస్టు 16 (ప్రభాతవార్త):** విజయవాడలో లంచం తీసుకుంటూ రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సీబీఐకి చిక్కారు. విజయవాడ రైల్వే డివిజనల్ కార్యాలయంలో సీనియర్ సెక్షన్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న బాలరాజు ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ పనుల వ్యవహారంలో కాంట్రాక్టరుకు బిల్లులు చెల్లించేందుకు లంచం డిమాండ్ చేసినట్లు విశాఖపట్నంలోని సీబీఐ అధికారులకు ఫిర్యాదు అందింది. దీంతో సిబిఐ అధికారులు విచారణ జరిపి ఆదివారం కాంట్రాక్టర్ నుంచి రూ.15 లక్షలు లంచం తీసుకుంటూ ఉండగా ఇంజనీరును పట్టుకున్నారు. ఆయనతో పాటు ప్రైవేటు వ్యక్తి శ్రీధర్ అనే వ్యక్తిని సైతం సిబిఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పనుల కేటాయింపులోనూ అనుకూలంగా వ్యవహరించేందుకు కాంట్రాక్టర్ నుంచి బాలరాజు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. రూ.179.50కోట్ల విలువైన ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ ప్రాజెక్టుకు సంబంధించి రూ.7 కోట్ల బోనస్ లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రాజెక్టుకు సంబంధించిన లావాదేవీలు, కాంట్రాక్ట్ పనులు, బిల్లుల మంజూరు వ్యవహారాలపై సిబిఐ అధికారులు వివరాలను సేకరిస్తున్నారు.

## రాజకీయాలను డబ్బుమయం చేసింది చంద్రబాబే



**పుత్తూరు(నగరి), ఆగస్టు 16 ప్రభాతవార్త :** డబ్బులు తీసుకుని ఓట్లేస్తున్నారని, ఫలితంగా గెలిచిన ఎమ్మెల్యేలు కూడా ప్రజా క్షేమం వదిలిపెట్టి డబ్బు సంపాదనకే మొగ్గు చూపుతున్నారని, అందువల్ల డబ్బులు తీసుకోకుండా ఓట్లేయండని స్వాతంత్ర దినోత్సవం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలకు హితబోధ చేయడం పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నగరి పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ...అసలు రాజకీయాలను డబ్బు మయం చేసింది చంద్రబాబునాయుడే అన్నారు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటుకు, ఇతర పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం కోసం, గతంలో తెలంగాణాలో కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడానికి ఇలా డబ్బుతోనే రాజకీయాలు నడపడంలో చంద్రబాబును మించిన వారు లేరని విమర్శించారు. మహిళల కోసం ఇచ్చిన హామీలేవీ నెరవేర్చకుండా తిరిగి వారిని డబ్బులకు వెంపర్లాడే వాళ్లలా చిత్రీకరించి మాట్లాడడం సిగ్గు చేటన్నారు. మహిళలకు నీతులు చెప్పడానికి ముందు చంద్రబాబు వారికిచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎన్నికలపుడు ఇచ్చిన హామీల మేరకు ఎస్సీ,ఎస్టీ మహిళలకు 50 ఏళ్లకే పెన్షన్, 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడపిల్లకు నెలకు రూ. 1500, డ్వాక్రా మహిళలకు పది లక్షల వరకూ సున్నా వడ్డీతో రుణాలు, నిరుద్యోగ మహిళలకు ఒక్కొకరికి నెలకు రూ. 3000 వేలు వంటి ఏ పథకాన్ని చంద్రబాబు అమలు చేయలేదని తెలిపారు.

## ప్రియాంక హత్య కేసు దర్యాప్తు అధికారిగా దేవరాజ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,ఆగస్టు16,ప్రభాతవార్త:** పీజీ వైద్య విద్యార్థిని ప్రియాంక హత్య కేసు దర్యాప్తును ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం వేగవంతం చేసింది. కేసు దర్యాప్తు అధికారిగా ఐపీఎస్ అధికారి పాటిల్ దేవరాజ్ మునీష్‌ను నియమిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దర్యాప్తును అన్ని కోణాల్లో చేపట్టి, నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. కేసు దర్యాప్తులో ప్రకాశ్‌నగర్ సీఐపై వచ్చిన విమర్శలు, ఘటనకు సంబంధించిన వాస్తవాలు బయటకు రాకుండా తొక్కిపెట్టే ప్రయత్నాలు జరిగాయన్న ఆరోపణలపైనా లోతైన విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సంబంధిత ఫోన్ కాల్ డేటాను సైతం పరిశీలించనున్నట్లు సమాచారం. కొత్త దర్యాప్తు అధికారికి రాజమహేంద్రవరం సౌత్‌జోన్ డీఎస్పీ శివప్రియ, ప్రకాశ్‌నగర్ సీఐ బాజీలాల్ సహకారం అందించనున్నారు. కేసులో ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన అంశాలతో పాటు అనుమానాస్పద పరిణామాలు, సంబంధిత వ్యక్తుల పాత్రపై సమగ్రంగా విచారణ జరిపే అవకాశం ఉంది. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో దర్యాప్తు మరింత కీలక దశకు చేరింది. కొత్త దర్యాప్తు అధికారి విచారణతో ప్రియాంక మృతి వెనుక ఉన్న అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

## యుగంధర్‌ను అరెస్ట్ చేసిన సిసిఎస్ పోలీసులు


**విజయవాడ.ఆగస్టు 16,ప్రభాతవార్తప్రతినిధి:** భూములపై బ్యాంకు రుణాలు ఇప్పిస్తానని నమ్మించి ఆస్తి పత్రాలను దుర్వినియోగం చేసి, భారీ మోసాలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర నిందితుడు నునావత్ యుగంధర్‌ను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎకనామిక్ ఆఫెన్సెస్ వింగ్ ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో యుగంధర్‌పై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 2016 నుంచి 20కి పైగా క్రిమినల్, సివిల్ కేసులు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో 12 క్రిమినల్ కేసులతో పాటు 8 సివిల్, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్‌కు సంబంధించిన కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. తాజాగా ఓ బాధితుడికి రూ.60 లక్షల ఆర్థిక సాయం ఇప్పిస్తానంటూ లీవీగే చేసుకున్న యుగంధర్, అతడికి తెలియకుండా ఆస్తి పత్రాలను దుర్వినియోగం చేసి మూడో వ్యక్తి పేరిట ఆస్తిని బదిలీ చేసినట్లు దర్యాప్తులో తేలింది. అనంతరం అదే ఆస్తిని ఆధారంగా చేసుకుని యాక్సిస్ బ్యాంక్ నుంచి ఏకంగా రూ.1.50 కోట్ల రుణం తీసుకున్నాడు. రుణం డిఫాల్ట్ కావడంతో బ్యాంకు నుంచి బాధితుడికి నోటీసులు రావడంతో అసలు మోసం వెలుగులోకి వచ్చింది. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించగా, దర్యాప్తు చేపట్టిన సీసీఎస్ అధికారులు యుగంధర్ వ్యవహారాలను వెలుగులోకి తీసుకని వచ్చారు.దర్యాప్తులో యుగంధర్ ఇదే తరహాలో పలువురిని మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటివరకూ 30 మందికి పైగా బాధితులు ఉన్నట్లు, వారి నుంచి రూ.10 కోట్లకు పైగా మోసం చేసినట్లు విచారణలో వెల్లడైంది. భూములు, రుణాలు ఇప్పిస్తామంటూ వచ్చే వ్యక్తుల మాటలను గుడ్డిగా నమ్మవద్దని సీసీఎస్ పోలీసులు హెచ్చరించారు.

ఆట



## మహిళల హాకీ వరల్డ్ కప్ ఆరంభ మ్యాచ్‌లో
# చైనాతో భారత్ డ్రా

**నెదర్లాండ్స్:** మహిళల హాకీ ప్రపంచ కప్ 2026 లో చైనా, భారత్ జట్లు డ్రా చేసుకున్నాయి. ఆదివారం నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టెల్వీన్‌లోని వాగెనర్ స్టేడియంలో జరిగిన మహిళల హాకీ ప్రపంచ కప్, గ్రూప్ డి ఆరంభ మ్యాచ్‌లో భారత్, చైనా జట్లు 2-2తో డ్రా చేసుకున్నాయి. ఈ మ్యాచ్‌లో భారత్ రెండు సార్లు ఆధిక్యంలోకి వెళ్లినా ఒలింపిక్ రజత పతక విజేత చైనా ప్రతీసారీ పుంజుకుని స్కోరును సమం చేసింది. మ్యాచ్ ప్రారంభం నుండే భారత్ దూకుడు ప్రదర్శించింది. 8వ నిముషంలో నవ్‌నీత్ కౌర్ గోల్ చేయడంతో భారత్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే తొలి క్వార్టర్ ముగిసే సమయానికి చైనా తిరిగి పుంజుకుంది. 15వ నిముషంలో జాంగ్ గోల్ చేయడంతో స్కోర్ 1-1గా సమమైంది. రెండో క్వార్టర్‌లో భారత్ మరోసారి ఆధిక్యంలోకి వచ్చింది. 25వ నిముషంలో దీపిక గోల్ చేయడంతో భారత్ 2-1తో ముందంజ వేసింది. భారత్ ఆధిక్యాన్ని కాపాడుకుంటూ విజయంపై ఆశలు పెట్టుకున్న సమయంలో చైనా మరోసారి ఎదురుదాడి చేసింది. 39వ నిముషంలో మా నింగ్ గోల్ చేయడంతో స్కోర్ 2-2గా మారింది. ఆ తర్వాత ఇరు జట్లు గెలుపు కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ మరో గోల్ రాకపోవడంతో చివరకు మ్యాచ్ డ్రా గా ముగిసింది. దీంతో చైనాతో పాయింట్లు పెంచుకున్న భారత్ పూల్ డి లో తదుపరి మ్యాచ్ కీలకంగా మారింది. ఈ నెల 18న దక్షిణాఫ్రికాతో భారత్ జట్టు తలడనుంది.



## స్విస్ లేడీస్ ఓపెన్‌లో కట్ సాధించిన ఏకైక భారత్ క్రీడాకారిణి ప్రణవి

**స్విట్జర్లాండ్:** స్విస్ లేడీస్ ఓపెన్‌లో హాఫ్‌వే కట్‌ను దాటిన ఏకైక భారతీయ గోల్ఫర్‌గా ప్రణవి ఉర్స్ నిలిచింది. అలాగే రెండో రౌండ్‌లో విభిన్నమైన ప్రదర్శనల తర్వాత భారత్‌కే చెందిన త్వేసా మాలిక్, దీక్షా దాగర్ టోర్నమెంట్ నుండి నిష్క్రమించారు. గోల్ఫ్‌పార్క్ హోల్జ్‌హౌసెర్న్‌లో ఆదివారం జరిగిన రెండు-అండర్ 70తో ప్రారంభించిన ప్రణవి, మరో రెండు-అండర్ 69 స్కోరు చేసి, మొత్తం మూడు -అండర్ 139 స్కోరుతో వారాంతంలోకి ప్రవేశించే ముందు 28వ స్థానంలో నిలిచింది. త్వేస తన తొలి రౌండ్‌లోని 72 స్కోరును మెరుగుపరుచుకుని వన్-అండర్ 71 స్కోరు చేసినప్పటికీ, వన్‌ఓవర్ పార్‌తో ముగించి, ఒక్క స్ట్రోక్ తేడాతో కట్‌ను కోల్పోయింది. ప్రణవి, త్వేసల మాదిరిగానే దీక్ష, తొలి రౌండ్‌లోని 71 స్కోరు తర్వాత 78 స్కోరు చేసి, సెవెన్ ఓవర్‌తో ముగించింది. స్వీడన్‌కు చెందిన కైసా ఆర్వెఫ్యాల్, 64 స్కోరుతో ప్రారంభించి, బోగీ రహిత 66 స్కోరుతో టోర్నమెంట్‌పై తన పట్టును మరింత బలపరుచుకుంది. ఆమె సాధించిన 12 అండర్ మొత్తం ఆమెకు మూడు షాట్ల ఆధిక్యాన్ని ఇస్తుంది. అలాగే ఆర్వెఫ్జాల్ తన రెండవ రౌండ్‌ను బ్యాక్ నైన్‌లో ప్రారంభించి, పార్‌ఫోర్ 10వ హోల్‌లో బర్డీ సాధించి, ఆ తర్వాత వరుసగా ఎనిమిది పార్స్ చేసింది. అనంతరం ఫ్రంట్ నైన్‌లో మొదటి, రెండవ, నాల్గవ మరియు ఏడవ హోల్స్‌లో మరో నాలుగు బర్డీలు సాధించి స్పష్టమైన ఆధిక్యాన్ని సంపాదించింది.

# ఆసియా కప్: భారత్‌తో పోరుకు పాక్ రెడీ



**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్తాన్ మహిళల క్రికెట్ జట్లు వచ్చే నెల ప్రారంభంలో తలపడనున్నాయి. ఈ మ్యాచ్ టీ20 ఆసియా కప్‌లో భాగంగా జరగనుంది. మహిళల ఆసియా కప్ ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 13 వరకు దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. గ్రూప్ ఎ లో పాకిస్తాన్‌తో పాటు హాంకాంగ్‌చైనా, భారత్, థాయిలాండ్ ఉన్నాయి. పాకిస్తాన్ తమ ఆసియా కప్ ప్రయాణాన్ని సెప్టెంబర్ 1న థాయిలాండ్‌తో ప్రారంభించనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 5న ఏడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్‌తో, సెప్టెంబర్ 7న హాంకాంగ్‌చైనాతో తలపడనుంది. ఈ టోర్నమెంట్ సెమీఫైనల్స్ సెప్టెంబర్ 10, 11 తేదీలలో జరగనుండగా, ఫైనల్ సెప్టెంబర్ 13న జరగనుంది. దీనికోసం పాకిస్తాన్ తన జట్టును ప్రకటించింది. 2026 ఆసియా క్రీడల కోసం పాకిస్తాన్ 15 మంది సభ్యులతో కూడిన మహిళల క్రికెట్ జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు ఫాతిమా సనా నాయకత్వం వహించనుంది. లెఫ్టార్మ్ స్పిన్నర్ సాదియా ఇక్బాల్, బ్యాటర్ గుల్ ఫిరోజా కూడా పాకిస్తాన్ టీ20 జట్టులోకి తిరిగి వచ్చారు. సాదియా శ్రీలంక పర్యటనలో భాగం కాలేదు.

కాగా గుల్ ఫిరోజాను ఇటీవలి టీ20 మ్యాచ్‌ల నుంచి తప్పించినప్పటికీ పర్యటనలోని వన్డే సిరీస్‌లో ఆడింది. జపాన్‌లోని ఐచినగోయాలో జరిగే ఆసియా క్రీడల జట్టు నుంచి సాదియా, వహీదా అక్తర్, నజీహా అల్వీలను తొలగించి, వారి స్థానంలో అలియా రియాజ్, తస్మియా రుబాబ్, హుమ్నా బిలాల్‌లను తీసుకున్నారు. అయితే స్టార్ పేసర్ దయానా బేగ్‌ను రెండు జట్ల నుంచి తొలగించారు. ఆమె పేరు రిజర్వ్ జాబితాలో కూడా లేదు.

# శ్రీలంకతో రెండో రోజు ముగిసిన ఆట
## టీమిండియా 460 పరుగుల భారీ స్కోర్



**న్యూఢిల్లీ:** గాలే వేదికగా శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ ఆధిపత్యం కొనసాగుతోంది. అయితే తొలి రోజే పటిష్ట స్థితిలో నిలిచిన భారత జట్టు రెండో రోజు ఆదివారం తడబడింది. దీనికి తగినట్లుగా వర్షం కారణంగా రెండో కేవలం 43 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. దేవ్‌దత్ పడిక్కల్(167) భారీశతకంతో మెరిసినా, మిడిలార్డర్ బ్యాటర్లు చేతులెత్తేశారు. వర్షం ప్రభావంతో శ్రీలంక బౌలర్లు పుంజుకోవడంతో స్కోర్ వేగం తగ్గింది. అయితే టీ సెషన్‌లో ధ్రువ్ జురెల్(51), మానవ్ సుతార్(24)లు విలువైన భాగస్వామ్యం నెలకొల్పారు. ఆఖర్లో పేసర్ ప్రభాత్ జయసూర్య(4-109) వరసగా వికెట్లు తీయడంతో భారత్ ఆలౌట్ అంచున నిలిచింది. తొలి టెస్టులో భారీ స్కోర్ దిశగా సాగుతున్న భారత జట్టు రెండో రోజు దేవ్‌దత్ పడిక్కల్(167: 230 బంతుల్లో 15 ఫోర్లు, సిక్సర్) ఔటయ్యాడు. మొట్టమొదటి సెంచరీతో భారత జట్టు భారీ స్కోర్‌కు బాటలు వేసిన ఈ కుర్రాడు రెండో రోజు లంచ్ తర్వాత వెనుదిరిగాడు. ఓవర్ నైట్ స్కోర్ 288/2తో ఆట మొదలెట్టిన టీమిండియా రిషభ్ పంత్(39), కేఎల్ రాహుల్(82) వికెట్లు కోల్పోయింది. వెంటవెంటనే ఇద్దరూ కీలక ప్లేయర్లు ఔటైన వేళ ధ్రువ్ జురెల్(51) ఇన్నింగ్స్ నిర్మించిన పడిక్కల్ డబుల్ సెంచరీకి 33 పరుగుల దూరంలో ఆగిపోయాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన రవీంద్ర జడేజా(13) విఫలమైనా జురెల్ ఆచితూచి ఆడాడు. లహిరు కుమార ఓవర్లో మానవ్ సుతార్(24) బౌండరీతో స్కోర్ నాలుగొందలు దాటింది. అర్ధ శతకం సాధించిన జురెల్‌ను ప్రభాత్ జయసూర్య కాసేపటికే సుతార్‌ను డగౌట్ చేర్చాడు. సిరాజ్ త్వరగా వెనుదిరిగినా కుల్దీప్ యాదవ్(12 నాటౌట్) పట్టుదలగా ఆడాడు. ప్రసిధ్ కృష్ణ(1 నాటౌట్) కూడా వికెట్ కాచుకోవడంతో రెండో రోజు ఆట ముగిసే సరికి 9 వికెట్ల నష్టానికి భారత్ 460 పరుగులు చేసింది.



# ఆస్ట్రేలియాకు షాక్
## 23 యేళ్ల తర్వాత బంగ్లా సంచలన విజయం

**డార్విన్:** బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. ఆస్ట్రేలియా గడ్డపై ఆ జట్టును ఓడించింది. నాల్గో రోజు రెండో సెషన్ ఆదివారం జరిగిన ఏకంగా 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. తద్వారా 23ఏళ్ల తరువాత సంచలన విజయాన్ని నమోదు చేసింది. ఫలితంగా రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు గాను 1-0తో బంగ్లాదేశ్ ఆధిక్యంలో ఉంది. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా బ్యాటింగ్ ఎంచుకోగా, ఆ జట్టు బ్యాటర్లకు అద్భుత బంతులతో బంగ్లాదేశ్ బౌలర్లు చుక్కలు చూపించారు. దీంతో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 198 పరుగులకే ఆలౌటైంది. బంగ్లాదేశ్ బౌలర్ హసన్ మహ్మద్ 6 వికెట్లు పడగొట్టాడు. అతని దెబ్బకు ఆస్ట్రేలియా బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలింది. ఆ తరువాత తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ జట్టు 426 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ బ్యాటింగ్‌లో తంజిద్ హసన్ శతకంతో మెరిశాడు. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాపై బంగ్లాదేశ్ జట్టుకు 228 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా బ్యాటింగ్‌లో కామెరాన్ గ్రీన్ ఒంటరి పోరాటం చేశాడు. అతను 104 పరుగులతో శతకం సాధించాడు. అయితే మరో ఎండ్‌లో సహచరుల నుంచి తగిన సహకారం లభించలేదు. ఫలితంగా ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 284 పరుగులకే ఆలౌటైంది. దీంతో బంగ్లాదేశ్ ముందు విజయానికి కేవలం 57 పరుగుల లక్ష్యం మాత్రమే నిలిచింది. చిన్న లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్‌కు ఆస్ట్రేలియా బౌలర్లు పెద్దగా సవాలు విసరలేకపోయారు. బంగ్లాదేశ్ కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 57 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. మోమినుల్ హక్ విజయ బౌండరీ సాధించడంతో బంగ్లాదేశ్ చారిత్రక విజయాన్ని ఖాయం చేసుకుంది. 2003లో డార్విన్‌లోనే ఆస్ట్రేలియాతో బంగ్లాదేశ్ తొలి టెస్టు ఆడింది. ఆ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా భారీ విజయాన్ని సాధించింది. ఇప్పుడు అదే డార్విన్‌లో బంగ్లాదేశ్ చరిత్ర తిరగరాసింది. ఈ విజయం బంగ్లాదేశ్ టెస్టు చరిత్రలోనే అత్యంత ప్రత్యేకమైన విజయాల్లో ఒకటిగా నిలిచింది. ఆస్ట్రేలియాపై వారి టెస్టు విజయాల సంఖ్య రెండుకు చేరింది. అంతకుముందు 2017లో స్వదేశంలో ఆస్ట్రేలియాను బంగ్లాదేశ్ ఓడించింది.

# ఈ యేడాది పెన్నీస్టాక్స్ ఇన్వెస్టర్లకు కాసుల పంట




**ముంబయి, ఆగస్టు 16:** ఈ క్యాలెండర్ సంవత్సరంలో ఇప్పటి వరకు చూసుకుంటే 10 పెన్నీ స్టాక్స్ అత్యంత వేగంగా పెరిగాయి. ఈ స్టాక్స్ 25 శాతం నుంచి 325 శాతం మధ్య రిటర్న్స్ అందించాయి. అందులో 3 స్టాక్స్ ఇన్వెస్టర్ల పెట్టుబడిని పలు రెట్లు పెంచి మల్టీబ్యాగర్ స్టాక్స్‌లో నిలిచాయి. ఈ స్టాక్స్‌ను ప్రత్యేక కేటగిరీలోని అంశాలను పరిగణనలోకి తీసుకుని జాబితా చేయడం జరిగింది. అందులో కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1000 కోట్ల లోపు ఉండి షేర్ల ధర రూ.20 లోపు ఉంటూ రోజుకు సగటున 5 లక్షల షేర్ల ట్రేడింగ్ వాల్యూమ్ ఉన్న వాటిని ఎంచుకోవడం జరిగింది. దీంతో చాలా తక్కువ ధరకో మంచి పనితీరు గల మైక్రో క్యాప్‌స్టాక్స్ లభించాయి. ఈ స్టాక్స్ గత 8 నెలలుగా చూసుకుంటే హైరిటర్న్స్ ఇచ్చాయి. పెన్నీ స్టాక్స్‌లో విజయం సాధించడానికి కేవలం అదృష్టం మాత్రమే కాదు, స్పష్టమైన వ్యూహం, పటిష్టమైన నష్ట నిర్వహణ కూడా అవసరం. ట్రియో మెర్కంటైల్ అండ్ ట్రేడింగ్ కంపెనీ స్టాక్ ఇప్పటి వరకు 8 నెలల్లో చూసుకుంటే ఏకంగా 326 శాతం మేర రాణించింది. లక్ష రూపాయలు పెట్టిన వారికి రూ.4.26 లక్షల వరకు అందించింది. ఈ స్టాక్ ధర కేవలం రూ.2.94 వద్ద ఉండడం గమనార్హం. గుజరాత్ ఇంజెక్ట్ కేరళా లిమిటెడ్ కంపెనీ స్టాక్ గత ఎనిమిది నెలల కాలంలో చూసుకుంటే 254 శాతం మేర రాబడులను అందించింది. లక్ష పెట్టిన వారికి రూ.3.54 లక్షలు అందించింది. ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ.12.66 వద్ద ఉంది.

స్టార్‌లైన్‌ప్స్ ఎంటర్ ప్రైజెస్ కంపెనీ స్టాక్ గత 8 నెలల కాలంలో 156 శాతం మేర పెరిగింది. లక్ష పెట్టిన వారికి రూ.2.56 లక్షలు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ స్టాక్ ధర రూ.8.57 వద్ద ఉంది. ఎసిఐ ఇన్ఫోకామ్ కంపెనీ స్టాక్ గడిచిన 8 నెలల కాలంలో 63 శాతం మేర పెరిగి లక్ష పెట్టిన వారికి రూ.1.63 లక్షలు అందించింది. ఈ స్టాక్ ధర రూ.2.05 మాత్రమే. ఎన్‌హెచ్ఎ ఫుడ్స్ కంపెనీ స్టాక్ ఈ ఏడాది 2026లో ఇప్పటి వరకు 60 శాతం మేర లాభాలు అందించింది.

# రోజుకు 64వేల టన్నులు ఉత్పత్తిచేయాలి
## రిఫైనరీలకు కేంద్రం ఆదేశాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** ఇరాన్ యుద్ధం కారణంగా దేశంలో ఎల్పీజీ గ్యాస్ కొరతను భర్తీచేసేందుకు ఎల్పీజీ ఉత్పత్తి పెంచాలని కేంద్రం నిర్ణయించింది. చమురు ఉత్పత్తి, రిఫైనరీ సంస్థలకు ఈ నెల 13న కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎల్పీజీ ఉత్పత్తి పెంచాలని ఆదేశించింది. రోజుకు 63,810 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయాలని దేశంలోని 21 రిఫైనరీలను ఆదేశించింది. 2026 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఎల్పీజీ ఉత్పత్తికి రెట్టింపుకంటే ఎక్కువ. ప్రస్తుతం దేశంలో ఒకరోజు వినియోగమవుతున్న గ్యాస్‌లో 70 శాతం. ఇది ఇప్పటికిప్పుడే సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ప్రస్తుతం విదేశాల నుంచి చమురు సరఫరా తగినంతగా లేకపోవడే ఇందుకు కారణం. ఈ నేపథ్యంలో తగినంత చమురు దిగుమతి జరిగితే, రిఫైనరీ కంపెనీలు ఈ టార్గెట్‌ను అందుకుంటాయి. దేశంలోఉన్న రిఫైనరీ కంపెనీలలో 18 రిఫైనరీలు ప్రభుత్వం రంగ సంస్థలే. వీటికి రోజుకు 31,470 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయాల్సిందిగా కేంద్రం లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రైవేటు రిఫైనరీ లలో అత్యధికంగా ఎల్పీజీ ఉత్పత్తి చేసే సామర్థం రిలయన్స్ సంస్థకు ఉంది. ఈ సంస్థ రోజుకు 18,000 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయగలదు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిఫైనరీలో ఏడాదికి 33 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేయగలదు. ఆ తర్వాత కోచిలోని బీపీసీఎల్ సంస్థ 4,800 టన్నులు, రష్యాకు చెందిన నయారా ఎనర్జీ సంస్థ 4,480 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయగలవు. ఈ మూడు కంపెనీలు కలిపి 27,280 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయగలవు. 202526 ఆర్థిక సంవత్సరంలో ఇండియాలో 33.2 మిలియన్ టన్నుల ఎల్పీజీ వినియోగమైంది. రోజుకు సగటున 91,000 టన్నులు. వీటిలో 13.1 మిలియన్ టన్నుల ఎల్పీజీ దేశీయంగా ఉత్పత్తి అయితే, మిగిలిన 21.3 మిలియన్ టన్నుల ఎల్పీజీని విదేశాల నుంచి దిగుమతి చేయాల్సి వచ్చింది.

# టాప్ ఐదు కంపెనీల్లో రూ.లక్షల కోట్ల ఆవిరి




**ముంబయి, ఆగస్టు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లలో గత వారం అమ్మకాల ఒత్తిడి తీవ్రంగా కొనసాగింది. ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీనపడటంతో సూచీలు నష్టాల్లో ముగిశాయి. దీని ప్రభావం దేశంలోని అత్యంత విలువైన టాప్10 కంపెనీలపై స్పష్టంగా కనిపించింది. వీటిలో ఐదు దిగ్గజ కంపెనీలు కలిసి తమ మార్కెట్ విలువలు ఏకంగా రూ.1 లక్ష కోట్లకు పైగా నష్టపోయాయి. నష్టపోయిన కంపెనీలలో ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అగ్రస్థానంలో నిలిచింది. ఒక్క వారంలోనే టిసిఎస్ మార్కెట్ విలువ రూ.34,263.28 కోట్లు క్షీణించి రూ.8.53 లక్షల కోట్లకు పడిపోయింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా భారీ నష్టాన్ని చవిచూసింది. ఈ సంస్థ మార్కెట్ విలువ రూ.31,869.13 కోట్లు తగ్గి రూ.17.70 లక్షల కోట్లకు చేరింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.25,891.88 కోట్లు నష్టపోయి రూ.9.86 లక్షల కోట్ల వద్ద ముగిసింది. ఇ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ రూ.7,165.37 కోట్లు, ఐసిఐసిఐ బ్యాంక్ రూ.2,792.65 కోట్లు తమ మార్కెట్ విలువను కోల్పోయాయి. ఒకవైపు ఐదు కంపెనీలు నష్టాలపాలవ్వగా, మరో ఐదు కంపెనీలు మాత్రం లాభాలను ఆర్జించడం విశేషం. ఈ ఐదు కంపెనీలు కలిసి తమ మార్కెట్ విలువకు రూ.55,149.45 కోట్లను జోడించుకున్నాయి. లాభపడిన వాటిలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) ముందుంది. ఎల్ఐసి మార్కెట్ విలువ రూ.26,438.49 కోట్లు పెరిగి రూ.5.23 లక్షల కోట్లకు చేరింది. భారతీ ఎయిర్‌టెల్ కూడా రూ.20,592.13 కోట్లు లాభపడి తన విలువను రూ.12.43 లక్షల కోట్లకు పెంచుకుంది. బజాజ్ ఫైనాన్స్, లార్సెన్ అండ్ టూబ్రో, హిందుస్థాన్ యూనిలీవర్ కూడా స్వల్ప లాభాలతో వారాన్ని ముగించాయి. వారం ముగిసే నాటికి అత్యంత విలువైన కంపెనీల జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఆ తర్వాతి స్థానాల్లో భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, ఎస్‌బిఐ నిలిచాయి.

# రూ.24 వేల కోట్ల రెవెన్యూపై లోధా ఫోకస్



**ముంబయి, ఆగస్టు 16:** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ లోధా డెవలపర్స్ లిమిటెడ్ వచ్చే ఏడాది మార్చి నాటికి 21 కొత్త హౌసింగ్ ప్రాజెక్టులను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. వీటి ద్వారా సుమారు రూ.24,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉందని కంపెనీ తెలిపింది. బలమైన గృహ డిమాండ్ కొనసాగుతున్న నేపథ్యంలో వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు సంస్థ ఈ ప్రాజెక్టులను చేపడుతోంది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో లోధా డెవలపర్స్ ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లో 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒకే హౌసింగ్ ప్రాజెక్టును ప్రారంభించింది. దీని ఆదాయ సామర్థం రూ.330 కోట్లుగా ఉంది. ఎంఎంఆర్, ఢిల్లీ ఎన్‌సీఆర్, పుణె, బెంగళూరు ప్రాంతాల్లో 7 కొత్త హౌసింగ్ ప్రాజెక్టులను ప్రారంభించనుంది. మొత్తం 59 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో చేపట్టే ఈ ప్రాజెక్టుల ఆదాయ సామర్థం సుమారు రూ.9,850 కోట్లు. ఇప్పటికే కొనసాగుతున్న 14 ప్రాజెక్టుల్లో కొత్త దశలను ప్రారంభించనుంది. మొత్తం 97 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో చేపట్టే ఈ దశల ద్వారా మరో రూ.14,210 కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంది. ఈప్రాజెక్టులతో నిర్దేశించుకున్న రూ.24,000 కోట్ల సేల్స్ బుకింగ్స్ లక్ష్యాన్ని సాధించేందుకు కంపెనీ ప్రయత్నిస్తోంది.ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో లోధా డెవలపర్స్ సేల్స్ బుకింగ్స్ వార్షిక ప్రాతిపదికన 4 శాతం పెరిగి రూ.4,630 కోట్లకు చేరాయి. దేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటైన లోధా డెవలపర్స్‌కు ఎంఎంఆర్, పుణె, బెంగళూరులో కార్యకలాపాలు ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఢిల్లీఎన్‌సీఆర్‌లో తన తొలి హౌసింగ్ ప్రాజెక్టును ప్రారంభించేందుకు సంస్థ ప్రణాళిక సిద్ధం చేసింది.హౌసింగ్‌తో పాటు కార్యాలయాలు, మాల్స్, వేర్‌హౌసింగ్, పారిశ్రామిక పార్కులు, డేటా సెంటర్ల వంటి వాణిజ్య ప్రాజెక్టులను కూడా కంపెనీ అభివృద్ధి చేస్తోంది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నికర లాభాన్ని 20 శాతం వార్షిక వృద్ధితో రూ.4,100 కోట్లకు పెంచుకోవాలని లోధా డెవలపర్స్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం దాదాపు రెట్టింపై రూ.1,373.1 కోట్లకు చేరింది. ఆదాయం కూడా రూ.3,624.7 కోట్ల నుంచి రూ.5,096.7 కోట్లకు పెరిగింది.

## ఈవారం మార్కెట్‌లోకి
# 8 కొత్త ఫండ్స్




**ముంబయి, ఆగస్టు 16:** మ్యూచువల్ ఫండ్స్‌లో ఈ వారం ఎనిమిది కొత్త ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్ కోసం వస్తున్నాయి. అందులో 5 ఫండ్స్ ఆఫర్లు 17న తేదీన మొదలవుతున్నాయి. తమ పోర్ట్‌ఫోలియోల్లోని ఖాళీలను పూరించి ఇన్వెస్టర్లను ఆకర్షించడమే లక్ష్యంగా కొత్త ఫండ్స్‌ను సంస్థలు తెస్తున్నాయి. ఇందులో రెండు ఫండ్ ఆఫ్ ఫండ్స్ ఉన్నాయి. నిప్పాన్ ఇండియా ఇన్‌కమ్ ప్లస్ ఆర్బిట్రేజ్ ఓమ్ని ఫండ్ ఆఫ్ ఫండ్, క్వాంట్ ఇన్‌కమ్ ప్లస్ ఆర్బిట్రేజ్ యాక్టివ్ ఫండ్ ఆఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ కోసం ఈనెల17నుంచి 31 వ తేదీ వరకు కొనసాగనున్నాయి. వీటిల్లో కనీస పెట్టుబడి రూ. 500, రూ. 5000గా నిర్ణయించారు. ఇక ఐటిఐ మల్టీ అసెట్ అలకేషన్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ సైతం 17న మొదలై ఆగస్టు 31వ తేదీ వరకు కొనసాగనుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 5000గా నిర్ణయించారు. క్వాంట్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ న్యూ ఫండ్ ఆఫ్ సబ్‌స్క్రిప్షన్ 21వ తేదీన మొదలై సెప్టెంబర్ 4వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఇందులో కనీస పెట్టుబడి రూ.500గా నిర్ణయించారు. ఇన్వెస్కో ఇండియా ఫార్మా అండ్ హెల్త్ కేర్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 18వ తేదీన ప్రారంభమవుతోంది. సెప్టెంబర్ 1వ తేదీ వరకు కొనసాగనుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 1000గా నిర్ణయించారు. క్వాంట్ సిల్వర్ ఈటీఎఫ్ కొత్త ఫండ్ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ ఆగస్టు 17వ తేదీన ప్రారంభమై ఆగస్టు 19తోనే ముగుస్తుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 2000గా నిర్ణయించారు. ఎడెల్వేయిస్ ఆల్ట్రా షార్ట్ టర్మ్ ఫండ్ న్యూ ఫండ్ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ కోసం 17వ తేదీన అందుబాటులోకి వస్తోంది. 24వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 100 మాత్రమే. డిఎస్‌పీ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్టోరల్ డెట్ ఫండ్ కొత్త స్కీమ్ సబ్‌స్క్రిప్షన్ 17వ తేదీన మొదలై 24వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 100గా నిర్ణయించారు.

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ రిక్రూట్‌మెంట్ & ప్రమోషన్ డిపార్ట్‌మెంట్
కార్పొరేట్ సెంటర్, ముంబై
ఫోన్: 022-22820427

అప్లై చేయడానికి QRని స్కాన్ చేయండి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI)లో క్లరికల్ కేడర్‌లో జూనియర్ అసోసియేట్స్ (కస్టమర్ సపోర్ట్ & సేల్స్) రిక్రూట్‌మెంట్
SC/ST/OBC బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి ప్రత్యేక నియామక ప్రక్రియ

భారతీయ స్టేట్ బ్యాంకు రెగ్యులర్ బేసిస్‌లో జూనియర్ అసోసియేట్స్ (కస్టమర్ సపోర్ట్ & సేల్స్) నియామకం కోసం అర్హులైన భారతీయ పౌరులనుండి దరఖాస్తులు కోరుచున్నది

ఖాళీల సంఖ్య : 1538

అర్హత ప్రమాణాలు (వయస్సు, అర్హత మొదలైనవి) అవసరమైన ఫీజులు మరియు ఇతర వివరాలు, ఆన్‌లైన్ దరఖాస్తు మరియు ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు లింక్‌తో పాటు, బ్యాంక్ వెబ్‌సైట్ **https://sbi.bank.in/web/careers/current-openings** ప్రకటన నం. **CRPD/CR/SPLDRIVE/2026-27/16** లో లభిస్తుంది. అభ్యర్థులు దరఖాస్తు చేసే ముందు మరియు ఫీజు చెల్లించే ముందు పూర్తి ప్రకటనని చూసి, తమ అర్హతలను నిర్ధారించుకోమని సలహా.

- **ఆన్ లైన్ లో దరఖాస్తు చేయుటకు మరియు ఫీజు చెల్లింపు తేదీ : 07.08.2026 నుండి 27.08.2026 వరకు.**

ఏవైనా సందేహాలు ఉన్నా, దయచేసి మాకు – **"CONTACT US" —> "Post Your Query"** లింకు ద్వారా వ్రాసి పంపండి. ఈ లింకు మీకు బ్యాంకు వెబ్ సైట్ **https://sbi.bank.in/web/careers/current-openings**లో లభించును.

స్థలం: ముంబై
తేదీ: 07.08.2026

మహానిర్వహణాధికారి (ఆర్‌పి & సీఎం)

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14